42/172

# నెల్లూరుజిల్లాలో హిందూ దేవాలయములు



రచన :

గ్రిద్దలూరు గోపాలరావు

# నెల్లూరుజిల్లాలో
# హిందూ దేవాలయములు

"This Book is published with the Financial Assistance of Tirumala Tirupathi Devastanams under their Scheme Aid to Publish Religious Books"

రచన :

శ్రీద్దలూరు గోపాలరావు

ప్రచురణ :
తిరుమల తిరుపతి దేవస్థానం
తిరుపతి వారి ఆర్థిక సహాయంతో

ప్రథమ ముద్రణ :
జూలై 1994

ప్రతులు : 1000

సర్వస్వామ్యములు రచయితవి

ముఖచిత్రం : కె. వంశీవర్ధన్

వెల : రూ. 25/-

SRI VENKATESWARA
CENTRAL LIBRARY &
RESEARCH CENTRE
53511

ప్రతులకు :
గ్రిద్దలూరు గోపాలరావు
26/564, పోస్టల్ కాలని,
ఎ. కె నగర్,
నెల్లూరు-524 004.

ముద్రణ :
సుజాత ప్రింటర్స్
17/430, దండువారివీధి,
నెల్లూరు-524 001.

# కృతజ్ఞతాంజలి

ఈ గ్రంథం ముద్రణకు ఆర్థిక సహాయం అందించిన తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారికి,

రక్త సంబధ బాంధవ్యాలను త్రోసిరాజనిపించే ఆత్మీయాభిమానాలతో ఈ గ్రంథ రచనకు నన్ను ప్రోత్సహించిన సరసహృదయుడు, ప్రేమమూర్తి ఆలిండియా రేడియో. విజయవాడ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్, శ్రీ యస్.ఎ పద్మనాభ రావు, యం ఏ. (లిట్)గారికి,

నెల్లూరు జిల్లా ప్రజల ఆధ్యాత్మిక చిత్తవృత్తికి ప్రతీకలుగా వెలసివున్న దేవాలయాలకు సంబంధించిన అనువైన విషయ సేకరణలో సహాయాన్ని విస్తరించిన సహృదయుడు, మంచి మిత్రుడు, జమీన్‌రైతు పత్రికకు విశ్వాసపాత్రుడు అయిన ఉద్యోగి శ్రీ వారణాశి కృష్ణమూర్తి గారికి,

ఈ గ్రంథం రాతప్రతిగా రూపుదిద్దుకునే సందర్భంలో సముచిత సలహాలను ఒసగి సంపూర్ణ సహకారాన్ని అందించిన ప్రియబాంధవుడు శ్రీ కె సాయిప్రసాద్ బి టెక్ గారికి,

సహజ సుందరంగా ముఖచిత్రం గీచి యిచ్చిన చిరంజీవి కె. వంశీవర్ధన్‌కి,

ఈ గ్రంథాన్ని ముచ్చటగా ముద్రించిన నెల్లూరు, సుజాత ప్రింటర్సువారికి,

అంజలించి హృదయపూర్వక కృతజ్ఞతలు అందజేసుకుంటున్నాను.

గిద్దలూరు గోపాలరావు
రచయిత

# రచయిత పలుకులు

అసలు "దేవాలయము" అనగా ఏమిటి? దేవాలయములు మానవ సమాజములో అవసరమా?

"దేవాలయము"ను, దేవస్థానము, కోవెల, మందిరము, సన్నిధి, గుడి అనిగూడా పిలుస్తుంటారు.

మన పుణ్య భారతదేశపు దక్షిణ ప్రాంతమున ప్రఖ్యాతి గాంచిన పుణ్య క్షేత్రములలో నెల్లూరు మండలము సుప్రసిద్ధమైనది. ముఖ్యముగా నెల్లూరు నగరమున వెలసివున్న ప్రాచీన దేవాలయములు, యాత్రికులను పలు ప్రాంతములనుంచి ఆకర్షించుచున్నవి.

నెల్లూరు మండలమున పదహారు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయములు కలవు సప్త మహర్షులు యాగములుచేసిన శుభప్రదమైన ప్రదేశములున్నవి. సప్త మహర్షులు ప్రతిష్ఠించిన శ్రీ గోవిందరాజస్వామి విగ్రహముకలదు. కశ్యప మహర్షి, కణ్వ మహర్షులు ప్రతిష్ఠించిన శివలింగములు, పార్వతి ప్రతిమలు కలవు. భారత యుద్ధానంతరము అశ్వద్ధామ తన శాప విమోచనము కొరకు పినాకిని నదిలో (పెన్న) తీర్థ స్నానములు చేసిన స్నానఘట్టాలున్నవి. దుర్వాసమహర్షి ప్రతిష్ఠించిన శివలింగము, మాతృహత్యా దోష నివారణకు పరశురాముడు ప్రతిష్ఠించిన శివలింగములున్నవి. శివభక్తుడైన-రావణుని చంపిన పాపవిమోచనానికి శ్రీరామచంద్రుడు ప్రతిష్ఠించిన కోటి లింగములు కోటిలింగాల దీవిగా పేరుగాంచి వున్నది విజయనగర సామ్రాజ్యస్థాపనకు మూలకారకుడైన విద్యారణ్య స్వాములు ప్రతిష్ఠించిన శివలింగములున్నవి, పతివ్రతలైన హిందూ స్త్రీలు తమ మహిమలను ప్రకటించుకొని దేవతలుగా వెలసిన శిలా ప్రతిమ లున్నవి, అలనాటి పల్లవ, చోళ రాజులు, శ్రీకృష్ణ దేవరాయలు నిర్మించిన దేవాలయ ములున్నవి. జగద్గురు శ్రీ శంకరాచార్యస్వాములవారిచే "శ్రీ చక్రము" ప్రతిష్ఠింపబడి వైభవోపేతంగా విరాజిల్లుతున్న దేవస్థానములు గలవు. తమ ఆదిశక్తితో అనాదికాలము నుంచి గ్రామాలను కాపాడుతూవున్న పోలేరమ్మ అంకాళమ్మ, కనకదుర్గలాంటి గ్రామ శక్తుల గుడులు కలవు, ఈనాటి ప్రజాప్రభుత్వములో ప్రజలు నిర్మించిన దేవాలయములు కలవు, అందువలన నెల్లూరుజిలా శ్రీకరమై, పుణ్యఫలమై, ముక్తిదాయకమై, పవిత్ర స్థలమని ప్రశంసకెక్కినది.

నెల్లూరు మండలములో 901 దేవాలయములున్నవి ఈ దేవాలయములను గూర్చి ఒక గ్రంధము వ్రాసే భాగ్యము కలిగించిన నెల్లూరు జిల్లాలోని దేవుళ్ళందరికీ ఈ గ్రంథాన్ని అంకితము చేస్తున్నాను హిందూ ప్రజలంతా ఈ గ్రంథాన్ని ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

భవదీయుడు,

గిద్దలూరు గోపాలరావు

జర్నలిస్టు

26/564, పోస్టల్ కాలని,
ఎ. కె నగర్ – నెల్లూరు-524 004.

# శ్రీ తల్పగిరి రంగనాథస్వామి

నెల్లూరు జిల్లాలోని అన్ని హిందూ దేవాలయములకన్న చాలా ప్రాచీన మైనది, చాలా ప్రశస్తమైనది శ్రీ తల్పగిరి రంగనాథస్వామి దేవస్థానం. ఇది నెల్లూరు నగరం రంగనాయకులపేటలో పెన్నానదికి దక్షిణపు ఒడ్డున వున్నది. ఈ దేవస్థానంలో రంగనాథస్వామి వెలసివున్నాడు. ఈదేవుని పేరుననే ఆప్రాంత మునకు రంగనాయకులపేట అని పేరు వచ్చినది.

ఈ దేవస్థానమునకు ఎంతో పౌరాణిక, చారిత్రక ప్రాముఖ్యత వున్నది. ఈ దేవాలయమును గూర్చిన చరిత్ర స్కాంద పురాణ వైష్ణవ సంహితలో 89వ అధ్యాయమున క్షేత్ర ఖండములో శ్రీ తల్పగిరి మహాత్మ్యమున చెప్పబడివుంది. శ్రీమన్నారాయణుడు లక్ష్మీదేవితో జీవుల రక్షణకోసం భూలోకంలో అవతరించ దలచాడు అందుకు ఆదిశేషువును శ్రీ వేంకటాచలమునకు ఉత్తరభాగాన ఐదు ఆమడల దూరాన క్రీడా పర్వతముగా అవతరించమని ఆదేశించాడు. శ్రీమన్నా రాయణుని ఆజ్ఞ మేరకు ఆదిశేషుడు ఆయన చెప్పిన ప్రదేశములో నానా విధ పుష్ప, ఫల, వృక్షములతో, సరస్సులతో అతి సుందరముగా విరాజిల్లే క్రీడా శైలంగా అవతరించాడు. అదే పినాకినీ (పెన్నానది) తీరములోని తల్పగిరి.

ఇది యిలా ఉండగా, కశ్యప మహర్షి దైవ సాక్షాత్కారంకోసం ఎన్నో పుణ్యక్షేత్రాలు దర్శించాడు. కాని ఆయన దైవ సాక్షాత్కారం పొందలేకపోయాడు అందు మీదట ఆయన నారదుని సలహా పొందాడు. పినాకినీ నదీ తీరాన తల్పగిరి అనే క్రీడా శైలము వుంది, అక్కడ తపస్సు చేసినట్లయితే దైవ సాక్షా త్కారం జరుగుతుందని నారదుడు కశ్యప మహర్షికి విన్నవిస్తాడు. అది విని సంతోషించి కశ్యప మహర్షి కొంతకాలం అక్కడ తపస్సు చేస్తాడు, ఆ తర్వాత శిష్యులతో పౌండరీక యాగం చేస్తాడు. ఆ యాగ పూర్ణాహుతి సమయంలో శ్రీమన్నారాయణుడు చపారసం ఆస్వాదించి పీతాంబరధారియై, శంఖు చక్రాలు ధరించి కశ్యప మహర్షికి ప్రత్యక్షమవుతాడు. తల్పగిరిలో వెలసి జీవరాశిని రక్షించమని కశ్యప మహర్షి, శ్రీమన్నారాయణుని కోరాడు. ఆయన కోరికపై తల్పగిరిలో శేషశయనుడై పశ్చిమాభిముఖంగా వెలిశాడు. ఈ దేవుడు పవ్వళిం చిన రూపంలో వుండటం వల్ల క్రీ॥శ॥ 1400 నాటి ఒక తమిళ శాసనంలో ఈ దేవుడు "శయనరాయన పెరుమాళ్ళు" అనే పేరున వ్రాయబడింది. 1178 - 1228 శాసనాల్లో రంగనాయకులపేటను అరవంలో "తిరుప్పాడ్ కడల్" (పాల కడలి) అని, దేవాలయాన్ని "చిత్రమేళివిణ్ణగర్" అని దేవుణ్ణి "పళ్ళికొండ పెరుమాళ్"

అని పేర్కొనబడ్డాయి క్రీ॥శ॥ 1400 నాటికి పెన్నానది (పినాకిని) నెల్లూరుకు, దేవళానికి మధ్య పారుతుండేది. అందుకే "పెన్నదాటితే పెరుమాళ్ళ సేవ" అనే నానుడి వచ్చింది.

ఈ దేవాలయం, చోళ రాజులు ప్రాభవంలోకి వచ్చిన తర్వాత క్రీ॥శ॥ 1000 తర్వాత నిర్మింపబడి వుండొచ్చు. "చిత్రమేళివిణ్ణగర్" పేరును బట్టి ఈ దేవాలయాన్ని నెల్లూరు కాపువారు నిర్మించి వుండొచ్చు. మధ్య యుగంలో ప్రతి వృత్తి పనివారు సంఘంలో తమ హక్కులు నిలబెట్టుకొనేందుకు సంఘం పట్ల ప్రభుత్వం పట్ల తమ బాధ్యతలు నిర్వర్తించేందుకు ఒక "గిల్డు"గా ఏర్పడ్డారు. ఇట్లా ఏర్పరచుకున్న "గిల్డు"ను సాంకేతికంగా తెలుగులో "కాంపులు" అరవంలో "చిత్రమేళి" అని పిలిచేవారు, ఈ "చిత్రళిమేళి", లేక "కాంపులు" (కాపులు) నిర్మించింది కాబట్టే రంగనాయకుల స్వామి దేవాలయాన్ని "చిత్రమేళి విణ్ణగర్" (చిత్రమేళి విష్ణు దేవాలయం) అని ఆ రోజుల్లో పిలవబడింది. ఈ "చిత్రమేళి" "కాంపులు" సమావేశమై విషయాలు చర్చించుకునేందుకు "చిత్తరమేళి విణ్ణగర్" అంటే రంగనాయకులస్వామి దేవాలయంలో "చిత్తరమేళి మండపం" నిర్మించుకున్నారు. ఆ 'చిత్తరమేళి మండపం'లో సమావేశమై శ్రీ స్వామి వారికి 220 ఎకరముల భూమిని దానం చేశారు. ఆ దాన శాసనం క్రింద వివిధ 'క్యాంపు' నాయకులు సంతకాలు చేశారు ఇది కాకుండా ఈ దేవాలయమునకు ఇంకా చాలా దాన ధర్మాలు జరిగాయి. నెల్లూరు నగరంలోని ప్రముఖ పౌరులు కుళోత్తుంగ రాజు చోళ సైన్యానికి చెందిన కొందరు మొదలియార్‌లను కలుసుకొని వారి నుంచి కొంత డబ్బు సేకరించి స్వామివారికి సమర్పించినారు. నెల్లూరును పాలించిన చోళ సామంతుడు తమ్మ సిద్దిరాజు ముండైనాడులోని తామరమడుపు గ్రామాన్ని స్వామికి అర్పించినాడు. అంటే ఇది ఇప్పటి కోవూరు ప్రాంతములోని 'దామర మడుగు' గ్రామము. ఇక్కడ ఆ రోజుల్లో 'ముండ' అనే జాతి నివసిస్తుండేవారు. అందువల్ల ఈ ప్రాంతానికి 'ముండైనాడు' అనిపేరు వచ్చింది.

కుళోత్తుంగ చోళుని తర్వాత చోళ సామ్రాజ్యం అంతరించింది. ఆ తర్వాత పాండ్యుల రాజ్యం నెల్లూరు మొదలు సింహాళం వరకు కొంతకాలం వ్యాపింప జేసిన శ్రీ సుందర పాండ్యదేవుడు నెల్లూరులో కనకాభిషేకం చేసుకున్నాడు. కళింగరాయని కోరికమేర సుందర పాండ్యదేవుడు శ్రీ స్వామి దేవాలయంలో 'సుందరపాండ్యళంది' అనే పేరున ఒక మండపం కట్టించాడు, శ్రీ స్వామివారి ఉత్సవాది కైంకర్యాలకై నెల్లూరుకు తూర్పుగా వున్న మోడేగుంట గ్రామాన్ని దానంజేశాడు. ఆ నిత్యోత్సవం సుందరపాండ్యసేవగా పేరుకొచ్చింది.

ఉదయగిరి పట్టణం మహమ్మదీయుల హస్తగతమైనప్పుడు, వారు అచ్చటి హిందూమత దేవాలయాలను ధ్వంసం చేస్తున్నప్పుడు అక్కడ వుండిన శ్రీరంగనాధుని ఉత్సవ విగ్రహాన్ని "కంటి" అనే బలిజ కుల సర్దారులు తమ ప్రాణాలను పణంగా పెట్టి నెల్లూరు రంగనాధస్వామి దేవాలయమునకు తీసుకొచ్చినట్టుగా చెప్తుంటారు ఈ వంశస్థులు ఇప్పటికీ శ్రీస్వామివారి ఉభయకర్తలుగా వున్నారు. శ్రీ వేంకటాద్రి స్వామివారు, శ్రీ రంగనాధస్వామి మూలవిరాట్‌న వేంచేసివున్న విమానాన్ని పునరుద్ధరణచేసి ఆ విమానంపై బంగారు కలశాలను అమర్చాడు. కీ॥శ॥ శ్రీ యరగుడిపాటి వేంకటాచలం పంతులుగారు 1801 నుండి 1874 వరకు శ్రీస్వామివారి దేవాలయానికి వివిధ సేవలను అందించారు. వీరు రాయాజీ వీధిలో శంకర మఠమునుగూడా నిర్మించారు. 1835 లో రంగనాయకులపేటలో "చిత్రకూటము" నిర్మించి దాని చుట్టూ ఉద్యానవనము, కోనేరు ఏర్పరచారు. చిత్రకూటము గోడలపై దశావతార చరిత్రలు మున్నగు పురాణ విషయాలను చిత్రింపజేశాడు. 1874లో సంభవించిన వర్ష ప్రవాహంలో ఇది శిధిలమైంది. 1845లో తెన్‌గలై వైష్ణవులకు గురు పీఠాధిపతులైన శ్రీ వానమామలై జియ్యర్ గారు విశ్వావసు సంవత్సర శ్రావణ మాసాన ఈ చిత్రకూటమున బసచేసి శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించి శిధిలమైపోతున్న గోపురాన్ని పునరుద్ధరించమని శ్రీ యరగుడిపాటి వేంకటాచలం పంతులుగారికి వంద రూపాయల విరాళమిచ్చారు. వారి ఆదేశం ప్రకారం పంతులుగారు 1845 లో గోపుర పునరుద్ధరణ ప్రారంభించి 1859లో పూర్తిచేశారు. ఈ గాలిగోపురం ఎత్తు 96 అడుగులు. 7వ అంతస్తు నుంచి చూస్తే పదిహేను కిలోమీటర్ల దూరంలో వున్న బంగాళాఖాతం సముద్రం కనిపిస్తుంది. శ్రీరంగనాధస్వామివారి ముఖద్వారముకూడా వీరే చేయించారు. చిత్రకూటములో శ్రీస్వామివారి డోలోత్సవమునకై పుణ్యకోటి విమానమునూ వీరే చేయిచారు.

పంతులుగారి తర్వాత వేమగుంట బుజ్జమ్మగారు ఈ దేవాలయమునకు ఒక సత్రము కట్టించారు. ఈమె చిలుక ద్వాదశినాడు మంటపాలవీధిలోని తమ ఇంటివద్ద వుండు మండపములో గరుడవాహనారూఢుడైన శ్రీరంగనాధునికి తమ ఇలవేల్పయిన తులసీదేవితో కళ్యాణము చేయించింది. ఇప్పటికీ ఈమె వంశస్థులు ఈ దైవ కార్యము జరిపిస్తూ వున్నారు. తర్వాత శ్రీ ముప్పిరాల పెదనరసింహాచార్యులువారు శ్రీస్వామివారికి రత్నాల వైలుముడిని చేయించారు. తర్వాత వీరి అన్నకుమారులు ముప్పిరాల నరసింహాచార్యులవారు బంగారు గరుడ వాహనము. అద్దాల మంటపము నిర్మించారు. శ్రీస్వామివారికి విష్ణు

సహస్ర నామములతో కూడిన పట్టుజరీ ధోవతులను అమ్మవారికి అష్టోత్తరముతో కూడిన పట్టుజరీ చీరను సమర్పించారు.

1837 లో శ్రీ రంగనాధునకు గంటల ధ్వజ స్తంభాన్ని, ఆనాటి తహశీల్దారుడైన ఆనందరాయుని భార్య యమునాబాయమ్మ నిర్మించినట్లు ధ్వజ స్తంభముపై చెక్కబడిన శాసనము చెప్తూవుంది.

అద్దాల మంటపంలో కృష్ణ చిత్ర నిర్మాణం కళానైపుణ్యంతో మిరుమిట్లు గొలుపుతూ వుంది. ఆ మంటపములో నిలబడి ఎటుచూచినా కృష్ణుడు వారివైపే చూస్తున్నట్టు ఉండటం చిత్రకారుని కళాకౌశలానికి నిదర్శనం.

శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలు ఫాల్గుణ శుద్ధ దశమి నుండి బహుళ పంచమి వరకు పదకొండు రోజులపాటు వైభవోపేతంగా జరుగుతాయి. హనుమంతసేవ, బంగారు గరుడసేవ, కళ్యాణోత్సవము, రథోత్సవాలకు చుట్టు ప్రక్కల పల్లెలనుంచి గూడా భక్తజనం భూమి ఈనినట్టుగా కొల్లలుగా వస్తారు. ముఖ్యంగా బంగారు గరుడసేవలో శ్రీ స్వామివారి ద్వారదర్శనం కోసం భక్తజన తొక్కిడి ఎక్కువగా వుంటుంది. బ్రహ్మోత్సవములే కాకుండా, తొలి ద్వాదశి, నవరాత్రులు, ముక్కోటి, రథసప్తమి, రామానుజ జయంతి, నమ్మాళ్వార్ జయంతి, పెరియాళ్వార్ జయంతి, గోదాదేవి జయంతి, పవిత్రోత్సావాలు, చిలుక ద్వాదశి, ఆండాల్‌తాయార్ వ్రతం. సంగుణ్యోత్సవం కన్నులపండువుగా జరుగుతుంటాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా పలురకాలైన ప్రదర్శనలతో, వివిధ రకాలైన అంగళ్ళతో రంగడి తిరనాళ్ళ రంగురంగుల విద్యుద్దీపాలతో వైభవోపేతంగా వుంటుంది.

1981 జనవరి 25వ తేదీన శ్రీరంగనాధస్వామివారి జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ కైంకర్యం ప్రముఖ వ్యాపారవేత్తలైన మాగుంట సోదరుల వితరణ బుద్ధితో మహా వైభవంగా జరిపించారు. శ్రీస్వామివారికి సహస్ర కలశాభిషేకం కూడా 1973 నుండి వైభవంగా జరిపిస్తున్నారు. దీనిని రామానుజ జయంతినాడు జరుపుతున్నారు శ్రీవారి పుష్పపల్లకి ఉత్సవముగూడా దానకర్తలైన మాగుంట సోదరులు ఘనంగా జరిపిస్తున్నారు. ఈ దేవాలయం రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహణలో వుంది. దీనికి ధర్మకర్త మండలి కలదు.

## 2. శ్రీ వేదాంత దేశికర్ దేవస్థానం

నెల్లూరు నగరం రంగనాయకులపేటలో వున్న మరో దేవస్థానం ఇది. షుమారు వంద సంవత్సరముల క్రితం ఈదేవాలయాన్ని నిర్మించారు. నిత్యపూజలు జరుగుతుంటాయి. నవరాత్రుల్లో బ్రహ్మోత్సవాలు, వైశాఖ మాసంలో మరియు నిర్ణీత కాల పండుగల్లో ఉత్సవాలు జరుగుతాయి. ఈ దేవస్థానమునకు మేనేజింగ్ ధర్మకర్తలు కలరు.

## 3. శ్రీ మూలస్థానేశ్వరస్వామి దేవస్థానం

ఈ దేవాలయము నెల్లూరు నగరం మూలాపేటలో వెలసివుంది. శ్రీ మూల స్థానేశ్వరస్వామివారు, శ్రీ భువనేశ్వరదేవి సమేతంగా ఇచ్చట వెలసి వున్నారు. వీరు స్వయంభువు అనాదిగా వెలసినందున వీరికి మూలస్థానేశ్వరస్వామి అని పేరు వచ్చింది ఆ రోజుల్లో నెల్లూరు నగరానికి ఈ ప్రాంతం మూలస్థానమైనందు వల్ల దీనికి మూలప్పేట అన్న పేరు వచ్చింది అసలు నెల్లూరు నగరానికి ఆ పేరు ఇక్కడే పుట్టింది పూర్వము శ్రీ స్వామివారు నెల్లివృక్షము క్రింద ఒక శివలింగముగా వెలసినందున ఈ పట్టణానికి "నెల్లూరు" అనే పేరు సార్థకమైంది.

ఈ దేవస్థానము షుమారు 1400 సంవత్సరముల క్రితము నిర్మింప బడింది. దేవాలయం కట్టడాలను బట్టి ఇది చోళరాజుల కాలంలోనే నిర్మింప బడిందని అనిపిస్తుంది పంబాజ్ఞుల బ్రాంహ్మణ కుటుంబమువారు ఇచ్చట శివలింగ ప్రతిష్ట చేసినట్లు చెప్తారు. కంటాబత్తిన పాపిరెడ్డిగారు ఇచ్చట వేదపండితులకు గృహ నిర్మాణం చేశారు అందువల్ల ఆ ప్రాంతానికి పాపిరెడ్డి అగ్రహారమనే పేరు వచ్చింది. ఇందులో ఒక వీధి అమ్మవారి పేరట భువనేశ్వరి అగ్రహార ముగా వుంది.

మనుమసిద్ధి నెల్లూరును పరిపాలించేటప్పుడు శ్రీ స్వామివారికి రాజ గోపురం కట్టించారు. ఈ దేవాలయములో దక్షుడు, వీరభద్రుడు, భువనేశ్వరి, సూర్య మందిరాలు కలవు. ఇందు వేణుగోపాలస్వామి విగ్రహముకూడా వుంది. దీన్నిబట్టి హరిహర ద్వైతతత్వం ఆనాటి ప్రజల్లో ప్రబలంగా వ్యాపించిందని భావించవచ్చు. దేవాలయానికినైరుతి దిశలో ఒక పుట్ట వుండేది. నాగులచవితి నాడు భక్తులు, ముఖ్యంగా స్త్రీలు, ఆ పుట్ట దగ్గర సుబ్రహ్మణ్యస్వామిని కొలిచే

వారు. పుట్టలో పాలుపోసేవారు. ఈ పుట్ట ఇప్పుడు లేదు. గోపురానికి ఎదురుగా దివ్య రూపంలో వినాయకుని విగ్రహం వుంది ఈ దేవాలయానికి సంబంధించిన కోనేరు శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయము వెనుక వుంది. ఆ కోనేరులో ఉత్సవాల రోజుల్లో శ్రీ మూలస్థానేశ్వరస్వామికి, శ్రీ వేణుగోపాలస్వామికి తెప్పోత్సవములు జరుగుతాయి.

శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు మాఘ బహుళ నవమి నుండి పన్నెండు రోజులు జరుగుతాయి. అందు ఐదవరోజున మహాశివరాత్రి గిన్నెబిక్ష జరుగుతుంది. వెండి రావణసేవ నందిసేవలు మహా వైభవంగా జరుగుతాయి. రావణ సేవను శ్రీ రేబాల పట్టాభిరామిరెడ్డిగారి వంశమువారైన శ్రీ రేబాల హరిశ్చంద్రా రెడ్డిగారు జరుపుతున్నారు. నందిసేవను కీర్తిశేషులు కాలం వెంకటసుబ్బారెడ్డి గారి వంశీయులు జరుపుతున్నారు. ఇతర ఉత్సవాలను గూడా ఇంకా ఎందరో దాతలు భక్తి శ్రద్ధలతో జరుపుతున్నారు

శ్రీ స్వామివారికి వసంతోత్సవాలు వైశాఖ శుద్ధ పంచమి నుండి ఎనిమిది రోజులు జరుగుతాయి ఆశ్వీయుజ శుద్ధపాడ్యమి నుంచి నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి భువనేశ్వరి అమ్మవారు కాళరాత్రిగా, సరస్వతిగా, చండిగా, దుర్గగా, మహిషాసురమర్ధనిగా ఆ నవరాత్రి ఉత్సవాల్లో అలంకరించబడుతుంది. పుష్య మాసంలో నటరాజ దర్శనోత్సవం వైభవంగా జరుగుతుంది.

తిక్కన సోమయాజి ఈ దేవస్థానమును దర్శించి శ్రీ స్వామివారి ఆశీస్సులు పొంది భారతాన్ని తెలిగించారు. ఈ దేవాలయం దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో నడుపబడుతూ వుంది.

## 4. శ్రీ కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానం

ఈ దేవాలయముకూడా నెల్లూరు నగరం, మూలప్పేటలో వెలసి వున్నది. కృష్ణ అనగా ద్రౌపది అని అర్థము ఈ దేవాలయములో శ్రీకృష్ణ స్వామివారు ద్రౌపది అమ్మవారు చాలా ప్రశస్తమై వున్నారు. ద్రౌపది అమ్మవారు అగ్నియందు ఉద్భవించినందువల్ల చాలా పవిత్రమైనవారు. ఈ అమ్మవారు మొక్కులు తీర్చు కల్పవల్లిగా ఇచ్చట వెలసి వుంది.

అగ్నికుల క్షత్రియులు ఈ దేవాలయమునకు పూజారులు. వైశాఖ బహుళ పాడ్యము నుండి ఇచ్చట ఇరవై ఒక్కరోజులు బ్రహ్మోత్సవములు జరుగును. బ్రహ్మోత్సవములు ఐదు సంవత్సరములకొక్కసారి జరుగును. మహాభారతములోని పాండవుల జీవితములోని బాలా సన్నివేశాలు ఇచ్చట ఉత్సవ రూపమున ప్రదర్శింపబడును. లాక్షా గృహ దహనము, బకాసుర వధ, హిడింబాసుర వధ ద్రౌపదీ కళ్యాణము, తపసు మాను, ఉత్తర గోగ్రహణము, అగ్ని గుండము అనేవి ఉత్సవాలలో ముఖ్యమైనవి అగ్నిగుండము ఉత్సవమునాడు అమ్మవారి వడిలో నిప్పులు, మల్లెపూలు కలిసి వుంచి భక్తులు అగ్నిగుండములో దిగుదురు. అమ్మవారి మహత్యమువల్ల వడిగుడ్డకాని, మల్లెపూలు కాని అందులో వున్న నిప్పులకు కాలవు భక్తులు అగ్నిగుండములో నడుచుచున్నప్పుడు మల్లెపూల మీద నడచినట్లుండును. తపసుమాను ఉత్సవములో భక్తులు అచ్చట వుండు చెట్లమీదకి పండ్లు విసిరినేస్తారు. ఆ పండ్లు చెట్లమీది నుండి క్రింద పడినప్పుడు వాటిని అందుకొని తిన్నవారు సంతానవంతులగుదురు. అందువలన ఆ రోజు ఆ ఉత్సవానికి ఆడవారు తండోపతండాలుగా వచ్చి ఆ పండ్లను అందుకొని తింటారు. ఉత్తర గోగ్రహణము గూడా చూడతగినది. ఇందు వందలాది ఆవులు పాల్గొంటాయి.

ఈ దేవస్థానములో వివాహము చేసుకొన్నవారికి సంతానము, ఐశ్వర్య సౌభాగ్యములు కలుగుతాయి అందువల్ల ఎక్కువమంది ఇచ్చట వివాహాలు జరుపుకుంటారు.

ఈ దేవాలయము రెండువందల సంవత్సరముల క్రితము నిర్మించబడినది ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్తలు కలరు.

## 5. శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరం మూలప్పేటలోనే వెలసి వున్నది. ఈ దేవస్థానము రెండు వందల సంవత్సరముల క్రితము నిర్మించబడనది. ఇందు వేణుగోపాలస్వామివారి విగ్రహము నవనవ కళలతో వెలుగొందు తుండును. వైశాఖ మాసమునందు బ్రహ్మోత్సవములు వైభవోపేతంగా జరుగును మరియు నిర్ణీత కాల పండుగలలో ఉత్సవములు జరుగును.

ఈ దేవాలయములో వివాహములు జరుపుకొన్న సంతానము, ఐశ్వర్య సౌభాగ్యములు కలుగునన్న నమ్మకముంది. అందుచేత ఈ దేవస్థానములో

వివాహములు ఎక్కువగా జరుగును. దేవస్థానమువారు వివాహములు జరుపుకొనుటకు తగు వసతులు ఏర్పరచియున్నారు. ఉత్సవములరోజులలో సాంస్కృతిక కార్యక్రమాలు చక్కగా జరుగుతాయి.

## 6. శ్రీ వీరభద్రస్వామివారి దేవస్థానం

ఈ దేవస్థానము నెల్లూరు నగరం మూలపేటలో వెలసి వున్నది. ఈ దేవాలయము రెండు వందల సంవత్సరముల క్రితము నిర్మించబడినది. ఇచ్చట బ్రహ్మోత్సవములు జరుగును. మరియు నిర్ణీత కాల పండుగలలో ఉత్సవాలు జరుగుతాయి. ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్తలు కలరు.

## 7. శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో స్టోన్‌హాస్‌పేటలో వెలసి వున్నది. షుమారు వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడింది. బ్రహ్మోత్సవములు గొప్పగా జరుగుతాయి. నవరాత్రులలో ఉత్సవములు మరియు నిర్ణీతకాల పండుగ దినములలో ఉత్సవములు జరుగుతాయి. ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్తలు కలరు.

## 8. శ్రీ ఉదయవర్ణ దేవస్థానం

ఈ దేవస్థానం నెల్లూరు నగరంలో నవాబుపేటలో వెలసివుంది. షుమారు యాభై సంవత్సరముల క్రితము నిర్మించబడినది. ఈ దేవస్థానము పల్లాప్రోలు వంశస్థులచే నిర్మించబడినది. ప్రస్తుతం వంశపారంపర్య ధర్మకర్త గారిచే పరిపాలన జరుగుచున్నది.

శ్రీ స్వామివారి ఉత్సవములు మార్గశిర మాసమందు జరుగును. ఇవి గాక నిర్ణీతకాలపు పండుగలలోను ఉత్సవములు జరుగును. ఆ ప్రాంతపు ప్రజలు ఉత్సవాలలో పాల్గొనెదరు.

9. శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం
10. శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం
11. శ్రీ కోదండరామస్వామి దేవస్థానం మరియు
12. శ్రీ కాశీవిశ్వనాథస్వామి దేవస్థానం

ఈ నాలుగు దేవస్థానములు నెల్లూరు నగరంలో నవాబుపేటలో వెలసి వున్నవి. ఈ దేవాలయములన్నియు నవాబుపేట గ్రూపు దేవాలయములుగా పరిగణింపబడుతున్నాయి ప్రతి సంవత్సరము చైత్ర మాసంలో ఈ దేవాలయ ముల బ్రహ్మోత్సవములు జరుగుతాయి. నిర్ణీతకాలపు పండుగ రోజులలోనూ ఉత్సవాలు జరుగుతాయి.

ఈ దేవాలయములకు మేనేజింగు ధర్మకర్త కలరు. షుమారు వంద సంవత్సరముల క్రితము ఈ దేవాలయములను నిర్మించారు.

## 13. శ్రీ అంజనేయస్వామివారి దేవస్థానం

ఈ దేవస్థానము నెల్లూరు నగరరంలో రాయాజీవీధిలో వెలసి వున్నది. షుమారు 150 సంవత్సరాల క్రితం ఈ దేవాలయం నిర్మించబడింది ప్రతి సంవత్సరము చైత్ర మాసములో బ్రహ్మోత్సవములు జరుగును. ప్రతిరోజూ విరివిగా భక్తులు దేవస్థానమున వెలసివున్న శ్రీ అంజనేయస్వామివారిని దర్శించి పూజలు సల్పుదురు.

## 14. శ్రీ హరిహరనాథస్వామివారి దేవస్థానం

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో సంతపేటలో వెలసి వున్నది. షుమారు 150 సంవత్సరముల క్రితము ఈ దేవస్థానము నిర్మించబడింది. ప్రతి సంవత్సరం మాఘ మాసమందున బ్రహ్మోత్సవములు జరుగును. నిర్ణీతకాలపు పండుగ రోజులలోనూ ఉత్సవములు జరుగును. ఆ ఉత్సవములకు ఆ పేటలోని ప్రజలు పాల్గొనెదరు ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్త కలరు.

## 15. శ్రీ అంజనేయస్వామి దేవస్థానం

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో సంతపేటలో వెలసివున్నది షుమారు 150 సంవత్సరాల క్రితం ఈ దేవస్థానం నిర్మాణం జరిగింది. ప్రతి సంవత్సరం

వైశాఖ మాసములో ఉత్సవాలు జరుగుతాయి. నిర్ణీతకాలపు పండుగలలోనూ ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలలో ఆ పేట ప్రజలు పాల్గొంటారు.

ఈ దేవస్థానములో ప్రదక్షిణలుచేసిన సంతానము కలుగుతుందని ప్రతీతి. అందువల్ల సంతానము కొరకు ఆడవారు ప్రదక్షణలు చేస్తుంటారు. ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్త కలరు.

## 16. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో పెద్దబజారులో వెలసివుంది. షుమారు వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము వైశాఖ మాసమునందు బ్రహ్మోత్సవములు జరుగును. నిర్ణీత కాలపు పండుగలలోనూ ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో ఆ ప్రాంతపు ప్రజలు పాల్గొందురు ఈ దేవాలయమునకు మేనేజింగు ధర్మకర్త కలరు.

## 17. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో వెలసి వున్నది. ఇది షుమారు నలభై సంవత్సరముల క్రిందట నిర్మించబడినది పేరున్న మహత్యముల దేవస్థానము. భక్తులు ముఖ్యముగా స్త్రీలు ఉదయము సాయంకాలములలో శ్రీ స్వామిని దర్శించి ఆరాధింతురు. స్వామివారి విభూధిని నొసట ధరించెదరు. ఇచట నిత్య పూజలు జరుగును.

## 18. శ్రీ రాఘవేంద్రస్వామి దేవాలయము

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో ఆచారివీధిలో వెలసి వున్నది. శ్రీ రాఘవేంద్రస్వామి మహత్యములు తెలియనివారు అరుదు. ఇటీవల కాలములో నిర్మించిన దేవాలయమిది. భక్తులు ప్రతిరోజూ దేవాలయమునకు వచ్చి శ్రీ రాఘవేంద్రస్వామికి పూజలు సల్పుతుంటారు.

## 19. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము నెల్లూరు నగరములో ఆనకట్టరోడ్‌లో వెలసి వున్నది. ఇది ఇటీవలి కాలములో నిర్మింపబడినది. ఈ ప్రాంతములోని భక్తులు ప్రతి నిత్యము ఈ దేవస్థానములో పూజలు సల్పుతుంటారు.

## 20. శ్రీ సీతారామస్వామి దేవాలయము

ఈ దేవస్థానము నెల్లూరు నగరములో బాలాజినగర్‌లో వెలసి వున్నది. ఇది ఇటీవల కాలములో నిర్మించబడినది. ఆ ప్రాంతపు ప్రజలు ఈ దేవస్థానములో పూజలు సల్పుతుంటారు.

## 21. శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానం

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో బృందావనంలో వెలసి వున్నది. ఇటీవల కాలములో ఈ దేవాలయము నిర్మింపబడినది. ఆ ప్రాంతపు ప్రజలు దేవస్థానములో పూజలు సల్పుతారు.

## 22. శ్రీ చెన్నకేశవ, శ్రీ పోతురాజు దేవస్థానం

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో కబాడిపాళెంలో వెలసి వున్నది. ఇటీవల కాలంలో ఈ దేవస్థానం నిర్మాణం జరిగింది. ఆ ప్రాంతపు ప్రజలు భక్తి శ్రద్ధలతో ఈ దేవస్థానములో పూజలు సల్పుచుందురు.

## 23. శ్రీ పేరంటాలమ్మ దేవస్థానం

ఈ దేవస్థానం నెల్లూరు నగరంలో సంతపేటలో వెలసి వున్నది. షుమారు వంద సంవత్సరముల క్రితం ఈ దేవస్థానం నిర్మించబడింది. ఆ ప్రాంతపు ప్రజలు ముఖ్యంగా స్త్రీలు అమ్మవారికి పూజలు సల్పుతుంటారు.

## 24. శ్రీ మహాలక్ష్మమ్మ గుడి

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో స్టోన్‌హౌస్‌పేటలో వెలసి వున్నది షుమారు వంద సంవత్సరముల క్రితము ఈ దేవస్థానము నిర్మించబడింది. ఆ ప్రాంతపు ప్రజలు, ముఖ్యంగా స్త్రీలు శ్రీ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తుంటారు.

## 25. శ్రీ ఆంజనేయస్వామి దేవాలయము

నెల్లూరు నగరం స్టోన్‌హౌస్‌పేటలో ఈ దేవస్థానము వెలసి వున్నది. షుమారు వంద సంవత్సరముల క్రితము ఈ దేవస్థానము నిర్మించబడింది. ఆ ప్రాంతపు ప్రజలు శ్రీ స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలుసున్నారు.

## 26. శ్రీ ఇరుగోలమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో మూల్పేటకు పడమరగా వున్న నెల్లూరు చెరువు ఒడ్డున వెలసి వుంది. ఈ దేవస్థానము చాలా పురాతనమైనది శ్రీ అమ్మవారిని ఇరుకళల అమ్మ అని, ఇరుకాలమ్మ అనిగూడా పిలవటం కద్దు.

నెల్లూరు చెరువును "స్వర్ణాల చెరువు" అని ఆరోజుల్లో పిలవబడేది. ఈ చెరువును కాకతీయ గణపతి నిర్మించాడు, నెల్లూరు భూమి మీద సకాలంలో వర్షాలు కురిసేందుకు ధనకనకాలు సమృద్ధిగా ఏర్పడేందుకుగా కాకతీయ సేనానులు ముప్పడి నాయకునికి, ఆయన కొడుకు పెద్ద రుద్రుడికి పుణ్యం కలిగేటట్టుగా శ్రీ ఇరుగోలమ్మకు కొన్ని దాన ధర్మాలు చేశారు. విజయనగర సామ్రాజ్య ప్రతినిధిగా ఉదయగిరిని పాలిస్తున్న కాంచణంగారం అనే అధికారి ఇచ్చట ప్రతి శుక్రవారము సంత ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలనుంచి వచ్చి సంతలో పాల్గొనే వ్యాపారస్తులనుంచి వసూలయ్యే సుంకాలను శ్రీ ఇరుగోలమ్మ పూజలు, పురస్కారాలకు అంగ రంగ వైభోల అలంకరణలకు ఇచ్చారు.

ఇప్పటికీ శ్రీఇరుగోలమ్మను నెల్లూరు ప్రజలు గ్రామదేవతగా పూజిస్తున్నారు. శుక్రవారము రోజులలో అమ్మవారిని దర్శించుకొని, పొంగళ్ళు పెట్టి పూజిస్తున్నారు

## 27. శ్రీ మహాలక్ష్మమ్మ దేవాలయం

నెల్లూరు నగరం రజకవీధిలో ఈ దేవస్థానం వెలసి వుంది. రజకవీధి అనగా చాకలివీధి అని అందరికీ తెలిసినపేరు. చిన్న గుడిలా వుంటుంది. ఇది గూడా ప్రాచీన దేవాలయమే. ఆ ప్రాంతపు ప్రజలు నిత్యమూ భక్తిశ్రద్ధలతో పూజలు సల్పుతుంటారు.

## 28. శ్రీ జ్ఞానానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో దండువారివీధిలో వెలసివున్నది దీన్ని కోనేటిరాయుడుగుడి అని గూడా అంటారు. 150 సంవత్సరాలకు పూర్వం ఈ దేవాలయం నిర్మించబడింది. నడాదూరు వేదాంతావారి ఈ దేవాలయాన్ని కట్టించాడు వంశపారంపర్యంగా వస్తున్న వారసులు ఈ దేవాలయము పూజలు, ఉత్సవాలు వారి స్వంత ఖర్చులతో నిర్వహిస్తున్నారు. ఈ దేవాలయానికి దాన

ధర్మాలుచేసిన మడిమాన్యాలులేవు ఇప్పటి వారసులు నడాదూరు శ్రీనివాసాచారి. శేషాచారి, రంగనాధాచారి, వీరరాఘవాచారులు దేవాలయం నిర్వహణ బాధ్యత వహించి వున్నారు. శ్రీనివాసాచారి పూజలు సల్పుతున్నారు.

ప్రతి సంవత్సరము వైశాఖ మాసంలో ఉత్సవాలు జరుపుతుంటారు ఆ ప్రాంతంలోని ప్రజలు ఉత్సవాల్లో పాల్గొంటారు.

దేవాలయ ద్వారానికి కుడివైపున పద్మాసనంలో మూడు అడుగుల ఎత్తున జైనమతానికి చెందిన మహావీరుని రాతి విగ్రహం సజీవంగా కనిపిస్తుంది. ఆ తర్వాత లోనికి వెళ్ళగానే 40 మీటర్ల ఎత్తున ధ్వజ స్థంభం ఎదురవుతుంది. ప్రక్కకు తొలగి గర్భగుడిలోకి ప్రవేశించగానే దివ్యకళలతో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి విగ్రహం రూపంలో దర్శనమిస్తాడు.

## 29. శ్రీ సిలకంఠేశ్వరస్వామి దేవస్థానం

ఈ దేవస్థానం నెల్లూరు నగరంలో మూలపేటలో వెలసిపుంది. పురాతన దేవాలయము. పూజలు ఉత్సవాలు జరుగుతుంటాయి. ఆ ప్రాంతపు ప్రజలు ఉత్సవాల్లో పాల్గొంటారు.

## 30. శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం

ఈ దేవస్థానం నెల్లూరు నగరంలో దర్గామిట్టలో వెలసివుంది. ఈ దేవస్థానమును గూర్చి తెలిసికునే ముందు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి వృత్తాంత వైభవములను కొంత తెలుసుకుందాము.

శక్తి ఉపాసన అనాదియైనది. పరాశక్తి ప్రధాన దైవము. సకల సృష్టికి కారణభూతమై సకల చరాచరములను సంరక్షించి తుదిని తనలో ఐక్యమొనరించు కొని లయకారిణిగా తిరోదనము అనుగ్రహమను ఐదు విధములైన కృత్యములను నిర్వహించుటచేత పరాంబిక పంచకృత్య పరాయణయని ప్రస్తుతించబడుచున్నది. పరాంబిక ప్రభావమును వర్ణించు గ్రంధ రాజములు అనేకములు గలవు, వానిలో దేవీభాగవతము, లలితా సహస్ర నామము, సౌందర్యలహరి, మూకపంచశతి, శ్రీ కామాక్షి విలాసము, ప్రఖ్యాతిగాంచిన పవిత్ర గ్రంధములు.

సర్వ సంహార కాలమగు మహా ప్రళయ కాలమున సకల జీవరాసులు బ్రహ్మయందును, బ్రహ్మ మహా విష్ణువులోను, శ్రీ మహావిష్ణువు రుద్రునియందు రుద్రుడు మహేశ్వరునియందు, మహేశ్వరుడు సదాశివుని యందు, సదాశివుడు బిందువులోను, బిందువు నాదమునందు, నాదము శక్తియందు శక్తి పరమ శివమందు లయించి ఐక్యమగునని చెప్పబడియున్నది. మరలా ప్రపంచము సృష్టించబడవలెనని సంకల్పించిన మాత్రమున పర శివమునుండి పరాశక్తి, పరాశక్తి నుండి మాయా శక్తి వెలువడి పూర్వమువలె బ్రహ్మ, విష్ణు, రుద్రులు, ప్రపంచము, చరాచరముల పుట్టుక యేర్పడుచున్నది. ఇదియే సృష్టి క్రమము. శివశక్త్యైక్యమే సృష్టికి మూలకారణము. ఆ పరాశక్తి స్వరూపమే హ్రీంకార బీజాక్షరము. ఆ పరాశక్తియే జగన్మాత. ఆ పరాశక్తియే భువనేశ్వరి, శ్రీ రాజరాజేశ్వరియని స్తుతించబడుచున్నది. పరాంబిక సప్తస్వరూపిణియని నిరూపించబడుచున్నది.

i) స్థూల తమ రూపము

శిల్పిచేత రూపకల్పన మొనర్చబడిన విగ్రహరూపము. చిత్రకారునిచేత రూపొందించబడిన చిత్రము. సర్వాంగ సౌందర్యముతో విరాజిల్లునవి ఉపాసకుని ప్రారంభ దశలో మూలాధారము.

ii) స్థూల తర రూపము :

రేఖా రూపమున ఆరాధించుట దీనినే చక్రము లేక యంత్రము అని అందురు. యంత్రములలో శ్రేష్టమైనదగుటచే శ్రీ చక్రమని స్తుతించబడుచున్నది. పరాంబిక యొక్క రూపమే శ్రీ చక్రము. మేరువుకూడా దేవియొక్క స్థూల తర రూపము.

iii) స్థూల రూపము బహిర్గతముగ విగ్రహ, యంత్రములను పూజింపక, హృదయమున దేవి స్వరూపమును నిల్పి ధ్యానించుట. శరీరమునే శ్రీ చక్రముగా భావించి ధ్యానించుట.

iv) సూక్ష్మ రూపము :

దేవి మంత్రరూపిణి. ఆ మంత్రనాదమే దేవి సూక్ష్మ రూపము.

v) జ్ఞానము

vi) విజ్ఞానము

vii) సంజ్ఞానము :

అను జ్ఞానక్రియ, ఇచ్ఛాశక్తియను మూడు బత్ శక్తిరూపములు.

అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ శ్రీ రాజరాజేశ్వరి అమ్మ ఆయా ప్రాంతములలోని ఆలయములలో వెలసియుండి పలుపలు రూపములలోను పలుపలు నామములచేతను కొలువబడుచున్నది. శ్రీ చక్రరాజసింహాసనేశ్వరియని స్తుతింపబడుపరాంబికయే శ్రీ లలితా త్రిపురసుందరి, భువనేశ్వరిదేవి. ఆమెయే జగన్మాతయను శ్రీ రాజరాజేశ్వరి. అమృతమూర్తియగు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు నెల్లూరు నగరంలోని దుర్గామిట్ట యందు వరప్రసాదియై వెలసి యున్నది. శ్రీ అమ్మవారు ఇచ్చట వెలసిన కారణముగా ఈ దుర్గామిట్ట ప్రదేశము శ్రేష్టమైన ప్రార్థనా స్థలముగ నేడు పరిగణింపబడుతూ వుంది.

శ్రీ అమ్మవారి దేవస్థానము క్రొత్తగా నిర్మించబడినది. ఇచట ఈ దేవస్థాన నిర్మాణము ఒక దేవీ ఉపాసకుని ప్రయత్న ఫలితము. తమిళనాడులోని తిరునెల్వేలి జిల్లా పాపనాశమును దివ్యక్షేత్రము నందలి శ్రీ రాజరాజేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీ అరుళ్ జ్యోతి నటరాజస్వామి వారు క్షేత్రాటనము జేయుచు యాత్రా మధ్యమున నెల్లూరు నగరమునకు విచ్చేసిరి నెల్లూరు దక్షిణపు పొలిమేర నుంచి ఉత్తరపు సరిహద్దు వరకు వున్న స్థలమును పరికించి చూచినంతనే దుర్గామిట్ట యందు జగన్మాతయగు పరాశక్తి యొక్క మహిమ నెలకొనియుండుట గుర్తించారు ఆ అమ్మవారికి అచట ఆలయము నిర్మించి ఆరాధించుటచేత పరాంబిక ప్రభావము వలన నెల్లూరు పట్టణ పురోభివృద్ధి కల్గునని శ్రీ అరుళ్‌జ్యోతి నటరాజస్వామివారు గ్రహించారు. అందుమీదట నెల్లూరు వాస్తవ్యులగు తమ శిష్యులకు ఆలయ నిర్మాణమును ఆదేశించిరి. ఆ సిద్ధ పురుషుని సంకల్పమునకు యేర్పడిన రూప కల్పన ప్రస్తుతము నెల్లూరు దుర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయము

నెల్లూరుకు దక్షిణము వైపున, నెల్లూరు - మద్రాసు రహదారిలో శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి దక్షిణమున ఆంధ్రకేసరినగర్‌లో వున్న దుర్గామిట్టలో ఆలయ నిర్మాణమునకు జిల్లా కలెక్టరు వారి సహకారంతో ఒక యెకరం విస్తీర్ణముగల స్థలమునకు పట్టా లభించినది. ప్రాచీనకాలంలో యెందరో రాజులు యెన్నో గుళ్ళను, గోపురాలను నిర్మించి తరించారు. కాని ఈనాడు రాజ్యాలుగాని, రాజులుగాని లేరు గదా. ప్రజారాజ్యములో ప్రజలే అన్ని బాధ్యతలు స్వీకరించాల్సి వున్నందున శ్రీ రాజరాజేశ్వరి ఆలయ నిర్మాణ బాధ్యతలను నెల్లూరు నగరవాసులు శిరసావహించారు. భక్తపరమాణువులు శ్రీ రత్నస్వామి మొదలియార్, శ్రీ పసుపులేటి మాధవయ్య, శ్రీ యం. యస్.

సూర్యనారాయణ ప్రభృతులు సభ్యులుగాగల కార్యవర్గము యొక్క అధ్వర్యంలో ఆలయ నిర్మాణ కార్యక్రమము చేపట్టబడినది. వీరి అవిరామ కృషి ఫలితంగా నెల్లూరు నగర ప్రజల భక్తికి ప్రతిబింబమై శ్రీ రాజరాజేశ్వరి ఆలయం వెలసింది. 1975 వ సంవత్సరము మార్చి నెల 6వ తేదీన నెల్లూరు నగరనాయకి శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ కుంభాభిషేకము వైభవోపేతంగా జరిగినది. శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకరాచార్య స్వాములవారిచే శ్రీ చక్రము శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అర్చా విగ్రహము ప్రతిష్ఠింపబడినది.

నెల్లూరు శ్రీ రాజరాజేశ్వరి ఆలయము చాలా అందమైనది. ప్రశాంత వాతావరణంలో దైవభక్తికి వునికి పట్టయి వరప్రసాదిని శ్రీ రాజరాజేశ్వరి దివ్య సాన్నిధ్యంలో ప్రశస్తమైన ప్రార్థనా స్థలంగా విరాజిల్లుచున్నది. ఆలయ గర్భ గుడిలో చతుర్భుజములతో ఎడమ పాదము కుడికాలికి ఆనించి కుడికాలు క్రిందికి దించి రాతి పీఠమున స్థిరవాసమున కరుణారసపూరిత నేత్రములతో శ్రీ రాజ రాజేశ్వరి మూల విగ్రహము ప్రభాసించుచున్నది.

శ్రీ అమ్మవారి చతుర్భుజములలో ఎడమ ముందు హస్తమున చెఱకుగడ, ఎడమ వెనుక హస్తమున పాశము, కుడిముందు హస్తమున పుష్పగుచ్ఛము, కుడి వెనుక హస్తమున ఖడ్గము ధరించియున్న రీతిని శ్రీ అమ్మవారి మూల విగ్రహము అమరియున్నది. గర్భగుడి చుట్టూ వున్న మహా మంటపములో నైరుతీ మూల విఘ్ననివారణ శ్రీ గణపతి, వాయువ్య మూల వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, ఉత్తర దిశలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఉత్సవ విగ్రహములకు ప్రత్యేక సన్నిధులు కలవు శ్రీ అమ్మవారి ఆలయమును అనుకొని ఉత్తరమున నవగ్రహములకు ప్రత్యేక మంటపము నిర్మింపబడియున్నది. గ్రహ ప్రీతికై భక్తులు యిచ్చట అభిషేకము, అర్చనలు జరిపించుకొనుచున్నారు

గర్భగుడిలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి మూల విగ్రహమునకు ముందు భాగమున శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకరాచార్య స్వాముల వారిచే ప్రతిష్ఠించబడిన "శ్రీ చక్రము" వుంది. పరా, పశ్యాంతి, మధ్యమా వైఖరియను శబ్దరూపమునను (వాక్మయీ) శ్రీ చక్ర రూపమునను (చక్రమయీ) స్థూల, సూక్ష్మ, కారణ దేహములోను (దేహమయీ) శ్రీ రాజ రాజేశ్వరి ఆరాధింపబడుచున్నది.

శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయమున ప్రతిదినము ఉ॥ 6 గంటలకు అభిషేకము జరుగును మామూలు రోజులలో ఉదయము ఏడు గంటల నుండి రాత్రి తొమ్మిది గంటల వరకు సర్వదర్శనము పొందవచ్చును. పండుగ పర్వ దినములలో రాత్రి పదకొండు గంటల వరకు దర్శనము పొందవచ్చును. అమ్మ వారికి నిత్యము అభిషేక, నవావర్ణ పూజలు, శ్రీ లలితా సహస్ర నామార్చన, దేవీ ఖడ్గమాల, అష్టోత్తర అర్చనలు, విశేష దినములందు చందనాలంకరణ, నవనీతాలంకరణ (వెన్నతో అలంకారము), పూలంగిసేవ, పల్లకీసేవ వైభవో పేతంగా జరుగుతాయి.

శుక్రవారం రోజులలో వందలాది భక్తులు ముఖ్యంగా స్త్రీలు నగరం నాలుగు మూలల నుంచి, చాలా మంది శ్రీ అమ్మవారి దర్శనార్థం వస్తుంటారు. శుక్రవారం ఉదయం 10-30 గంటల నుండి 12 గంటల వరకు రాహుకాలమున జరిగే రాహుకాల పూజ విశేషమైనది. ఈ పూజను రాహుకాలపు దీప పూజ అని అంటారు. మంచి నిమ్మకాయను రెండుగా కోసి రసం తీసిన తర్వాత బెరడును ప్రమిదలాగ చేసి అందులో నూనెపోసి వెలిగిస్తారు. పదునెనిమిది శుక్రవారములు క్రమంగా యీ పూజ నిర్వహిస్తే కోరిన కోర్కెలు యీడేరి శుభం కల్గునని నమ్మ బడుతున్నది. ప్రతి శుక్రవారమున మరియు పండుగ దినములలో దేవాలయ ప్రాంగణము రంగు రంగుల విద్యుద్దీప కాంతులతో అసంఖ్యాక భక్తజనంతో అదొక కలియుగ వైకుంఠమనిపిస్తుంది. భక్తులు అమ్మవారికి చీరలు, రవికలు, బంగారు, వెండి మంగళసూత్రాలు, వెండి తయారీలో హస్తాలు, పాదాలు, సమర్పించుకొని మొక్కుబడులు తీర్చుకుంటారు. అమ్మవారికి ప్రదక్షిణలు చేసి గాలి చేష్టలు వ్యాధుల నుండి నివారణ పొందుతున్నారు. పసిపిల్లల తలనీలాలను సమర్పించటం యిక్కడ వాడుకలోనున్నది. ఆయురారోగ్య, ఐశ్వర్యములు, మంచి సంతానం కల్గి, కలకాలం సుఖంగా కాలం గడుపుతారనే నమ్మకంతో శ్రీ అమ్మవారి సన్నిధిన పెండ్లిండ్లు జరుపుతుంటారు. ఎవరు ఏ వాహనం కొన్నా దానిని అమ్మవారి ఆలయం ఎదురుగా నిలిపి పూజ చేయించి ఉపయోగించుకున్న శుభం కలుగుతుందని నెల్లూరు నగర వాసులకున్న మరో నమ్మిక.

ప్రస్తుతము ఈ దేవాలయము దేవాదాయ ధర్మాదాయ శాఖవారి పర్య వేక్షణలో నిర్వహింపబడుచున్నది. అప్పటి నుంచి శ్రీ కె. వి. రాఘవరెడ్డి ట్రస్టు బోర్డు ఛేర్మెన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ యువ భక్తుడు దేవాలయాన్ని అన్ని విధాలా అభివృద్ధిపరుస్తున్నారు. కొత్తగా కళ్యాణ మండపము గూడా నిర్మించారు.

శ్రీ అమ్మవారి ఆలయములో నవరాత్రి ఉత్సవాలు యెంతో భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా జరుగుతాయి దేవాలయము ప్రాంగణములో నైరుతి దిక్కున యిరువది అడుగుల వేదికపై అరవై అడుగుల యెత్తుగల శ్రీ అమ్మవారి రూపాన్ని విద్యుద్దీపాలతో అమర్చి అలంకరిస్తారు. అలంకార మంటపము నందు మూడు అడుగుల యెత్తున అమ్మవారి బింబాన్ని అమర్చెదరు ఈ విగ్రహమును రోజుకొక రూపంలో అలంకరించెదరు. మొదటి రోజున చండి, రెండవ రోజున భవాని, మూడవ రోజున గాయత్రి, నాల్గవ రోజున అన్నపూర్ణ, అయిదవ రోజున గజలక్ష్మి ఆరవ రోజున కాళిక, ఏడవ రోజున సరస్వతి, ఎనిమిదవ రోజున దుర్గ, తొమ్మిదవ రోజున మహిషాసుర మర్ధని, పదవరోజున విజయదశమినాడు శ్రీ రాజరాజేశ్వరి రూపములలో అలంకరించెదరు. ఈ అలంకార విగ్రహమునకు దిగువ శ్రీ అమ్మ వారి ఉత్సవ విగ్రహము ఉంచి పూజలు జరుపుదురు. పదవ రోజు విజయదశమి నాటి రాత్రి శ్రీ అమ్మవారి ఉత్సవ విగ్రహమును విశేషాలంకారములతో, మేళ తాళములతో పురవీధులందు బాణసంచా వేడుకలతో పూరేగించెదరు. నవరాత్రి రోజులలో నిత్యము విశేష కళా ప్రదర్శనములు యేర్పాటు గావింతురు. పదకొండవ రోజున దేవస్థానము తరపున అన్నదానము జరుగును.

శ్రీ అమ్మవారి దేవస్థానమునకు మడిమాన్యాలులేవు. భక్తులు భక్తితో సమర్పించు కానుకలే ఆదాయము. భక్తులు, దాతలు సమర్పించు విరాళములతోనే ఆలయ నిర్వహణ, ఉత్సవాలు జరుగుచున్నవి.

## 31. శ్రీ కుసుమ హరనాధస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమున వెలసియున్నది. 1940 వ సంవత్స రములో ఈదేవస్థానము నిర్మింపబడింది. శ్రీకుసుమ హరనాధస్వామి మహత్యాలను గురించి రాళ్ళబండి వీరభద్రరావు ద్వారావిని రాయవరపు సుబ్బారావు శ్రేష్టి, శ్రీ స్వామి మీద భక్తి నిలిపి ఈ దేవస్థానమును నిర్మించాడు. హరనాధుని భార్య కుసుమ. అందుచేత కుసుమ హరనాధస్వామిగా భూమిపై పేరుగాంచాడు. హరనాధుడు 1865లో పశ్చిమ బెంగాలులో సోనముఖి గ్రామములో జయరాం బందోపాధ్యాయ సుందరిదేవికి జన్మించాడు. ఇతను శివుని వరప్రసాదము. ఈ స్వామి చనిపోయిన వారినిగూడా బ్రతికించారు ఈ దేవస్థానములో నిత్యమూ పూజలు జరుగును.

## 32. శ్రీ సాయిబాబా దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమున గాంధీనగర్ నందు వెలసి వున్నది. ఈ దేవస్థానము 1958లో నిర్మింపబడినది. నెల్లూరు వాస్తవ్యుడు, దానకర్ణుడుగా పేరుగాంచిన మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి ఈ దేవస్థానమును నిర్మించారు. దీని సంస్థాపకులు డాక్టర్ యం కె రాజగోపాలాచారి షిర్డీ సాయిబాబా రాజగోపాలాచారికి కలలో కనిపించాడు. అప్పటి నుంచి రాజగోపాలాచారి సాయిబాబా భక్తుడయ్యాడు. రాయాజీవీధిలో ఒక బాడుగ ఇంటి యందు సాయిబాబా పటముంచి పూజలు ప్రారంభించారు. ఆ తర్వాత సదరు దేవస్థానము నిర్మాణము జరిగినది.

శ్రీ సాయిబాబా షిర్డీలో ఒక ముస్లిం కుటుంబములో జన్మించాడు. కులమత బేధాలులేకుండా అందరిచేతా పూజింపబడుతున్నాడు శ్రీ సాయిబాబా మహత్యాలు తెలియనివారు చాలా అరుదు.

## 33. శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు దక్షిణ దిక్కున 8 కిలోమీటర్ల దూరమున వున్న వేదాయపాళెంలో వెలసి వున్నది. ఇది ఇటీవల నిర్మించిన దేవస్థానము.

శ్రీ స్వామి అయ్యప్పను గురించి వారి మహిమలను గురించి తెలియని వారులేరు. ఈ స్వామి ప్రప్రధమంగా వెలసినది అందముచిందే కేరళదేశపు కొండల మధ్యభాగమున ఘోరాటడవియందువున్న శబరిమలలో. భారతదేశమున కంతా ఇది దివ్యమైన పుణ్యభూమి. ఈ దివ్యక్షేత్రమున, సాక్షాత్ శ్రీ మహావిష్ణువు యొక్క అవతారమగు భార్గవరామునిచే శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహము ప్రతిష్టింపబడినది. శ్రీ కన్నిమూల గణపతియు, మాళిగాపురత్తమ్మ మరియు సకల పరివార దేవతల సమేతముగా కొలువుదీరి ముక్తి మార్గమునకు సోపానము లైన 18 మెట్లపై కలియుగ వరదుడగు శ్రీ ధర్మశాస్తా అయ్యప్పస్వామియను పేరట యోగాసనమూర్తియై, చిన్ముద్రధారియై శ్రీ అయ్యప్పస్వామి శబరిమలలో వెలసివున్నాడు. శ్రీ అయ్యప్పస్వామి, కొన్ని శతాబ్దాలకు మునుపటి నుండియే "శ్రీ ధర్మశాస్తా", "హరిహరసుతుడు", "ఆర్యాదాతా", "కరుప్పస్వామి", "ఆర్యప్ప","మునీశ్వరుడు","మునినాధుడు","సంగిలికరుప్పన్", 'మునియాండి',

'మన్నారస్వామి', 'గుర్రప్ప', గురునాథప్ప, 'తారకప్రభువు, ముక్తీశ్వరనాథ్, అను పలునామాలచే గ్రామగ్రామమున, వారివారి సంప్రదాయాలకు తగ్గట్టు దుష్టగ్రహములను అణచు మూర్తిగా, మన ఆర్యులచే ఆరాధింపబడినాడు.

భూమి మీద అధర్మమును అణచి ధర్మమును ప్రతిష్ఠించుట కొరకై అవతరించిన వీరిని సకల పురాణములు "ధర్మశాస్తా" యని సంబోధించినవి. శ్రీ స్వామి అయ్యప్ప సర్వదేవతా స్వరూపమైనవారు. జన్మతః వీరిది హరి హరాంశము. మహా పరాక్రమశాలి తన తపోబలముచే ఎన్నో వరములు పొందిన వారు దేవతలకు సింహస్వప్నమై వుండిన "కరంబిక" యను మహిషి ముఖిని సంహరించుటకొరకు దేవతలంతా తమ అంశ బలాన్ని శ్రీ అయ్యప్పస్వామికి అర్పించి మహిషి ముఖిని వధింపజేశారు. మహిషి ముఖిని సంహరించిన తర్వాత శ్రీ అయ్యప్పస్వామి శాంత రూపమునుదాల్చి భూజనులను రక్షించుటకుగా శ్రీ శబరిగిరి శిఖరాగ్రాన వెలసివున్నారు.

శ్రీ అయ్యప్పస్వామి దివ్య సందేశమేమనగా "నిష్కామ కర్మము చేసినచో మనసు మాలన్యము చెందదు. నిష్కల్మష హృదయమునందు జ్ఞానజ్యోతివెలుగును. జ్ఞానమనే ఆ అగ్నియందు కామ క్రోధాదులచే చేయబడు అజ్ఞాన కృత్యములు దూది వలె కాలిపోవును. జ్ఞానము పొందుటకు దైవభక్తి, ఈశ్వరారాధన మూలధన మవుతుంది. బ్రహ్మ చర్యము తేజస్సును కలిగించును. శరణుఘోష భక్తి సామ్రాజ్యమునకు మార్గదర్శియగును. మనసును ఏకాగ్రతచేసి ధ్యానము చేయువేళ ఆ మనసున శాంతియు, పరమానందము ఏర్పడును. భగవంతునివద్ద శరణాగతి పొందటమే భక్తియొక్క పునాదియగును. "శరణం అయ్యప్ప" అను శరణాగతి మంత్రమును నిష్కల్మష హృదయంతో జపించి సత్య, ధర్మాదుల పరిరక్షణలో యుండు తత్వ ప్రబోధినియగు మూడార్థ సోపానములుదాటి నన్ను దర్శించువారి యోగ క్షేమములను నేనే వహించెదను". అను నదియే శ్రీ అయ్యప్పస్వామి దివ్య సందేశము.

కాలక్రమేణా శ్రీ అయ్యప్పస్వామి మహిమ నెల్లూరు నగరమునకు గూడా వ్యాపించినది వి నారాయణనాయర్, యం. యస్. సుబ్రహ్మణ్యనాయర్, పి సి, శంకరన్, యం గోపాలనాయర్, యం. యస్. సూర్యనారాయణ అయ్యర్, కె. పి. బాలకృష్ణనాయర్, జి చంద్రన్, సి. రామానాయర్, యం. అరవిందాక్షి మీనన్, ఉన్నికృష్ణన్. కేశవన్, హెచ్. అహమ్మద్, యం. చంద్రన్, జనార్ధనన్, బాలమీనన్ వీరు 1960-61లో నెల్లూరు నగరములో "కేరళ

సమాజము" స్థాపించారు. ఈ సమాజం పేర శ్రీ అయ్యప్పస్వామి ఉత్సవములు చేయటము ప్రారంభించారు. ఆ తర్వాత శ్రీ అయ్యప్పస్వామి భక్తుడుగా 1976లో కె. వి. ఆర్. తమ్ముడు శేషరెడ్డి ప్రథమ నెల్లూరీయుడుగా శబరిమలై సందర్శించినాడు

ఆ తర్వాత ప్రతి సంవత్సరము శబరిమలై సందర్శించే భక్తులు నెల్లూరులో విరివిగా పెరిగిపోయినారు. నెల్లూరులో శ్రీ అయ్యప్పస్వామి ఉత్సవములు గొప్పగా జరపటం ప్రారంభించారు 1979లో సెంట్రల్ కో-అపరేటివ్ బ్యాంక్ ఆవరణంలో జరిగిన ఉత్సవము గొప్పగా జరిగినది.

1980 జనవరి మొదటి తేదీన "శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజము" 21 మెంబర్లతో రిజిష్టరు కాబడినది. ఆ సంవత్సరములోనే గోపాలనాయర్ ఆధ్వర్యంలో అప్పటి జిల్లా కలెక్టరుగావున్న శ్రీ హెచ్. కె. బాబు సహకార సంపత్తితో ఇప్పుడు దేవస్థానము నిర్మింపడిన స్థలము సేకరించారు. కేరళలో గొప్ప తాంత్రికుడైన కృష్ణ నంబూదీపాదేనును ఆహ్వానించి సదరు స్థలాన్ని చూపించారు వారు ఈ స్థలాన్ని పరిశీలించి ఈ స్థలములో శ్రీ అయ్యప్పస్వామి వెలసేందుకు అంగీకరించాడని, అందువల్ల ఈ స్థలంలో దేవాలయ నిర్మాణము ప్రారంభించవచ్చు అని చెప్పినారు.

1982లో శ్రీ శృంగేరి శంకరాచార్యులచే శంకుస్థాపన చేయబడింది. శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణమునకు మాగుంట సోదరులు, వినాయకుని గుడికి నాయుడుపేట జి. బి. బీడి ఫ్యాక్టరీవారు, సుబ్రహ్మణ్యస్వామి గుడికి సిద్దవరపు రామలింగారెడ్డి, పి. సనత్‌కుమార్‌రెడ్డి అండ్ బ్రదర్స్, అమ్మణ్ణి గుడికి బత్తిన కుమారస్వామిరెడ్డి, శివాలయమునకు చెరుకుపల్లి పిచ్చిరెడ్డి మరియు కాటంరెడ్డి గోపాలరెడ్డి, నవగ్రహముల గుడికి మీనాక్షి జ్యూయలరీవారు, ధ్వజ స్తంబమునకు హరికిషోర్‌రెడ్డి, ముఖ మండపమునకు కోట సుదర్శనమ్మ, ఫ్లోరింగుకి సేగు సుబ్రహ్మణ్యము, నిర్మలమ్మ (అమెరికాలో డాక్టరు), వైరింగుకు కృష్ణారెడ్డి, వంటశాలకు ఎ. పుండరీకాక్షం, ప్రసాదానికి వినియోగించు బావి వై. రాజేశ్వరమ్మలు ఆర్థిక సహాయం చేసినారు. దేవాలయము పూర్తి నిర్మాణమునకు ఇంకనూ ఎంతోమంది గుప్తదాతలు సహకరించినారు.

పంచ లోహములతో అతి నయనానందకరంగా శ్రీ అయ్యప్పస్వామి విగ్రహము తయారు చేయించినారు. ఈ విగ్రహము బరువు 85 కిలోలు.

1987 ఫిబ్రవరి 8వ తేది శబరిమల అయ్యప్పస్వామి ప్రధాన పూజారిచే ఇచ్చట కుంభాభిషేకము జరిపించి శ్రీ స్వామి విగ్రహమును ప్రతిష్ఠింప జేసినారు.

ఈ దేవస్థానము శబరిమలైలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ వాస్తు శాస్త్ర పద్ధతిలో నిర్మింపబడినది ఈ దేవస్థానమున నిత్య పూజలు, స్వామి ఆరాధన జరుగును. ప్రతిరోజూ వందలాది భక్తులు స్వామిని దర్శించి పూజలు శల్పుదురు.

## 34. శ్రీ మురళీకృష్ణ మందిరము

నెల్లూరు నగరంలో రాజేంద్రనగర్ (కుక్కలగుంట) యందు ఈ దేవస్థానము వెలసియున్నది. 1931లో ఒకనాడు కీ॥ శే॥ ముద్రబోయిన వీరాస్వామి అనే భక్తుని స్థలమునందు ఈ దేవస్థానము, ఒక భజన మందిరంగా ఏర్పడినది. 1932లో ఆయన బంధువులైన కీ॥ శే॥ యల్లయ్య మరియు కీ॥ శే॥ ఎర్రనాడార్ ఆధ్వర్యములో దేవాలయ నిర్మాణము ఇచ్చట ప్రారంభమైనది 1945లో కీ॥ శే॥ ఫట్నం సుబ్బరామయ్య ఆ దేవాలయ నిర్మాణం పూర్తి చేశారు. 1965 నుండి 1974 వరకు శివపురం ఈశ్వరయ్య ఈ ప్రాంత ప్రజల సహాయ సహకారములతో ప్రతి శనివారము ఇచ్చట భజనలు, ఉత్సవములు జరుపుచుండినారు.

1974లో ఈ దేవస్థానమునకు ఒక కమిటి ఏర్పడి ఆలయ పునర్నిర్మాణము చేసి, విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. అప్పటినుంచి ఆ ప్రాంత ప్రజల సహకారముతో నేటివరకు స్వామికి నిత్యపూజలు జరుగుతున్నవి. ప్రతి సం॥ము శ్రావణ బహుళ సప్తమి నుంచి భాద్రపద శుద్ధ విదియ వరకు నవాహ్నికముగా బ్రహ్మోత్సవములు వైఖానక ఆగమోక్త ప్రకారము జరుగును. ఆ ప్రాంత ప్రజలు ఈ ఉత్సవములలో విరివిగా పాల్గొందురు.

## 35. శ్రీ జైన దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో మండపాలవీధిలో వెలసియున్నది. 1981 డిశంబరులో ఈ దేవస్థానము నిర్మింపబడినది. రాజస్థాన్‌నుండి బంగారు వ్యాపారంపై నెల్లూరు వచ్చిన మార్వాడీలు ఈ దేవస్థానము నిర్మించారు. సుమతీనాథ్, శ్రేయాన్సునాథ్ దేవుళ్ళ విగ్రహాలను జైన మతగురువులైన పద్మసాగర్ సురీశ్వర్‌జీ మరియు జయంత విజయాజీగారలు ప్రతిష్ఠించినారు.

ప్రతిరోజు పూజలు, అభిషేకాలు జరుగుతాయి మార్వాడీలు ఎక్కువగా ఈ పూజలలో పాల్గొంటారు.

## 36. శ్రీ రామాలయము

ఈ దేవస్థానము నెల్లూరు నగరంలో బాలాజినగర్‌లో వెలసివున్నది. ఇది ఇటీవల కాలంలో నిర్మింపబడినది. నిత్య పూజలు జరుగును. శ్రీరామనవమి ఉత్సవములు జరుగును. ఆ ప్రాంతపు ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 37. శ్రీ త్యాగరాయ మందిరము

నెల్లూరు నగరమునకు దక్షిణముగావున్న వేదాయపాళెంలో ఈ దేవస్థానం వెలసివున్నది. ఇది యిటీవల కాలములో నిర్మింపబడినది. శ్రీ పండితారాధ్యుల సాంబమూర్తి అవిరామకృషి ఫలితముగా ఈ దేవస్థానము వెలసినది. నిత్య పూజలు జరుగును. త్యాగరాయ ఆరాధనలు జరుగును.

## 38. శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరములో గాంధీనగర్‌లో వెలసియున్నది. ఇది షుమారు 40 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. ఈ దేవాలయం ఆవరణములోనే నవగ్రహ మందిరము, ఈశ్వరాలయము అందులోనే విఘ్నే శ్వరుని విగ్రహము వున్నది. ఇచ్చట నిత్యపూజలు జరుగును. ఒక బ్రాహ్మణ వంశమువారు ఈ దేవస్థానము నిర్మించి వంశ పారంపర్యంగా పూజారులుగా వ్యవహరిస్తున్నారు. ఉదయము, సాయంకాలములలో భక్తులు ఈ దేవాలయాన్ని సందర్శిస్తుంటారు.

## 39. శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరములో శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి పురమందిరము (టౌన్‌హాలు) ముఖద్వారమున వెలసియున్నది. నిత్యపూజలు, జరుగును. వినాయకచవితికి ప్రత్యేక పూజలు జరుగును. భక్తులు ఎక్కువగా శ్రీ స్వామిని దర్శిస్తుంటారు. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (జూనియర్) ఈ దేవస్థానము నిర్మించారు.

## 40. శ్రీ హనుమాన్ మందిరము

ఈ దేవస్థానము నెల్లూరు నగరం బొందిలివీధిలో వెలసివున్నది. ఆ ప్రాంతములోని బొందిలి కులస్తులకు సంబంధించిన దేవస్థానమిది. ఇచ్చట నిత్య పూజలు జరుగును.

## 41. శ్రీ కామాక్షిదేవి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు దక్షిణము వైపునవున్న వేదాయ పాళెంలో శ్రీ అయ్యప్పస్వామి గుడికి కొంతదూరంలో వెలసియున్నది. ఇచ్చట నిత్యపూజలు జరుగును, ఆ ప్రాంతపు ప్రజలు శ్రీ అమ్మవారిని పూజించెదరు.

## 42. శ్రీ వేదగిరి లక్ష్మీనృసింహస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు పడమటగా పది కిలోమీటర్ల దూరమున, పెన్నా నది దక్షిణ తీరమున నరసింహులకొండమీద ఈ దేవస్థానము వెలసియున్నది. వాడుకభాషలో దీనిని నరసింహులుకొండ అని అంటారు. ఇది చాలా ప్రసిద్ధి చెందిన దేవస్థానము తీర్థ యాత్రా క్షేత్రములలో ఇది ఒకటిగా పేర్కొనబడినది. షుమారు 500 సంవత్సరముల క్రితము ఈ దేవస్థానము నిర్మింపబడినదని

ఒకప్పుడు సప్తమహర్షులు శ్రీ స్వామివారి ప్రీత్యర్థంగా ఈ కొండమీద యజ్ఞము చేసినారు. అప్పుడు శ్రీ స్వామివారు గృహాంతర్గతభాగమున వైశాఖ శుద్ధ చతుర్దశి, స్వాతి నక్షత్రమున సాయం సమయమున కశ్యప మహర్షికి దర్శన మిచ్చెను. శ్రీ స్వామి దర్శన భాగ్యమును పొందిన కశ్యప మహర్షి, స్వామిని దర్శించిన ప్రదేశమున శ్రీ స్వామివారికి ప్రతిష్టగావించాడు. సప్తమహర్షులు యాగముచేసిన స్థలమందు మహర్షి తీర్థములుగా ఏడు కోనేళ్ళు నేటికిని అచ్చట వెలసియున్నవి ఈ ఏడు కోనేళ్ళు యజ్ఞమునకు ఉపయోగించిన ఏడు అగ్ని గుండములు. యాగ ప్రారంభమున సప్తమహర్షులు శ్రీ మన్నారాయణుని ప్రీత్యర్థమై అచ్చట శ్రీ గోవిందరాజస్వామివారిని ప్రతిష్ఠగావించారు. శ్రీగోవింద రాజస్వామివారు ఈనాటికీ ఆ ఏడు కోనేటి తీర్థముల ఒడ్డున వెలసియున్నారు. మహాభారత యుద్ధానంతరము శ్రీ కృష్ణార్జునలచే తరుమబడిన అశ్వద్ధామ ఈ కొండ గుహలలో తలదాచుకున్నట్లు ప్రతీతి.

1500 సంవత్సరాల క్రితము పల్లవరాజులచే సింహాకారముగా ఈ కొండలో ఒక గుహ మలచబడినది ఆ తర్వాత కాలములో ఆ గుహనే శ్రీ స్వామి వారి గర్భాలయముగా నిర్మించబడినది. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నృసింహ క్షేత్రములలోకెల్ల ఈ దేవస్థానమున వెలసియున్న శ్రీ నృసింహస్వామి శిలా మూర్తిలో జీవకళ ఉట్టిపడుచున్నది. ఈ దేవాలయ ప్రాంగణములో శ్రీ ఆరంభ గణపతివారి ఆలయము, శ్రీ వేదగిరి మహాద్వారము, శ్రీ సప్తతల రాజగోపురము, శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయము, శ్రీ గురుడాళ్వార్ ఆలయము, శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయము, ధ్వజస్తంభ బలిపీఠములు వున్నవి. కొంతకాలము క్రితము వీటి జీర్ణోధరణ జరిగినది. ఈ సందర్భముగా పొట్టేపాళెం వాస్తవ్యులు శ్రీ పొన్నాల రామసుబ్బారెడ్డి అన్నదాన సత్రం నిర్మించారు. బ్రహ్మోత్సవాలలో ప్రతి సంవత్సరము అన్నదానము జరుపుచున్నారు.

ఈ దేవాలయ బ్రహ్మోత్సవాలు వైశాఖ శుద్ధ దశమి మొదలు, వైశాఖ బహుళ చవితి వరకు జరుగును. హనుమంతసేవ, బంగారు గరుడసేవ, కళ్యాణోత్సవము, రథోత్సవము మిక్కిలి వైభవముగా జరుగును. ఇవిగాక నిర్ణీతకాల పండుగలలోను ఉత్సవములు జరుగును. బ్రహ్మోత్సవములకు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి, నెల్లూరు నగరము నుంచి భక్తులు విరివిగా వచ్చెదరు. హరిజనులు గిరిజనులుగూడా ఎక్కువ సంఖ్యలో ఈ ఉత్సవాలలో పాల్గొనటం విశేషం.

ప్రతి సంవత్సరము శ్రావణ మాసమున శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారికి లక్ష కుంకుమార్చన జరుగును. అదే విధముగా ప్రతి సంవత్సరము భక్తజనముచే లక్ష తులసీదళార్చన జరుగును.

ఈ దేవస్థానమునకు అర్చకులు వంశపారంపర్య హక్కు కలిగిన వైఖానసులు. ఎత్తైన కొండమీద వెలసియున్న ఈ పుణ్యక్షేత్రము ప్రకృతి దృశ్యాలతో ఆవరించుకొని చాలా రమణీయంగా వుంటుంది. ఉత్తర దిక్కున పినాకినీ (పెన్న) నది ప్రవహిస్తూ వున్నది. ఉత్తర, పడమర దిక్కులలో పచ్చిక పొలాలు, ముచ్చటైన అడవులు, పల్లపు ప్రాంతాలు సుందరంగా కనిపిస్తాయి, కొండమీదనుంచి తూర్పుదిక్కునకు చూచినట్లయితే నెల్లూరు నగరం కనిపిస్తుంది. రాత్రిపూట విద్యుత్‌దీపాలతో నెల్లూరు నగరం కనిపించే తీరు శోభయమానంగా వుంటుంది

# 43. శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 22 కిలోమీటర్ల దూరమున, తాలూకా కేంద్రమైన కోవూరునకు 23 కిలోమీటర్ల దూరమునవున్న జన్నవాడ గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది కనుచూపు కరుణచే భక్తుల కోర్కెలను యీడేర్చు తల్లి శ్రీ కామాక్షి అమ్మవారు. మనదేశంలో పలుచోట్ల కొలువైయుండి భక్తులచే కొలువబడుచున్నది. అట్టి ముఖ్యమైన పుణ్యక్షేత్రములలో నెల్లూరు జిల్లాలో జన్నవాడ గ్రామమున వెలసియున్న కామాక్షితాయి ఆలయము ప్రసిద్ధమైనది. ఈ గ్రామమును "జొన్నవాడ" అనిగూడా పిలిచెదరు. అమ్మవారిని "జొన్నవాడ కామాక్షితాయి" అని ప్రసిద్ధిగా స్మరింతురు. జొన్నవాడ గ్రామము పెన్నానదిని అనుకొని ఉత్తరపు ఒడ్డున వున్నది.

శ్రీ అమ్మవారిని గురించి తెలుసుకొనేముందుగా పెన్నానదిని గురించి తెలిసి కొనుట అవసరము. బ్రహ్మాండ, వాయు, కూర్మ, భారతాది పురాణములలో వర్ణించిన "సుప్రయాగ" నదికి కాలక్రమేణా "పినాకిని" "పెన్న" అని పేరు కలిగినది శివుని జటయందు ఉద్భవించి శివధనస్సువలె రూపొంది ప్రవహించుట చేత ఈ నదికి "పినాకిని" అనిపేరు వచ్చినది. ఈ నదియందు జమదగ్ని, నంది, సప్తర్షి తీర్థము, కశ్యప తీర్థము, కేశవ, బ్రహ్మ, ఋషీ మొదలగు తీర్థములు గలవు సూర్యుడు మకరరాశిని ప్రవేశించినపుడు "గంగ" పినాకిని యందు ఐదు దినములు నివసించును ఆ కాలములో పినాకినిలో స్నానము చేసినవారికి గంగా స్నానము చేసినంత ఫలితము కలుగుతుంది. మాఘ మాసములో ఒకసారి పినాకినిలో స్నానము చేసిన సర్వపాపములు తొలగి పుణ్యలోక ప్రాప్తి కలుగును జొన్నవాడలో దేవస్థానము సన్నిధిని వున్న పినాకిని నది రేవునకు కశ్యప తీర్థమని ప్రఖ్యాతి గలదు కురుక్షేత్ర యుద్ధానంతరము శ్రీ కృష్ణుడు శపించ టంతో కుష్ఠురోగియైన అశ్వద్ధామ, ఆ దుర్భర వ్యాధి నివారణకు కవిబ్రహ్మ సలహాననుసరించి సదరు కశ్యపతీర్థమున స్నానమొనరించి స్వస్థత చెందినాడు.

జొన్నవాడ పుణ్యక్షేత్రము తొట్టదొలుత "రజితగిరి" అను పేరున ప్రఖ్యాతి చెందియుండినది. దుర్వాసుని శాపమువలన పత్నీ వియోగము పొందిన శివుడు కొంతకాలము భూలోకములో నివశింప నిర్ణయించుకొన్నాడు భూలోక ములో, వెండి కొండతో సరితూగ గలిగిన జొన్నవాడ నివాసయోగ్యమైనదిగా భావించి కైలాసగిరిపతి అచ్చట వెలిశాడు అందున ఆ ప్రదేశమునకు అప్పుడు "రజితగిరి" అనిపేరు వచ్చినది.

త్రేతాయుగమున కశ్యప మహాముని యజ్ఞము చేయతలపెట్టి ఒకనాడు భూలోకమున కేతెంచి వేదాద్రిని, పినాకినిని దర్శించాడు. అదియే పరమేశ్వరుడు వెలసియున్న "రజితగిరి". ఆ పవిత్ర స్థలములో యజ్ఞము చేయ నిశ్చయించుకున్నాడు. పరమేశ్వరుని ఆజ్ఞ మేరకు వేదాద్రికి పినాకినికి ఉత్తరమున వున్న ప్రదేశాన్ని యజ్ఞవాటికగా ఏర్పరచుకొని అందు గార్హ సత్యము అను అగ్నిని నిర్మించుకున్నాడు దానికి తూర్పుగా పినాకినికి దక్షిణమున ఆహవనీయమను అగ్నిని ఏర్పరచుకున్నాడు. వేదాద్రియందు దక్షణాగ్ని నెలకొల్పుకున్నాడు. ఈ మూడు అగ్నులు త్రేతాగ్నులనబడును. దక్షణాగ్నికి అన్వాహర్యవదనమని పేరు. ఋషిగణ దేవతా సమూహము తోడ్పాటుతో, కశ్యపమహర్షి ఇచ్చట నిర్విఘ్నముగ యజ్ఞము గావించాడు యజ్ఞవాటిక యగుటచే ఈ ప్రదేశము ఆనాటి నుంచి "జన్నవాడ" పేరున ప్రసిద్ధికెక్కినది.

మూడు విధములైన అగ్నిగుండములలో గార్హపత్యాగ్ని కుండమునుండి అఖండమైన తేజస్సు బయలువెడలి దశదిశలా వ్యాపించినది ఆ తేజస్సు వెంబడి ఆ అగ్నిగుండము నుండి ఈశ్వరుడు 'మల్లికార్జునుడు' అను పేర ఆవిర్భవించి జన్నవాడలో వెలిశాడు.

ఈశ్వరుని వెతుక్కుంటూ పార్వతిగూడా జన్నవాడ చేరినది. తన కొరకు పార్వతి జన్నవాడ రావటము తెలుసుకొని ఈశ్వరుడు స్వయముగా పార్వతి వద్దకు వచ్చి యజ్ఞవాటికయైన జన్నవాడను వదిలివచ్చుటకు మనసు అంగీకరించకున్నది కావున తన కొరకు అక్కడే వుండి "కామాక్షి" అను పేర ప్రసిద్ధిగాంచి భక్తులను కాపాడుచుండమని ఈశ్వరుడు పార్వతిని కోరినాడు ఈశ్వరుని కోరిక మేరకు పార్వతి ఆనాటినుండి జన్నవాడలో "కామాక్షితాయి" పేరున వెలసింది భక్తుల కోరికలను ఈడేరుస్తూ జన్నవాడలో పినాకినీ నదీ ఉత్తరపు ఒడ్డున నిలచియున్నది ఈ దేవస్థానమునకు శ్రీ భ్రమరాంబాసమేత మల్లికార్జున దేవాలయమని పేరుగలదు శ్రీ మల్లికార్జున కామాక్షితాయి దేవస్థానమన్న పేరుగూడా కలదు

శ్రీ శంకరులు కామాక్షితాయి సన్నిధిలో రాజరాజేశ్వరి యంత్రమును, శ్రీ చక్రమును ప్రతిష్ఠించి కామాక్షితాయిని సౌమ్యమూర్తిగాను, ప్రసన్నురాలుగాను చేసినారు 1969లో శ్రీ కంచికామకోటి పీఠాధిపతులు శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాములవారు జన్నవాడలో మహా కుంభాభిషేకోత్సవము జరిపి శ్రీచక్ర ప్రతిష్ఠాపన చేశారు. శ్రీ కామాక్షితాయి సర్వశక్తి సంపన్నురాలు. దుర్వాస మహాముని క్రోధమును అణచిన యశస్వి. ఆదిశంకరులచేత, ఇంద్రుని చేత పూజలందుకున్న మహా మాయ.

పదమూడవ శతాబ్దమున కవిబ్రహ్మ తిక్కన జన్నవాడ పుణ్యక్షేత్రమున యజ్ఞమొనరించి భారత రచన సాగించారు. సోమ యజము చేసిన ఘనతచేత ఆయన తిక్కన సోమయాజి అని ప్రఖ్యాతి గడించారు

శ్రీ కామాక్షితాయి బ్రహ్మోత్సవములు ప్రతి సంవత్సరము వైశాఖ మాసములో వైభవోపేతముగా జరుగును. బ్రహ్మోత్సవములలో రావణ సేవ, నందిసేవ, రథోత్సవము, కళ్యాణోత్సవము, తెప్పోత్సవము కన్నుల పండువుగా జరుగును బ్రహ్మోత్సవములు జరుగు కాలములో సాంస్కృతిక కార్యక్రమములు జరుగును. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునుండేగాక, తమిళనాడు మొదలైన రాష్ట్రముల నుండి గూడా భక్తులు సదరు ఉత్సవములలో విరివిగా పాల్గొందురు.

ప్రతి శుక్రవారము ప్రత్యేక పూజలు జరుగును శుక్రవారము రోజు భక్తులు ఎక్కువ సంఖ్యలో అమ్మవారిని దర్శించి పూజలు సల్పెదరు. సంతానములేనివారు మండల కాలము (40 రోజులు) దీక్షబూని, కశ్యప తీర్థముగా పేరు గాంచిన జొన్నవాడ పెన్నానది రేవులో ప్రతిరోజూ ఉదయము, సాయకాలము స్నానము చేసి దేవాలయ ప్రాంగణములో సాష్టాంగపడి మ్రొక్కి కామాక్షితాయి కటాక్షముతో సంతానము పొందుతున్నారు సంతానము కొరకు దీక్షబూనిన భక్తులకు కామాక్షితాయి కలలో కనుపించి ఏదో ఒక పండునిచ్చును ఆ పండు పొందిన స్త్రీలకు సంతానప్రాప్తి కలుగును ఈ విధముగా దీక్షనాచరించి దీర్ఘ రోగ నివారణ, గ్రహ బాధల నివృత్తి పొందుతున్నారు.

యాత్రీకుల సౌకర్యార్థము 1977లో తిరుమల తిరుపతి దేవస్థానమువారు జన్నవాడలో ఒక ధర్మ సత్రము నిర్మించినారు. శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి (బుచ్చిరెడ్డిపాళెం) మరొక ధర్మసత్రము నిర్మించినారు.

## 44. శ్రీ వరదరాజస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము జొన్నవాడ గ్రామమున వెలసియున్నది ఇది షుమారు 400 సంవత్సరముల క్రితము నిర్మించబడినది. చైత్ర శుద్ధ ఏకాదశి నుంచి 5 రోజులు బ్రహ్మోత్సవములు జరుగును గ్రామ ప్రజలు ఈ ఉత్సవములో పాల్గొందురు.

## 45. శ్రీ తారకేశ్వరస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము జొన్నవాడ గ్రామమున వెలసియున్నది శ్రీ మల్లికార్జున కామాక్షితాయి దేవాలయ ప్రాంగణములో ఈ దేవస్థానము నిర్మింపబడినది. ఇది షుమారు 400 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. భాద్రపద మాసములో ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు

## 46. శ్రీ గండ కత్తిరస్వామి గుడి

ఈ దేవస్థానము జొన్నవాడలో వెలసియున్నది. క్రీ॥ శ॥ 1150లో పశ్చిమ చాళుక్య బజజన ప్రభువు కోశాధికారిగావున్న బండారు బసవేశ్వరుడు వీరశైవమతమును స్థాపించాడు ఆంధ్రదేశంలో అప్పటి పండిత త్రయమైన మల్లికార్జున శ్రీపతి, శివ వెంకమలవలన శైవ మతము పుంజుకొనిన ఆ పిదప మైలారు వీరభటులకు జన్నవాడ రంగస్థలమైనది దీనికి గురుతుగా గండ కత్తిర స్వామి గుడి నిర్మింపబడినది.

## 47. శ్రీ కోదండరామస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు పదికిలోమీటర్ల దూరములో పడమటి వైపున కొండ్లపూడి గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు నూరు సంవత్సరముల క్రితము నిర్మించబడినది బ్రహ్మోత్సవములు వైశాఖ మాసములో జరుగును. నిర్ణీతకాల పండుగలకు ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో ఆ గ్రామ ప్రజలు, చుట్టుప్రక్క గ్రామ ప్రజలు పాల్గొంటారు. ఈ దేవస్థానమునకు కార్యనిర్వహణాధికారి గలడు.

## 48. శ్రీ అమృతేశ్వర మరియు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానములు

ఈ దేవస్థానములు నెల్లూరు నగరమునకు తూర్పు దిక్కున 12 కిలోమీటర్ల దూరములో పేడూరు గ్రామమున వెలసియున్నవి. షుమారు రెండు వందల సంవత్సరముల క్రితము నిర్మింపబడినవి. బ్రహ్మోత్సవములు ప్రతి సంవత్సరము వైశాఖ మాసములో జరుగును. నిర్ణీతకాల పండుగ దినములలోను ఉత్సవములు జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొనెదరు. ఈ దేవాలయమునకు మేనేజింగ్ ధర్మకర్త గలరు.

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు పది కిలోమీటర్ల దూరములో తూర్పువైపుగా వున్న చింతోపు గ్రామములో వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రితము ఈ దేవస్థానము నిర్మించబడినది. ప్రతి సంవత్సరము వైశాఖ మాసమునందు బ్రహ్మోత్సవములు జరుగును. నిర్ణీతకాల పండుగలలో గూడా ఉత్సవముములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొనెదరు. ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్త కలరు.

## 50. శ్రీ మహాలక్ష్మమ్మ దేవస్థానము

నెల్లూరు నగరమునకు పది కిలోమీటర్ల దూరములో పడమటి వైపుగా వున్న కొండ్లపూడి గ్రామములో ఈ దేవస్థానము వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రితము ఈ దేవస్థానము నిర్మించబడినది బ్రహ్మోత్సవములు, పండుగదినములలో ఉత్సవములు జరుపబడును గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 51. శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 12 కిలోమీటర్ల దూరమున తూర్పుదిక్కునఉన్న పేడూరు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. వినాయకచవితిరోజు ఉత్సవము జరుగును, గ్రామ ప్రజలు పాల్గొనెదరు.

## 52. శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు తూర్పు దిక్కున 16 కి. మీ. దూరమునవున్న ఇందుకూరు పేట గ్రామమున వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రితం ఈ దేవాలయము నిర్మించిబడినది. ప్రతి సంవత్సరము మాఘ మాసములో బ్రహ్మోత్సవములు జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు ఈ దేవస్థానమునకు కార్యనిర్వహణాధికారి గలరు.

## 53. శ్రీ వీరభద్రస్వామివారి దేవస్థానం

నెల్లూరు నగరమునకు తూర్పుదిక్కున 16 కి.మీ. దూరములోవున్న ఇందుకూరు పేట గ్రామములో ఈ దేవస్థానము వెలసియున్నది. షుమారు 150

సంవత్సరముల క్రితము ఈ దేవస్థానము నిర్మించబడినదని ప్రతీతి బ్రహ్మోత్సవములు, నిర్ణీత కాల పండుగల ఉత్సవములు ప్రతి మూడు సంవత్సరముల కొకసారి జరుగును. ఈ దేవస్థానమునకు కార్యనిర్వహణాధికారి గలరు.

## 54. శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా ఇందుకూరుపేట గ్రామములో వెలసియున్నది. ప్రతి సంవత్సరము ఉత్సవాలు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 55. శ్రీ మహాలక్ష్మమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము ఇందుకూరుపేట మజరా పాములవారిపాళెంలో వెలసియున్నది. ప్రతి సంవత్సరము పూజలు జరుగును. ప్రతి శుక్రవారము స్త్రీలు శ్రీ అమ్మవారిని దర్శించి పూజలు సల్పుతారు.

## 56. శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా ఇందుకూరుపేట గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడిందని ప్రతీతి. ప్రతి సంవత్సరము ఫాల్గుణ మాసములో బ్రహ్మోత్సవములు జరుగును. ఈ ఉత్సవములో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 57. శ్రీ కృష్ణ మందిరము

ఈ దేవస్థానము ఇందుకూరుపేటలో వెలసివున్నది. ఇది 1987లో నిర్మింపబడినది. కెంతం నారాయణరావు, కెంతం పురుషోత్తంగారలు ఈ దేవస్థానము వారి ఇంటి ఆవరణములో నిర్మించినారు. జయపూరు నుండి రెండు అడుగుల పాలరాతి కృష్ణ విగ్రహమును తెప్పించి శ్రీ హరి విత్తుర విశ్వనాధ శ్రౌతిగారిచే ప్రతిష్టింపజేసినారు కృష్ణజయంతికి ప్రతిష్ఠాపన వార్షికోత్సవము జరిపెదరు నిత్యపూజలు జరుగును. గ్రామ ఊరేగింపు జరుగును. గ్రామ ప్రజలు నిత్యపూజల్లో పాల్గొందురు. ఫ్యామిలీ ట్రస్టు ఏర్పాటు చేసినారు.

## 58. శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామివారి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 24 కి మీ దూరములో తూర్పున ఉన్న మైపాడు గ్రామములో ఈ దేవస్థానము వెలసియున్నది ఈ గ్రామము బంగాళాఖాతము సముద్రతీరమునయున్నది ఈ సముద్రతీరమున విహారయాత్రకు జనము వచ్చి పోవుచుందురు. సముద్ర స్నానములుగూడా చేయుదురు తిరుగు ప్రయాణములో భక్తులు ఈ దేవస్థానమును దర్శించుకొని పోవుచుందురు. షుమారు 200 సంవత్సరముల క్రితము ఈ దేవస్థానము నిర్మింపబడినది. బ్రహ్మోత్సవములు ప్రతి సంవత్సరము చైత్ర మాసములో జరుగును

## 59. శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి, కోదండరామస్వామి దేవాలయము

ఈ దేవస్థానము గూడా మైపాడు గ్రామమున వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రితం నిర్మించబడినది ప్రతి సంవత్సరము ఉత్సవములు జరుపుదురు గ్రామ ప్రజలు ఈఉత్సవములలో పాల్గొందురు.

## 60. శ్రీ చెన్న కేశవస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 16 కిలోమీటర్ల దూరమున తూర్పు దిక్కున లేబూరు గ్రామమున వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రిందట ఈ దేవస్థానము నిర్మించబడినది ప్రతి సంవత్సరము బ్రహ్మోత్సవములు, నిర్ణీతకాల పండుగ ఉత్సవములు జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు ఈ దేవస్థానమునకు మేనేజింగ్ ధర్మకర్త గలరు.

## 61. శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా లేబూరు గ్రామమున వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రిందట ఈ దేవస్థానము నిర్మింపబడినది. బ్రహ్మోత్సవ ములు, నిర్ణీతకాల పండుగ ఉత్సవములు జరుగును. గ్రామప్రజలు ఉత్సవములలో పాల్గొందురు ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్త కలరు.

## 62. శ్రీ వాలేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా లేబూరు గ్రామమున వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రిందట ఈ దేవాలయము నిర్మించిబడినది బ్రహ్మోత్స

వములు, నిర్ణీతకాల పండుగ ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్స వములలో పాల్గొందురు.

## 63. శ్రీ రామేశ్వరస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 16 కిలోమీటర్ల దూరమున తూర్పుదిక్కున వున్న పల్లిపాడు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రితం నిర్మించబడినది. ప్రతి సంవత్సరము మాఘ మాసములో బ్రహ్మోత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొనెదరు. ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్త గలరు.

## 64. శ్రీ వెంకయ్యస్వామి దేవస్థానము

భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి దేవస్థానము నెల్లూరు నగరమునకు 15 కి. మీ. దూరమునవున్న గొలగమూడి గ్రామములో వెలసియున్నది. ఇటీవల కాలమువరకు శ్రీ స్వామి జీవించివుండి గొలగమూడిలో స్వర్గస్తులైనారు, వారు స్వర్గస్తులైన తర్వాత వారు నివసించిన స్థలము ఒక పుణ్యక్షేత్రంగా వెలుగొందుతూ వుంది. ప్రతి శనివారము భక్తులు పలు ప్రాంతాలనుంచి ఈ క్షేత్రాన్ని దర్శిస్తుం టారు. శనివారం రాత్రి పల్లకిసేవ జరుగుతుంది.

ఇచ్చట ప్రతిరోజూ వేకువన 3-30 గంటలకు అభిషేకముతో పూజలు ప్రారంభమై రాత్రి 10-30 గంటలకు హారతి, తీర్థప్రసాద వినియోగములతో ముగింపు జరుగుతుంది.

"అన్ని జీవులలో వెంకయ్య వున్నాడని వ్రాసుకో"- "మీరు నన్ను వదలినా నేను మిమ్మల్ని వదలను"- "అందరినీ సమానంగా చూచుకుంటే భగవంతుడు కనిపిస్తాడు"- "మీరు నన్ను చూస్తుంటే నేను మిమ్మల్ని చూస్తుంటానయ్యా" "కూతుర్ని, కోడల్ని సమానంగా చూచుకుంటే భగవంతుడు కనిపిస్తాడు" ఇవి వెంకయ్యస్వామి చెప్పిన కొన్ని సూక్తులు.

## 65. శ్రీరామ మందిరము

నెల్లూరు నగరమునకు 15 కిలోమీటర్ల దూరమున తూర్పుదిక్కునఉన్న మామిడిపూడి గ్రామమున ఈ దేవస్థానము వెలసివున్నది. ఇది షుమారు

వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము చైత్ర శుద్ధ నవమి రోజున ఉత్సవములు జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు. ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్త గలరు.

## 66. శ్రీ వరదరాజస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు తూర్పుదిక్కున 25 కిలోమీటర్ల దూరములోవున్న నేలటూరు గ్రామములో వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మించబడినది. శ్రీ స్వామివారి విగ్రహము సజీవంగా దర్శనమిస్తుంది. ప్రతి సంవత్సరము ఫాల్గుణ శుద్ధ పంచమినుంచి పూర్ణిమ వరకు పదకొండు రోజులు బ్రహ్మోత్సవములు జరుగును. అంకురార్పణ, హనుమంత సేవ, గరుడసేవ, వసంతోత్సవము, ఏకాంతసేవలు ఈ ఉత్సవములలో విశేషములు. వెండి చెంబులు, చేతులు, కాళ్ళు, గొడుగులు, వస్త్రములు శ్రీ స్వామివారికి భక్తులు సమర్పించుకుంటారు. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొనెదరు. ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్త గలరు.

## 67. శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 25 కిలోమీటర్ల దూరమున తూర్పుదిక్కునవున్న కృష్ణాపట్నం గ్రామమున వెలసియున్నది కృష్ణాపట్నము గ్రామము బంగాళాఖాతము సముద్రపు ఒడ్డున వున్నది. ఒకనాడు ఇది శ్రీకృష్ణ దేవరాయులు పాలనలో వుండినది. అందువలన ఈ గ్రామమునకు కృష్ణాపట్నమని పేరు వచ్చినది. 13వ శతాబ్దములో ఇచ్చట ఓడరేవు వుండినది. వివిధ దేశాల వర్తకులు షుమారు 500 మంది కృష్ణాపట్నం గ్రామములో బసచేసి వుండేవారు. ఎగుమతి వ్యాపారము విరివిగా జరుగుతూ వుండేది ఒక చిన్నసైజు ఓడరేవును ఇచ్చట నిర్మించాలని ప్రభుత్వము ప్రయత్నిస్తూవుంది.

పై దేవస్థానము షుమారు వెయ్యి సంవత్సరముల క్రితము నిర్మింపబడినదని ప్రతీతి జనమేజయునిచే నిర్మింపబడినది. క్రీ॥ శ॥ 1215వ సం॥లో మనుమసిద్ధి మహారాజు దీనిని పునర్మించారు. కవిబ్రహ్మ తిక్కన్న సోమయాజులు ఇచ్చట యజ్ఞముచేసి హరిహరాదుల కండ్రిగయను పేరున శ్రీ స్వామివారికి 453 యకరముల భూమిని వ్రాసి యిచ్చారు. ప్రతి సంవత్సరము మాఘ మాసములో బ్రహ్మోత్సవములు జరుగును. ఉగాది, గోకులాష్టమి, శ్రీరామనవమి పండుగ

లలో ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు. ఈ దేవాలయమునకు మేనేజింగు ధర్మకర్త గలరు.

## 68. శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా కృష్ణాపట్నం గ్రామములో వెలసివున్నది. ఇది షుమారు వెయ్యి సంవత్సరముల క్రిందట చోళరాజులచే నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము మాఘ మాసములో బ్రహ్మోత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు. మహాశివరాత్రి, ముక్కోటి పండుగలలో భక్తులు సముద్ర స్నానముచేసి శ్రీవారికి పూజలు సల్పి, ఉపవాసము, జాగరణ పాటించెదరు.

ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్త గలరు. దేవస్థాన ప్రాంగణంలో ఒక రాతి మండపమున్నది. దీనిపై సుందరంగావున్న శిల్పచాతుర్యము వర్ణనాతీతము. ఈ మండపాన్ని దేవతలు నిర్మించారని. అందువల్లనే అంత అందంగా వున్నది అంటారు.

## 69. శ్రీ మొలక పోలేరమ్మ దేవస్థానము

ఈ దేవస్థానముకూడా కృష్ణాపట్నం గ్రామమున వెలసియున్నది. షుమారు 250 సంవత్సరముల క్రితము శ్రీ మొలక పోలేరమ్మ విగ్రహ రూపములో కమతం చిన్నయ్య ఇంటిలోని వడ్ల రాశిలో కనిపించింది. ఆ తర్వాత శ్రీ అమ్మవారు ఒక మనిషిని అవేశించి తన ప్రతిమను కోడికూత వినిపించని దూరమున ప్రతిష్ఠించమని చెప్పినది. ఆమె ఆదేశానుసారం ఆ విగ్రహాన్ని కృష్ణాపట్నం గ్రామానికి అరమైలు దూరమున ప్రతిష్ఠించి దేవాలయము నిర్మించారు జ్యేష్ఠ మాసములో ఏడు రోజులు జాతర జరుగును. గ్రామ ప్రజలు ఈ జాతరలో పాల్గొంటారు.

## 70. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము కృష్ణాపట్నం గ్రామమున వెలసియున్నది, షుమారు 200 సంవత్సరముల క్రితము యిది నిర్మింపబడినది. శ్రీరామనవమిరోజు ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 71. శ్రీ కైలాసనాథస్వామివారి దేవస్థానము

నెల్లూరు నగరమునకుతూర్పు దిక్కున 16 కిలోమీటర్ల దూరమునవున్న బ్రహ్మదేవం గ్రామములో ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది షుమారు 225 సంవత్సరముల క్రితము నిర్మించబడినది ప్రతి సంవత్సరము మాఘ మాసములో బ్రహ్మోత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు. ఈ దేవాలయమునకు మేనేజింగు ధర్మకర్త గలరు.

## 72. శ్రీ ఖరేశ్వరస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు దక్షిణముగా 19 కిలోమీటర్ల దూరమునవున్న తోటపల్లిగూడూరు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రితం నిర్మించబడినది ప్రతి సంవత్సరము మాఘ మాసంలో బ్రహ్మోత్సవములు జరుగును. శైవాగమము ననుసరించి పూజలు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు. ఈ దేవస్థానమునకు మేనేజింగు ధర్మకర్త గలరు

## 73. శ్రీ కైలాసనాధేశ్వరస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా తాళ్ళపూడి గ్రామమున వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రితం ఈ దేవస్థానము నిర్మింపబడినది. గర్భగుడిలో శివలింగము, పార్వతీదేవి విగ్రహము కలదు. ప్రతి సంవత్సరము ఫాల్గుణ బహుళ దశమి నుంచి పది రోజులు బ్రహ్మోత్సవములు జరుగును పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవము వైభవముగా జరుగును. గ్రామ ప్రజలు ఉత్సవములలో పాల్గొందురు.

## 74. శ్రీ ఆదిలక్ష్మమ్మ దేవస్థానము

ఈ దేవస్థానం నెల్లూరు నగరమునకు పడమరగా 19 కిలోమీటర్ల దూరమున వున్న కురిచర్లపాడు గ్రామమున వెలసియున్నది ఆదిలక్ష్మమ్మ అనే పేరుగల ఆమె ఈ గ్రామమున తన భర్తతో జీవసమాధి చేసినది. అప్పటినుంచి గామస్తులు ఆదిలక్ష్మమ్మను దేవతగా పూజిస్తున్నారు. ప్రతి సంవత్సరము మాఘ బహుళ సప్తమి నుంచి దశమి వరకు నాలుగు రోజులు ఇచ్చట ఉత్సవములు

గ్రామ ప్రజలు పొంగళ్ళుపెట్టి శ్రీ అమ్మవారికి నైవేద్యము అర్పించెదరు. భక్తులు ఉపవాసములుండి జాగరణ చేయుదురు.

## 75. శ్రీ గొల్లమ్మ దేవస్థానము

ఈ దేవస్థానముగూడా కురిచర్లపాడు గ్రామమున వెలసియున్నది. శ్రీ అమ్మ వారు గ్రామదేవతగా పరిగణింపబడుతుంది. ప్రతి సంవత్సరము జనవరి 1వ తేదీ నుండి 14 రోజులు ఇచ్చట గ్రామస్తులు భజనలు చేయుదురు చైత్ర శుద్ధ నవమి నుండి ఏడు రోజులు శ్రీరామనవమి ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఉత్సవములలో పాల్గొందురు

## 76. శ్రీ పోతురాజు గ్రామశక్తి

నెల్లూరు నగరమునకు దక్షిణ దిక్కున 22 కిలోమీటర్లదూరమున వున్న బండేపల్లి గ్రామమున శ్రీ పోతురాజు గ్రామశక్తిగా వెలసియున్నాడు. గ్రామమును ఆనుకొనివున్న చెరువుప్రక్కన శిలారూపమున వెలసివున్న శక్తిరూపము శ్రీ పోతు రాజు. ఒకప్పుడు కొన్ని శక్తిస్వరూపాలు ఇతర గ్రామములలో ప్రవేశించుటకు ఒక బండిమీద బండేపల్లి గ్రామముద్వారా ప్రయాణిస్తుండగా శ్రీ పోతురాజు ఆ బండిని ఈ గ్రామ పొలిమేరలో విరగగొట్టి ఆ శక్తిస్వరూపాలను మటుమాయం చేశాడని, ఆరోజు నుంచి అచ్చట పోతురాజును నిలిపి గ్రామశక్తిగా గ్రామస్తులు పూజిస్తున్నారని ప్రతీతి. ప్రతి సంవత్సరము జ్యేష్ఠ మాసములోగాని ఆషాఢ మాసములోగాని రెండురోజులు పోతురాజు కొలువు జరిపెదరు. ప్రతి శుక్రవారం శ్రీ పోతురాజుకు గ్రామస్తులు ఆరాధన జరిపెదరు పొంగళ్ళుపెట్టి శ్రీ పోతురాజుకు నైవేద్యము పెట్టెదరు.

## 77. శ్రీ కన్నీటమ్మ దేవస్థానము

నెల్లూరు నగరమునకు 20 కిలోమీటర్ల దూరమున తూర్పుదిక్కునఉన్న మొల్లూరు గ్రామమున ఈ దేవస్థానము వెలసివున్నది గర్భగుడిలో అమ్మవారి రాతి విగ్రహము కలదు.

ఈ దేవస్థానమునకు ఒక కథ కలదు. పూర్వము ఈ గ్రామము కరువుకు గురైనది. ప్రజల బాధ వర్ణనాతీతమైనది. ప్రజలు తమ కులదైవాలను ప్రార్థిం చారు. అప్పుడు ఒక ముత్తయిదువ ఆ గ్రామములోని ఒక వృద్ధునికి కలలో

కనిపించి తాను మీ గ్రామమునకు తూర్పుదిక్కున వెలసివున్నానని అక్కడ తనకు దేవాలయము నిర్మించిన మీ బాధలు తొలుగుతాయని చెప్పి అంతర్ధానమైనది. మరుసటి రోజు ఉదయము గ్రామస్తులు తూర్పుదిక్కునకు వెళ్ళి చూడగా వారికి అక్కడ అమ్మవారి రాతి విగ్రహము కనిపించినది. వెంటనే గ్రామస్తులు ఆ అమ్మ వారికి అక్కడ దేవాలయము నిర్మించారు. నిత్యపూజలు జరుప నారంభించారు. కరువు నోటినుంచి అమ్మవారు గ్రామస్తులను కాపాడినది.

ప్రతి సంవత్సరము మార్గశిర మాసములో ఇచ్చట ఉత్సవములు జరుగును. ప్రతి ఆదివారం పూజలు సల్పి అమ్మవారికి నైవేద్యము సమర్పింతురు గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు. భక్తులు సముద్రస్నానముచేసి ఉప వాసముండి, జాగరణ చేయుదురు.

## 78. శ్రీకృష్ణ దేవస్థానము

ఈ దేవస్థానముకూడా మొల్లూరు గ్రామమున వెలసివున్నది. షుమారు 50 సంవత్సరముల క్రితము ఇది నిర్మింపబడినది. పండుగ దినములలో ఉత్సవములు జరుగును. కృష్ణాష్టమిరోజు ప్రత్యేక పూజలు, ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఉత్సవములలో పాల్గొనెదరు.

## 79. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు పడమటి దిక్కున 6 కిలోమీటర్ల దూరమున వెలసియున్నది షుమారు వంద సంవత్సరముల క్రిందట ఈ దేవ స్థానము నిర్మింపబడినది. ఆ గ్రామములోని తిక్కవరపు మరియు బత్తుల వంశస్తులు ఈ దేవస్థానమును నిర్మించినారు. ప్రతి సంవత్సరము బ్రహ్మోత్సవములు జరు గును. శ్రీరామనవమి పండుగరోజున ప్రత్యేకమైన పూజలుచేసి ఉత్సవము జరుపుదురు. ప్రస్తుతము బ్రహ్మోత్సవములు తిక్కవరపు దయాకరరెడ్డి, పల్లంరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, పొన్నాల సుబ్బరామిరెడ్డి, పొన్నాల రామసుబ్బారెడ్డి, పొన్నాల చిన్నపరెడ్డి, కొండ్లపూడి మల్లారెడ్డి సహకారంతో జరుగుతున్నవి. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 80. శ్రీ ఉదయ కాళేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 16 కిలోమీటర్ల దూరమున తాలూకా కేంద్రమైన కోవూరుకు 6 కిలోమీటర్ల దూరమున ఉత్తర దిక్కున

వున్న గండవరం గ్రామమున వెలసియున్నది గండవరం గ్రామము అతి ప్రాచీనమైనది దీనికి గండాపురస్య, గండగోపాలపురము, కులుతుంగ చోళపురము కణ్ణనారాయణపురము, గ్రంధపురమని నామాంతరములున్నట్లు తెలుగు, అరవ శిలాశాసములవలన తెలియుచున్నది. ఈ గ్రామము పల్లవ, చోళ, తెలుగుచోళుల కాలము నాటికే ప్రసిద్ధి చెందియుండినది. ఈ గ్రామమును గండగ మహారాజు అను చోళరాజు నిర్మించటంవలన "గండవరము" అనే పేరు వచ్చిందని ప్రతీతి ఈ పేరుకు మరో విశేషముగూడా వున్నది. మహమ్మదీయులు పాలించే కాలంలో అప్పటి సుల్తాన్ స్వారి చేస్తున్న గుర్రము దారితప్పి దట్టమైన పొదల్లోకి దూరి తిరిగి రాలేకపోయిందని, అప్పుడు గ్రామస్తులు జోక్యం చేసుకొని చాకచక్యంగా ఆ గుర్రాన్ని ఆ పొదలలోంచి బైటకు తీశారని, సుల్తాన్ను గండమునుంచి తప్పించినందున ఆ గ్రామానికి గండవరమని పేరు వచ్చిందని చెప్పుకుంటారు.

శ్రీ ఉదయ కాళేశ్వరస్వామి గర్భగుడిలో లింగాకారమున వెలసివున్నారు. సూర్యోదయమున సూర్యకిరణాలు స్వామిమీద పడుతాయి గర్భగుడి ఎదురున వెండినంది వున్నది ఎత్తైన గాలిగోపురమున్నది. కోనేరు వున్నది. శైవమత దేవతల విగ్రహాలున్నాయి గాలిగోపురముమీద, దేవాలయం గోడలమీద సుందర శిల్ప చాతుర్యం కనిపిస్తుంది. నవగ్రహ మంటపము నాజూకుగా వున్నది. ప్రతి సంవత్సరము మాఘ బహుళ నవమి నుండి ఫాల్గుణ శుద్ధ విదియ వరకు 9 రోజులు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు జరుగును. నందిసేవ చాలా గొప్పగా జరుగును. నిత్యనైవేద్యము, పూజలతో జరుగును. భక్తులుఉపవాసముండి జాగరణ చేయుదురు ఈ ఉత్సవములలో సంగీత కచ్చేరీలు, నాట్య ప్రదర్శనలు ఇంకా ఎన్నో వినోద కార్యక్రమములు ఏర్పాటు చేయుదురు.

శ్రీ స్వామివారి దేవస్థానము నెల్లూరు జిల్లాలో ప్రాచీన శైవక్షేత్రము కీ॥శ॥ 1182 నాటికి ఈ క్షేత్రరాజము ప్రసిద్ధిచెంది అల్లు తిరుకాళ్తి అను పల్లవ మండపాధిపతి వలనను, త్రిభువన చక్రవర్తి బిరుదాంకితులైన శ్రీ కుళోత్తుంగ చోళదేవ మహారాజు వలననూ భూరి భూదానములు పొందినట్లు దేవస్థానము ప్రాంగణములలోవున్న అరవ, తెలుగు శాసనములవలన తెలియుచున్నది.

శివరాత్రి రోజున స్వామి దర్శనార్థము భక్తులు నెల్లూరుజిల్లా నలుమూలల నుండి వచ్చెదరు. ఈ దేవస్థానము దేవాదాయ ధర్మాదాయ శాఖవారి పర్య వేక్షణలో వున్నది.

## 81. శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానముగూడా గండవరము గ్రామములో వెలసియున్నది. షుమారు 700 సంవత్సరముల క్రిందట పరమ వైష్ణవులైన గోనుగుంట అనే ఇంటిపేరు గల బలిజ కులస్తులచే ఇది నిర్మింపబడినది పశ్చర్ల గోత్ర పవిత్రులైన జేని వంశీయులు, పరిపాలకులున్నూ అయిన వోబా నాయినింవారు ఈ దేవస్థానమునకు ప్రాకారము నిర్మించినట్లు, ఈ ప్రాకారములోగల తెలుగు శాసనములవలన తెలియుచున్నది. 1948-49లో ఈ దేవస్థానము పునర్నిర్మింపబడినది.

ప్రతి సంవత్సరము చైత్ర శుద్ధ ద్వాదశి నుంచి బహుళ విదియ వరకు ఆరు రోజులు బ్రహ్మోత్సవములు జరుగును. ఉదయం, సాయంత్రములలో 2 పూటలా దీపారాధనచేసి స్వామికి నైవేద్యము సమర్పింతురు ఈ దేవస్థానము దేవాదాయ ధర్మాదాయ శాఖవారి అధర్వంలో సాగుచున్నది.

## 82 శ్రీ ల నరసింహస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము గూడా గండవరము గ్రామములోనే వెలసివున్నది. ప్రతి సంవత్సరము బ్రహ్మోత్సములు జరుగును. హిందువుల పండుగలలోను ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు

ఈ దేవస్థానము దేవాదాయ ధర్మాదాయశాఖవారి పర్యవేక్షణలో వున్నది.

## 83. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము గండవరము గ్రామములో వెలసివున్నది ఈ దేవస్థానము చోళరాజులచే నిర్మింపబడినది. ఇచ్చట ప్రతి సంవత్సరము చైత్ర శుద్ధ పాడ్యమి నుండి దశమి వరకు పది రోజులు పూజలు, భజనలు చేయుదురు. గ్రామప్రజలు ఈ కార్యక్రమములలో పాల్గొందురు. ఈ దేవస్థానము దేవాదాయ ధర్మాదాయ శాఖవారి పర్యవేక్షణలో వున్నది.

## 84. శ్రీకృష్ణ మందిరము

ఈ దేవస్థానము గండవరం గ్రామములో వెలసివున్నది. ఇది చోళరాజులచే నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము శ్రావణ బహుళ సప్తమి నుంచి బహుళ త్రయోదశి వరకు 7 రోజులు బ్రహ్మోత్సములు జరుగును హిందువుల పండుగ

లలో ప్రత్యేకమైన పూజలు జరుగును. ఈ కార్యక్రమములో గ్రామప్రజలు పాల్గొందురు. ఈ దేవస్థానము దేవాదాయ ధర్మాదాయశాఖవారి పర్యవేక్షణలో వున్నది.

## 85. శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము గండవరం గ్రామములో వెలసివున్నది. ఇదిగూడా చోళ రాజులచే నిర్మింపబడినది. హిందువుల పండుగలకు ముఖ్యముగా శ్రీరామనవమి పండుగ దినమున పూజలు, ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవ ములలో పాల్గొనెదరు ఈ దేనస్థానము దేవాదాయ ధర్మాదాయశాఖవారి పర్య వేక్షణలో వున్నది.

## 86. శ్రీ లక్ష్మీదేవి దేవస్థానము

ఈ దేవస్థానము గండవరం గ్రామములో వెలసియున్నది. ఇదిగూడా చోళరాజులచే నిర్మింపబడినది. హిందువుల పండుగలకు ఉత్సవములు జరుగును. ప్రతి శుక్రవారము అమ్మవారికి పూజలు జరుగును. ఈ ఉత్సవములో గ్రామ ప్రజలు పాల్గొందురు. ఈ దేవస్థానము దేవాదాయ ధర్మాదాయశాఖవారి పర్య వేక్షణలో వున్నది

## 87. శ్రీ కోదండరామస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 15 కిలోమీటర్ల దూరమున తాలూకా కేంద్రమైన కోవూరుకు 13 కిలోమీటర్ల దూరమున పడమర దిక్కున వున్న బుచ్చిరెడ్డిపాలెం గ్రామమున వెలసియున్నది ఈ గ్రామము బుచ్చిరెడ్డి నిర్మించినందున గ్రామానికి బుచ్చిరెడ్డిపాలెం అనేపేరు వచ్చినది. ఈ దేవస్థానము 300 సంవత్సరముల క్రితము ఆ గ్రామములో వుంటున్న "దొడ్ల" వంశస్థులు నిర్మించారు. దొడ్ల రామరెడ్డి ఈ దేవస్థానమును నిర్మించి, శ్రీరాముని విగ్రహము లక్ష్మణ, భరత, సీతాదేవి విగ్రహములను దేవస్థానములో ప్రతిష్ఠింప జేసెను. ధ్వజారోహణ మండపము, వాహనాలశాల, అమ్మవారి కళ్యాణ మండపము, దక్షిణ ద్వారము, లక్ష్మీనరసింహస్వామి ధ్రువబేరము, శ్రీదేవి, భూదేవిలతో కూడుకున్న వరదరాజస్వామి, శ్రీ అండాలమ్మ విగ్రహాలనుకూడా నిర్మింపజేశాడు.

ప్రతి సంవత్సరము చైత్ర శుద్ధ నవమి నుండి బహుళ చవితి వరకు 11 రోజులు బ్రహ్మోత్సవములు వైభవముగా జరుగును. మొదటిరోజు అంకురార్పణతో ఆరంభమై వరుసగా ప్రతిరోజు స్వామి దర్బారుకు రావడము, ధ్వజారోహణ, శేషవాహన ఉత్సవము, నవ కలశారాధన, గరుడోత్సవము, రథోత్సవము, ప్రక్కనేవున్న కోనేరులో తెప్పోత్సవము, పౌర్ణమాసు ఉత్సవము, అలకలతోపు, తీర్ధవాది, పూర్ణాహుతి ఉత్సవములు జరుగును. ఏకాంతసేవతో ఉత్సవములు ముగియును. ఈ ఉత్సవములలో గ్రామప్రజలేగాక చుట్టుప్రక్క గ్రామప్రజలు గూడా విరివిగా పాల్గొందురు.

ఈ దేవస్థానమును దొడ్ల రామిరెడ్డి నిర్మించినప్పటినుంచి ఇప్పటి వరకు "దొడ్ల" వంశస్తులే ధర్మకర్తలుగా నిర్వహిస్తున్నారు.

## 88. శ్రీ బ్రహ్మానందేశ్వరస్వామి దేవస్థానము

ఈ ధేవస్థానముకూడా బుచ్చిరెడ్డిపాళెంలో వెలసియున్నది. ఇది వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము మాఘ మాసంలో బ్రహ్మోత్సవములు జరుగును. ఇవిగాక హిందువుల పండుగలైన వినాయక చవితి, దసరా, ఉగాది, శివరాత్రి, కార్తీక మాసము, ధనుర్మాసములలో ఉత్సవములు జరుగును ఈ ఉత్సవములలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 89. శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము బుచ్చిరెడ్డిపాళెంలో వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము శివరాత్రికి పూజలు ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 90. శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము బుచ్చిరెడ్డిపాలెంలో వెలసియున్నది ఇది షుమారు వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది శ్రీరామనవమి పండుగరోజున ప్రత్యేకముగా పూజలు సల్పి ఉత్సవము చేయుదురు. ఈ ఉత్సవములో గ్రామప్రజలు పాల్గొందురు.

## 91. శ్రీ మహాలక్ష్మమ్మ దేవస్థానము

ఈ దేవస్థానముగూడా బుచ్చిరెడ్డిపాలెంలో వెలసియున్నది. షుమారు వంద సంవత్సరములు క్రితము ఈ దేవస్థానము నిర్మింపబడినది. శుక్రవారము రోజుల లోను, హిందూ పండుగ రోజులలోను ప్రత్యేకముగా పూజలు, ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 92. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానముకూడా బుచ్చిరెడ్డిపాలెంలో వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రిందట ఈ దేవస్థానము నిర్మింపబడినది. శ్రీరామనవమి పండుగ రోజున ప్రత్యేకముగా పూజలు, ఉత్సవములు జరుగును. గ్రామప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 93. శ్రీ కామాక్షీదేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 20 కిలోమీటర్ల దూరమున తాలూకా కేంద్రమైన కోవూరుకు 17 కిలోమీటర్ల దూరమునవున్న రామతీర్థము గ్రామములో వెలసియున్నది ఇది షుమారు 250 సంవత్సరముల క్రితము నిర్మించబడినది శ్రీరామునిచే ప్రతిష్ఠింపబడినదని ప్రతీతి. ఈ దేవస్థానమునకు మరో గాథ విచిత్రముగా యున్నది పూర్వము ఒక భూస్వామిఆవు మేతకై బీటికి పోయి అచ్చట వున్న ఒక పుట్టలో తనపాలు పిండుతూ వుండేదట అందువల్ల ఇంటివద్ద పాలు పిండేదికాదట, అందుమీదట ఆ భూస్వామి పశువుల కాపరిని దండించాడట. దానితో పశువుల కాపరి మాటువేసి కాచి ఆవు ఒక పుట్టమీద పాలు పిండటం చూచాడట. వెంటనే ఒక గడ్డపలుగుతో ఆ పుట్టను త్రవ్వాడట. ఆ పుట్టనుంచి శివలింగము బైటపడినదట ఆ దృశ్యము చూచిన పశువుల కాపరి ఈ విషయము తన యజమానికి చెప్పాడట ఆ భూస్వామి ఆ శివలింగమును ఆ గ్రామములో ప్రతిష్ఠింపజేశాడట

ప్రతి సంవత్సరము జ్యేష్ఠ బహుళ శుద్ధ అమావాస్యరోజు బ్రహ్మోత్సవములు అతివైభవముగా జరుగును. ఇది ప్రసిద్ధి చెందిన దేవస్థానమైనందున ప్రక్క పల్లెలనుంచిగూడా ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు. బంగాళా ఖాతము సముద్రతీరమున ఈ గ్రామమున్నది.

## 94. శ్రీ ప్రసన్న మల్లికార్జునస్వామివారి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 22 కిలోమీటర్ల దూరమున తాలూకా కేంద్రము కోవూరునకు 18 కిలోమీటర్ల దూరమున ఉత్తర దిక్కునవున్న యల్లాయపాళెం గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది ఈ దేవస్థానము షుమారు రెండు వందల సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. హిందువుల పండుగలకు ఉత్స వములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 95. శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 26 కిలోమీటర్ల దూరమున తాలూకా కేంద్రమైన కోవూరుకు 22 కిలోమీటర్ల దూరమున తూర్పుదిక్కున వున్న అల్లూరు గ్రామమున వెలసియున్నది. ఇది రెండు వందల సంవత్సరముల క్రితము నిర్మింపబడినది మహాశివరాత్రి రోజున బ్రహ్మోత్సవములు జరుగును. ఇతర హిందువుల పండుగలలోకూడా ప్రత్యేక పూజలు, ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామప్రజలు విరివిగా పాల్గొందురు

## 96. శ్రీ సిద్దీశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానముగూడా అల్లూరు గ్రామమున వెలసియున్నది. ఇది 200 సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము బ్రహ్మోత్సవములు జరుగును. నిర్ణీతకాల పండుగరోజులలోను పూజలు, ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 97. శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవాలయము

ఈ దేవస్థానముగూడా అల్లూరు గ్రామమున వెలసియున్నది. ప్రతి సంవత్సరము బ్రహ్మోత్సవములు జరుగును. వినాయకచవితిరోజు ప్రత్యేక పూజలు, ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామప్రజలు పాల్గొందురు. ఈ దేవస్థానము 250 సంవత్సరముల క్రితము నిర్మింపబడినది.

## 98. శ్రీ పోలేరమ్మ దేవాలయము

ఈ దేవస్థానము అల్లూరు గ్రామమున వెలసియున్నది ఇది షుమారు రెండు వందల సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము జాతర జరుగును ఇందు గ్రామప్రజలు పాల్గొందురు.

## 99. శ్రీ అంకమ్మ దేవాలయము

ఈ దేవస్థానము అల్లూరు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రితము నిర్మింపబడినది ప్రతి సంవత్సరము ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 100. శ్రీ కలుగోలమ్మ దేవాలయము

ఈ దేవస్థానము అల్లూరు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది ప్రతి సంవత్సరము ఉత్సవములు జరుగును ఈ ఉత్సవములలో గ్రామప్రజలు పాల్గొందురు

## 101. శ్రీ కోదండరామస్వామివారి దేవాలయము

నెల్లూరు నగరమునకు 37 కిలోమీటర్ల దూరమున, తాలూకా కేంద్రమైన కోవూరుకు 33 కిలోమీటర్ల దూరమునవున్న ఉత్తరదిక్కుగా వున్న సింగపేట గ్రామములో ఈ దేవస్థానము వెలసియున్నది ఈ దేవస్థానము 150 సంవత్సరముల క్రితము నిర్మించబడినది. ప్రతి సంవత్సరము బ్రహ్మోత్సవములు జరుగును నిర్ణీతకాల పండుగ రోజులలో ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు

## 102. శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారిదేవస్థానము

నెల్లూరు నగరమునకు 22 కిలోమీటర్ల దూరమున, తాలూకా కేంద్రమైన కోవూరునకు 18 కిలోమీటర్ల దూరమున తూర్పుదిక్కునవున్న ఇందుపూరు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ప్రతి సంవత్సరము బ్రహ్మోత్సవములు, హిందువుల పండుగ దినములలో ఉత్సవములు జరుగును గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు. షుమారు 150 సం॥ల క్రితము ఈ దేవస్థానము నిర్మింపబడినది

## 103. శ్రీరామ బ్రహ్మేంద్రస్వామి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా ఇందుపూరు గ్రామమున వెలసియున్నది. నిర్ణీత కాల పండుగరోజులలో ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు. షుమారు 150 సంవత్సరముల క్రిందట ఈ దేవస్థానము నిర్మింపబడినది.

## 104. శ్రీ చెన్నకేశవస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 27 కిలోమీటర్ల దూరమున, తాలూకా కేంద్రమైన కోవూరునకు 22 కిలోమీటర్ల దూరము తూర్పుదిక్కుగా వున్న పురిణి గ్రామమున వెలసియున్నది. ఈ గ్రామమునకు దక్షిణ దిక్కున పురిణమ్మ దేవతను గ్రామ రక్షణ కొరకు నిలిపివున్నారు. అందువలన ఆ దేవత పేరున ఈ గ్రామమునకు 'పురిణి' అనే పేరు వచ్చినది.

శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానము షుమారు వంద సంవత్సరముల క్రితం నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము పుష్య మాసమున ఉత్సవములు జరుగును. నిత్య దీపారాధన, నైవేద్యము కార్యక్రమములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు

## 105. శ్రీ సన్యాసయ్య దేవస్థానము

ఈ దేవస్థానము పురిణి గ్రామమున వెలసియున్నది. ఈ దేవస్థానమును గురించి ఒక వింత కథ గలదు. చాలాకాలము క్రితము సన్యాసయ్య అనే యతీశ్వరుడు ఈ గ్రామమునకు వచ్చెనట. ఆ సన్యాసి విషయము ఆ గ్రామస్తులెవరూ పట్టించుకోలేదట అందుమీద ఆ సన్యాసి కోపంతో ఆ గ్రామస్తులను శపించి ప్రక్క వూరికి వెళ్ళాడట. ఆ సన్యాసి శాపమువలన ఆ గ్రామస్తులు కష్టాలకు గురయారట. ఆ శాప నివారణ కొరకు ఆ సన్యాసయ్య పేరున గ్రామస్తులు దేవస్థానము నిర్మించారట

ప్రతి సంవత్సరము మాఘ బహుళ త్రయోదశి రోజున ఉత్సవము జరుగును, నిత్య పూజలు, నైవేద్య కార్యక్రమములు జరుగును గ్రామప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 106. శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా పురిణి గ్రామమున వెలసియున్నది. ఈ దేవస్థానము వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. నిత్యపూజలు, నైవేద్య కార్యక్రమములు జరుగును. శనివారం రోజున వడపప్పు, పానకము శ్రీ స్వామికి సమర్పింతురు గ్రామప్రజలు ఈ పూజా కార్యక్రమములలో పాల్గొందురు

## 107. శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము పురిణి గ్రామమున వెలసియున్నది నిత్యపూజలు, నైవేద్య కార్యక్రమములు జరుగును. ఈ కార్యక్రమములలో గ్రామప్రజలు పాల్గొందురు. ఈ దేవస్థానము షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది

## 108. శ్రీ చతుర్భుజలక్ష్మి అమ్మవారి దేవస్థానము

ఈ దేవస్థానము పార్లపల్లి గ్రామమున వెలసియున్నది. ప్రతి సంవత్సరము పుష్య బహుళ ద్వాదశినుంచి రెండురోజులు అమ్మవారికి ఉత్సవములు జరుగును. ధనుర్మాసమునగూడా అమ్మవారికి ఉత్సవము జరుగును. ప్రతి శుక్రవారము భక్తులు దేవస్థానమున పూజలు సల్పుదురు. గ్రామప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

ఇది షుమారు 300 సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. దేవాదాయ ధర్మాదాయశాఖవారి అధ్వర్యమున దేవస్థానము నడుచుచున్నది.

## 109. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము పార్లపల్లి గ్రామమున వెలసియున్నది షుమారు 300 సంవత్సరముల క్రితము ఈ దేవస్థానము నిర్మింపబడినది. హిందువుల పండుగలకు పూజలు జరుగును శ్రీరామనవమి పండుగకు ప్రత్యేక పూజలు. ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 110. శ్రీ చెన్నకేశవస్వామివారి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 12 కిలోమీటర్లదూరమున. తాలూకా కేంద్రము కోవూరునకు 8 కిలోమీటర్ల దూరమునవున్న లేగుంటపాడు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది ఈ దేవస్థానము వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. హిందువుల పండుగలలో పూజల జరుగును. గ్రామ ప్రజలు ఈ పూజలలో పాల్గొందురు.

## 111. శ్రీ మునిస్వామి కొండ

దేవస్థానముగా వ్యవహరింపబడుచున్న ఈ కొండ లేగుంటపాడు గ్రామమునవెలసియున్నది. పూర్వము ఒక ముని ఈ పర్వతముమీద చాలాకాలము తపసుచేసి అంతర్ధానమయ్యాడట. ఆ తర్వాత ఆ ముని స్థానమున రెండు మీటర్ల పొడవుగల నాగుపాము దర్శనమిచ్చేదట. శ్రీ మునిస్వామిని దైవముగా భావించి ఆ కొండను గ్రామప్రజలు పూజించుచున్నారు. ప్రతి సంవత్సరము వేసవికాలములో ఒకరోజు ఉత్సవము జరిపెదరు. గ్రామప్రజలు ఈ ఉత్సవములో పాల్గొందురు.

ముని తపస్సు చేసిన కొండ కావున ఆ కొండకు శ్రీ మునిస్వామికొండ అనే పేరు సంక్రమించినది.

## 112. శ్రీ తారకేశ్వర మందిరము

ఈ దేవస్థానము ఇనమడుగు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 60 సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. పండుగ రోజులలో పూజలు జరుగును. సదరు పూజలలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 113. శ్రీ హరేరామ క్షేత్రము

ఈ క్షేత్రము ఇనమడుగు గ్రామమున వెలసియున్నది. ఈ క్షేత్రము 1960లో స్థాపించబడినది. ఉపనిషత్తు మంత్రమైన "హరే రామ - హరే రామ రామ రామ హరే హరే – హరే కృష్ణ, హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే" మంత్రమును రాత్రింబవళ్ళు, సమాజ శ్రేయస్సుకోసం, విశ్వశాంతిని కోరుతూ ఈ క్షేత్రమున ఉచ్చరించబడుతున్నది. కాళీమంత్రముగూడా సంగీత వాయిద్యములతో మిళితముచేసి జపించబడును. అప్పుడప్పుడు సాధువులు, పండితులు, భగవానులు ఈ క్షేత్రమున ఆధ్యాత్మిక విషయాలమీద ఉపన్యాసాలు ఇచ్చుచుందురు.

ఈ క్షేత్రమున శ్రీకృష్ణ, రామ, లక్ష్మణ, సీత, ఆంజనేయ నిలువెత్తు విగ్రహములు ప్రతిష్ఠింపబడివున్నవి. నిత్యపూజలు జరుగును. ముక్కోటిఏకాదశి పర్వదినమున కోటి పత్రిపూజ జరిపి, విష్ణు సహస్రనామ పఠింతురు. హరికథలు ఏర్పాటు చేయుదురు. గ్రామములోని శ్రీమంతులు మరియు ఇతర గ్రామాల్లోని

దైవభక్తులు ఈ క్షేత్రమునకు విరాళములు సమర్పింతురు. శ్రీ రామకృష్ణానందస్వామి ఈ క్షేత్రమును నిర్వహించుచున్నారు గ్రామప్రజలు ఈ పూజలలో పాల్గొందురు షుమారు 20 మందికి అన్నదానము ప్రతిరోజూ జరుగును

## 114. శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 25 కిలోమీటర్ల దూరమున, తాలూకా కేంద్రమైన కోవూరుకు 21 కిలోమీటర్ల దూరమునవున్న ఊచగుంటపాలెం గ్రామములో ఈ దేవస్థానము వెలసియున్నది ఇది షుమారు వంద సంవత్సరముల క్రితము నిర్మించబడినది ప్రతి సంవత్సరము బ్రహ్మోత్సవములు జరుగును. హిందువుల పండుగలలో పూజలు జరుగును. మహాశివరాత్రి పర్వదినమున ప్రత్యేక పూజలు జరుగును. ఉత్సవాలలో, పూజలలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 115. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము విడవలూరు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది హిందువుల పండుగ రోజులలో పూజలు జరుగును. శ్రీరామనవమి రోజున ప్రత్యేక పూజలు జరుగును. ఈ పూజలలో గ్రామప్రజలు పాల్గొందురు

## 116. శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా విడవలూరు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. పండుగలలో పూజలు జరుగును ఈ పూజలలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 117. శ్రీ అంకమ్మ దేవస్థానము

ఈ దేవస్థానముకూడా విడవలూరు గ్రామమున వెలసియున్నది. ఈ దేవస్థానమునకు ఒక కథ కలదు. అయ్యంగారప్ప అను బ్రాహ్మణునికి ఏడుగురు చెల్లెళ్ళు వుండేవారట. ఒకరోజు అతను తన గ్రామమైన వేగూరు నుండి తన చెల్లెలు అంకమ్మతో తుమ్మగుంట గ్రామమునకు పోతూవుండగా, విడవలూరు గ్రామ పొలిమేరు చేరుకోగానే తాను శక్తిస్వరూపిణినని తాను విడవలూరు

గ్రామములోనే వుండదలచానని అంకమ్మ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చిందట. అందుమీదట అయ్యంగారప్ప అంకమ్మను విడవలూరులో వదలి తాను మాత్రము తుమ్మగుంటకు వెళ్ళాడట. ఆ తర్వాత అంకమ్మ కామరూపముతో అందమైన కన్యగా రూపు దాల్చిందట. ఒక పశువులకాపరి అంకమ్మ విషయము గ్రామ మునసబుకు తెలియపరిచాడట. గ్రామ మునసబు ఆమెను ఒక బ్రాహ్మణ కన్యగా భావించి ఆగ్రామ పురోహితుని సంరక్షణలో వుంచాడట. ఒకరోజు పురోహితుని భార్య ఆ కన్యను చక్కగా నగలతో అలంకరించి తన ఈడు ఆడవారితో ఆడుకొనేందుకు పంపినదట. ఆ కన్య ఆడుకుంటూ అదృశ్యమైనదట. అందరూ ఆశ్చర్యపోయారట. ఆ రోజు రాత్రి ఆ కన్య గ్రామ మునసబుకు కలలో కనిపించి తాను ఒక శక్తిస్వరూపిణి అని, తనకు ఆ గ్రామమున ఒక దేవాలయము నిర్మించమని చెప్పినదట. వెంటనే దేవాలయ నిర్మాణము జరిగినది.

ఆషాఢ శుద్ధ ఏకాదశి నుంచి 5 రోజులు అంకమ్మ తిరునాళ్ళు జరుగుతుంది. ఈ గ్రామ ప్రజలు ఈ తిరునాళ్ళలో పాల్గొందురు.

## 118. శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము పాటూరు గ్రామమున వెలసియున్నది. షుమారు 200 సంవత్సరముల క్రితము నిర్మించబడినది. నిత్యపూజలు జరుగును. హిందువుల పండుగలలో పూజలు జరుగును.

మహాభారతమును తెనిగించిన కవిబ్రహ్మ తిక్కన సోమయాజులు పాటూరు గ్రామస్థుడని చరిత్ర చెప్పుచున్నది ఈ మహాకవి తాళపత్రములపై మహాభారతం వ్రాయుటకు ఉపయోగించిన గంటమునకు చెందిన ఒరను ఈదేవస్థానములో పూజించుచున్నారు. తిక్కన వారసులు ఈ గ్రామములో యింకనూ కొందరున్నారు.

## 119. శ్రీ సీతారామ మందిరము

ఈ దేవస్థానము పాటూరు గ్రామమున వెలసియున్నది. ఇది ప్రాచీన దేవాలయము, హిందువుల పండుగలలో ప్రత్యేక పూజలు జరుగును. భక్తులు ఈ పూజలలో పాల్గొందురు

## 120. శ్రీ మహాలక్ష్మమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము పాటూరు గ్రామమున వెలసియున్నది. ఇది ప్రాచీన దేవాలయము హిందువుల పండుగలలో ప్రత్యేక పూజలు జరుగును. స్త్రీలు ఎక్కువగా ఈ దేవస్థానమున పూజలు సల్పుదురు.

## 121. శ్రీ యామాలమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము పాటూరు గ్రామమున వెలసియున్నది. శ్రీ అమ్మవారు గ్రామశక్తిగా పరిగణింపబడుతున్నది. గ్రామస్తులు వీలునుబట్టి జాతర జరుప బడును. గ్రామస్తులు ఈ జాతరలో పాల్గొని మొక్కుబడులు చెల్లించుకొందురు.

## 122. శ్రీ కోదండరామస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 4 కిలోమీటర్ల దూరమున, తాలూకా కేంద్రమైన కోవూరు పట్టణమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది షుమారు 800 సంవత్సరముల క్రితము నిర్మించబడినది. కోదండరాముడు, సీత, లక్ష్మణులతో వెలసియున్నాడు ప్రతి సంవత్సరము వైశాఖ శుద్ధ దశమినుండి తొమ్మిది రోజులు జరుగును గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు పండుగ రోజులలో ప్రత్యేకముగా పూజలు సల్పుదురు.

## 123. శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము కోవూరులో వెలసియున్నది. ఇది షుమారు 800 సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. ప్రతి సంవత్సరము జ్యేష్ఠ శుద్ధ దశమి నుండి పది రోజులు బ్రహ్మోత్సవములు జరుగును. పండుగ రోజులలో ముఖ్యంగా మహాశివరాత్రి పండుగన ప్రత్యేకముగా పూజలు జరుగును. గ్రామస్తులు సదరు ఉత్సవములలో, పూజలలో పాల్గొందురు

## 124. శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము కోవూరునందు వెలసియున్నది. ఇది ప్రాచీన దేవాలయము. హిందువుల పండుగలకు పూజలు జరుగును. శ్రీరామనవమి పండుగన ప్రత్యేక పూజలు జరుగును. ఈ పూజలలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 125. శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము కోవూరునందు వెలసియున్నది ఇది ప్రాచీన దేవాలయము. ఖడ్గము చేబూని నిలుచున్న రూపమునవున్న స్వామి విగ్రహములో జీవకళ ఉట్టి పడుచున్నది. హిందువుల పండుగలలో పూజలు జరుగును. గ్రామప్రజలు ఈ పూజలలో పాల్గొందురు.

## 126. శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానము

ఈ దేవస్థానముగూడా కోవూరునందు వెలసియున్నది. ఈ దేవస్థానమును మహాలక్ష్మమ్మ దేవస్థానమనిగూడా పిలిచెదరు. నిత్యపూజలు జరుగును హిందువుల పండుగలలో ప్రత్యేక పూజలు జరుగును. భక్తులు ముఖ్యముగా స్త్రీలు పూజలలో పాల్గొందురు.

## 127. శ్రీ నాగారపమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము కోవూరునందు వెలసియున్నది. శ్రీ అమ్మవారిని గ్రామ శక్తిగా పరిగణించుచున్నారు. ఇది ప్రాచీన దేవస్థానము. నిలుచున్న రూపములో అమ్మవారి విగ్రహము ఆకర్షణీయముగా వుంటుంది పండుగలలో పూజలు జరుగును గ్రామస్థులు వీలుపడినప్పుడు జాతరలు జరిపెదరు.

## 128. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము కోవూరున వెలసియున్నది. ఇది ప్రాచీన దేవాలయము హిందువుల పండుగలలో పూజలు జరుగును. శ్రీరామనవమి పండుగ రోజున ప్రత్యేకముగా పూజలు జరుగును. సదరు పూజలలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 129. శ్రీ గణపతి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా కోవూరునందు వెలసియున్నది. ఇది ప్రాచీన దేవాలయము వినాయకచవితి పండుగ రోజున ప్రత్యేకముగా పూజలు జరుగును. ఇతర హిందువుల పండుగలలోనూ పూజలు జరుగును గ్రామప్రజలు సదరు పూజలలో పాల్గొందురు.

## 130. శ్రీ కనకదుర్గ దేవస్థానము

కోవూరు గ్రామముననే ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది ప్రాచీన దేవస్థానము చైత్ర మాసములో దేవిపూజ రెండు రోజులు జరుగును. ఈ పూజ కొరకు కుమ్మరి మట్టితో దుర్గ ప్రతిమను ఆదిశక్తిగా మలచి గ్రామములో విశాలమైన స్థలములో ప్రతిష్ఠించెదరు ఆ తర్వాత పూజలు సల్పుదురు ఈ పూజలలో గ్రామప్రజలు పాల్గొందురు.

## 131. శ్రీ జనార్ధనస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము కోవూరు గ్రామమున వెలసియున్నది. ఇది ప్రాచీన దేవాలయము పండుగ రోజులలో పూజలు జరుగును. గ్రామ ప్రజలు సదరు పూజలలో పాల్గొందురు.

## 132. శ్రీ గంగమ్మదేవత దేవాలయము

ఈ దేవస్థానముకూడా కోవూరు గ్రామమున వెలసియున్నది ఇది ప్రాచీన దేవాలయము హిందువుల పండుగలలో పూజలు జరుగును సదరు పూజలలో ఎక్కువగా ఆడవారు పాల్గొందురు

## 133. శ్రీ సాయిబాబా దేవాలయము

ఈ దేవస్థానము కోవూరు గ్రామమున వెలసియున్నది. షిర్డీ సాయిబాబా మహిమలు తెలియనివారులేరు నిత్య పూజలు, భజనలు జరుగును ప్రతి గురువారమునాడు ప్రత్యేక పూజలు జరుగును.

## 134. శ్రీ గోలి సుబ్బయ్య మఠము

ఈ మఠము కోవూరు గ్రామమున వెలసియున్నది స్వర్గీయ గోలి సుబ్బయ్య పేరున మహా శివరాత్రి పండుగ రోజున ఆరాధన జరుగును గత 50 సంవత్సరముల నుంచి సదరు ఆరాధన జరుగుచున్నది. గోలి సుబ్బయ్య భక్తుడైన కంసాలి పిచ్చయ్య సదరు మఠమునకు రెండు ఎకరముల భూమిని దానము గావించారు.

గోలి సుబ్బయ్య పరమ భక్తుబుగా వుండి పరమపదించారు. గ్రామ ప్రజలు సదరు మఠమున పూజలు సల్పుదురు

## 135. శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 35 కి మీ. దూరమున తాలూకా కేంద్రమైన కోవూరుకు 30 కి మీ. దూరమున వున్న వంగిల్లు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది అతి ప్రాచీనమైనది భీమేశ్వరస్వామి విగ్రహాన్ని పంచ

పాండవులలో అతిబలాఢ్యుడైన భీమునిచే ప్రతిష్టింపబడినదని ప్రతీతి బ్రహ్మో త్సవములు జరిగును హిందువుల పండుగలలో పూజలు, ఉత్సవములు జరుగును సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు

## 136. శ్రీ కోదండరామస్వామి దేవస్థానము

ఈ దేవస్థానముకూడా వంగల్లు గ్రామమున వెలసియున్నది ఇదిగూడా అతి ప్రాచీనమైనది పండుగలలో పూజలు, ఉత్సవములు జరిగును. గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు

## 137. శ్రీ సంగమేశ్వరస్వామి వారి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 25 కి.మీ. దూరమున తాలూకా కేంద్రమైన కోవూరుకు 24 కి.మీ. దూరమున వున్న సంగం గ్రామములో ఈ దేవస్థానము వెలసియున్నది ఈ గ్రామము పెన్నానది ఒడ్డున వున్నది ఇచ్చట బొగ్గేరు, బీరావేరులు పెన్నానదిలో కలియును. మూడు నదులు కలియు ఈ ప్రదేశమును "త్రివేణి సంగమము" అని పిలువబడుచున్నది దీని పేరుననే ఈ గ్రామమునకు "సంగం" అనే పేరు వచ్చినది ఇచ్చట పెన్నానదికి 1886-87లో ఆనకట్ట నిర్మించి నదీజలాలను కలిగిరి రిజర్వాయరుకు మళ్ళించారు

శ్రీ సంగమేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనను గురించి ఒక పురాణగాధ వున్నది. ఈ దేవస్థానము కొండమీద నెలకొల్పబడియున్నది. జమదగ్ని మహా ముని తన భార్య రేణుక శీలాన్ని శంకించి, ఆమె శిరచ్ఛేదము చేయుటకు తన కుమారుడైన పరశురాముని నియోగిస్తాడు తండ్రి ఆజ్ఞ శిరసావహించి పరశు రాముడు తన పరశు (గొడ్డలి తో తల్లిని చంపుతాడు మాతృ హత్య దోష నివారణకు పరశురాముడు సంగం గ్రామమున వున్న కొండమీద శివలింగము ప్రతిష్ఠించాడు చోళరాజుల కాలమున దేవాలయము, ప్రాకారము, ధ్వజస్థంభము నిర్మించారు. పార్వతీదేవి (కామాక్షి) విగ్రహాన్నిగూడా ప్రతిష్ఠించారు. 5 అడుగుల నంది విగ్రహము శిల్ప నైపుణ్యముతో చెక్కబడివున్నది.

చైత్ర మాసములో 9 రోజులు బ్రహ్మోత్సవములు జరుగును. హిందువుల పండుగలలో పూజలు ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు, చుట్టుప్రక్క గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు.

## 138. శ్రీ పతీతమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము సంగం గ్రామములో వెలసియున్నది. ఇది శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయమునకు ఎదురుగావున్నది. ఈ దేవస్థానమును గురించి ఆసక్తికర మైన విషయమొకటి వున్నది. పతీతమ్మ సంగం గ్రామములో ఒక పాకనాటి కాపు వంశమునకు చెందిన వనిత. ఈమె రెండు వందల సంవత్సరములనాటి వనిత. శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానము నిర్మాణ సమయమున ఒక పెద్ద ధ్వజ స్థంభము ఎంతమంది ఎన్ని విధములుగా ప్రయత్నించిన పైకి ఎత్తలేక పోయారు పతివ్రతగా వున్న స్త్రీ మాత్రమే ఆ స్థంబాన్ని ఎత్తగలదని ఆ గ్రామ పెద్దలు చెప్పారు ఆ విషయము తెలుసుకున్న పతీతమ్మ దైవ కార్యములో చేయూతనందించుటకుగాను ముందుకు వచ్చినది. స్థంభమును తన చేతులతో పట్టుకొని ఈ విధముగా పలికినది. "నేను పతివ్రతనె అయినట్టయితే ఈ స్థంభము పైకి లేచునుగాక" అమె ఆ విధముగా అనగానే అందరికి ఆశ్చర్యము గొలుపు విధముగా వెంటనే పైకిలేచినది. అందువలన ఆ పతివ్రతకు శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానము ఎదురుగా దేవాలయము నిర్మింపబడినది మూడు సంవత్సరములకొకసారి ఇచ్చట ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 139. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము గూడా సంగం గ్రామములో వెలసియున్నది. సుమారు వంద సంవత్సరముల క్రిందట ఇది నిర్మింపబడినది. శ్రీరామనవమి పండుగ రోజున ప్రత్యేక పూజలు, ఉత్సవములు జరుగును. మిగతా హిందువుల పండుగ లలోనూ పూజలు జరుగును. గ్రామ ప్రజలు సదరు పూజలు ఉత్సవములలో పాల్గొందురు.

## 140. శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 24 కి మీ దూరమున తాలూకా కేంద్రము కోవూరునకు 23 కి.మీ. దూరమునవున్న మినగల్లు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది సుమారు వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. హిందువుల పండుగలలో పూజలు ఉత్సవములు జరుగును.

## 141. శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానము

నెల్లూరునగరమునకు 23 కి. మీ. దూరమున, తాలూకా కేంద్రమైన కోవూరునకు 24 కి.మీ. దూరమున వున్న పెనుబల్లి గ్రామమున ఈ దేవస్థానము వెలసి వున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. హిందువుల పండుగలలో పూజలు జరుగును శ్రీరామనవమికి ఉత్సవము జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు

## 142. శ్రీ కైలాసనాథస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 15 కి. మీ. దూరమున, తాలూకా కేంద్రమైన కోవూరుకు 11 కి మీ. దూరమున వున్న వేగూరు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. హిందువుల పండుగలలో పూజలు జరుగును.

## 143. శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము వేగూరు గ్రామమున వెలసియున్నది ఇది వంద సంవత్సరముల క్రితం నిర్మింపబడినది. నిత్యపూజలు, దీపారాధన జరుగును. పండుగలలో ప్రత్యేక పూజలు జరుగును. గ్రామ ప్రజలు పూజలలో పాల్గొందురు.

## 144. శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 56 కి. మీ. దూరమున తాలూకా కేంద్రమైన రాపూరునకు 15 కి.మీ. దూరమున వున్న గోనుపల్లి గ్రామమునకు 8 కి మీ. దూరమున దక్షిణ దిక్కుగా వున్న పెంచలకోనలో ఈ దేవస్థానము వెలసి యున్నది ఈ దేవస్థానములో శ్రీ పెనుశిల నృశింహస్వామివారు వెలసియున్నారు ఈ స్వామివారు "స్వయంభూ" పెనుశిల అనగా రెండు పెద్దశిలలు పెనువేసుకొని వివరన సింహము తల ఆకారములో వుండును. శ్రీ స్వామివారు నవనారసింహు లలో ఒకరై వున్నారు. శ్రీ స్వామివారి క్షేత్రమందు మానవ, మృగ, పక్ష్యాదులు సయితము సోదర భావముతో నుండవలెను. అందుకు భిన్నముగా ప్రవర్తించిన కష్టనష్టములకు గురి అగుదురు.

ఈ కొండ ప్రాంతము ప్రకృతి దృశ్యాలతో రమణీయముగా వుండును. ఒకనాడు ఈ ప్రాంతము కణ్వమహర్షి తపోవనంగా వుండినది. పడమటి కనుమలలో పుట్టి ఈ ప్రాంతాన ప్రవహిస్తున్న నదికి కణ్వ నది అనే పేరు వుండినది. అది క్రమేణా కండ్లేరుగా మారినది. శ్రీ పెనుశిల నరసింహ స్వామిని, పెంచలస్వామి అని గూడా సేవిస్తుంటారు. వీరి మంచి మహిమగల దేవుడు. ఇచ్చట వైశాఖ శుద్ధ ద్వాదశి నుంచి 7 రోజులు బ్రహ్మోత్సవములు జరుగును. భక్తులు నెల్లూరు జిల్లా నుంచేగాక కడపజిల్లా నుంచి గూడా ఎక్కువ సంఖ్యలో ఉత్సవాలలో పాల్గొందురు. మొక్కుబడులుగా తలనీలాలు సమర్పింతురు.

దేవాదాయ ధర్మాదాయశాఖవారి అధ్వర్యములో దేవస్థానము నిర్వహింపబడుతున్నది. నిత్యపూజలు జరుగుచున్నవి. యాత్రికుల సౌకర్యార్థము విడిది గృహము నిర్మింపబడినది. గండవరం శ్రీ ఉదయ కాళేశ్వరస్వామి దేవస్థానము వారు ఇచ్చట కళ్యాణకట్ట నిర్మించారు.

నెల్లూరు నుంచి పెంచలకోనకు ఆర్.టి.సి. బస్సులు నడుస్తున్నవి, కడప జిల్లా రాజంపేట - నెల్లూరు బస్సు కొండమీదుగా ప్రయాణించి పెంచలకోన క్షేత్రము వద్ద ఆగిపోవును. ఈ దేవస్థానము షుమారు 1000 సంవత్సరముల నుంచి వెలసియున్నది.

## 145. శ్రీ వినాయకస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 30 కి. మీ. దూరమున, తాలూకా కేంద్రమైన రాపూరుకు 40 కి.మీ. దూరమున వున్న పొదలకూరు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది ఇది షుమారు రెండు వందల సంవత్సరముల క్రితము నిర్మింపబడినది.

ఈ దేవాలయ నిర్మాణమునకు ఒక ఆసక్తికరమైన విషయము కలదు. కాకరాడకు చెందిన పాకనాటి బసిలింగం అను పత్తి వ్యాపారస్తుడు ప్రస్తుతము దేవాలయము వున్న స్థలములో పత్తి బేళ్ళు వేసినాడట, మరుసటి రోజు ఉదయమునకల్లా అందులోని ఒక పత్తిబేలు పెద్ద చీమల పుట్టగా మారినదట. ఆ రోజు రాత్రి శ్రీ వినాయకస్వామి ఆ పత్తి వర్తకునికి కలలో కనిపించి, తాను ఆ చీమల పుట్టలో వెలసి వున్నానని, అచ్చట తనకు ఒక దేవాలయము నిర్మించమని శ్రీ వినాయకస్వామి చెప్పినాడట. అందు మీదట ఆ వర్తకుడు అచ్చట

శ్రీ వినాయకస్వామికి ఒక చిన్న దేవాలయము నిర్మించాడట ఆ తర్వాత కొంత కాలమునకు లింగంపల్లి గ్రామమునకు చెందిన తంబిరెడ్డి వెంకటరెడ్డి సదరు దేవాలయమును పెద్దదిగా నిర్మింపజేసినాడట.

ఇచ్చట మాఘ బహుళ త్రయోదశి శివరాత్రి పర్వదినమును పురస్కరించుకొని మూడు రోజులు ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు దేవదాయ ధర్మాదాయ సంస్థవారి అధ్వర్యములో దేవస్థానము నిర్వహణ జరుగుచున్నది.

## 146. శ్రీ ఒచూరమ్మ దేవస్థానము

నెల్లూరు నగరమునకు 56 కి. మీ దూరమున తాలూకా కేంద్రమైన రాపూరునకు 20 కి మీ. దూరమున వున్న జోరేపల్లి గ్రామమున ఈదేవస్థానము వెలసి వున్నది. ఈ అమ్మవారిని గ్రామ శక్తిగా పూజించెదరు. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది దీనికి ఎండోమెంట్సు వారిచే నిర్మింపబడిన ధర్మకర్తల మండలి మరియు కార్యనిర్వహణాధికారిగలరు.

## 147. శ్రీ సంజీవరాయ దేవస్థానము (ఆంజనేయస్వామి)

నెల్లూరు నగరమునకు 45 కి.మీ దూరమున తాలూకా కేంద్రమైన రాపూరునకు 20 కి మీ. దూరమున వున్న చింతలాత్మకూరు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది శ్రీ సంజీవరాయుని ఆంజనేయస్వామి అనిగూడా పిలుస్తుంటారు. చైత్ర బహుళ పాడ్యమి నుంచి 5 రోజులు ఉత్సవములు జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 148. శ్రీ పోలేరమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము చింతలాత్మకూరు గ్రామమున వెలసియున్నది ప్రతి సంవత్సరము 5 రోజులు పోలేరమ్మ జాతర జరుగును గ్రామ ప్రజలు ఈ జాతరలో పాలొందురు.

## 149. శ్రీరామ మందిరము

నెల్లూరు నగరమునకు 50 కి మీ దూరమున తాలూకా కేంద్రమైన రాపూరు నందు ఈ దేవస్థానము వెలసియున్నది ఇది వంద సంవత్సరముల

క్రిందట నిర్మింపబడినది. శ్రీరామనవమికి ఇచ్చట ఉత్సవములు జరుగును. హిందువుల మిగతా పండుగలలో పూజలు జరుగును గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 150. శ్రీ ఆర్యవైశ్య రామ మందిరము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 40 కి. మీ. దూరమున, తాలూకా కేంద్రమైన రాపూరునకు 30 కిలోమీటర్ల దూరమున వున్న సైదాపురం గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శ్రీరామనవమికి ఉత్సవములు జరుగును. మిగతా హిందువుల పండుగలలో పూజలు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 151. శ్రీ కోదండరామస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 48 కి.మీ దూరమునను తాలూకా కేంద్రమైన రాపూరునకు 26 కి.మీ. దూరమున వున్న దాచూరు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శ్రీరామనవమికి ఇచ్చట ఉత్సవములు జరుగును. ఇతర హిందువుల పండుగలలో పూజలు జరుగును. గ్రామ ప్రజలు ఉత్సవములలో పాల్గొందురు.

## 152. శ్రీ కోదండరామ మందిరము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 49 కి.మీ. దూరమున తాలూకా కేంద్రమైన రాపూరునకు 25 కి.మీ. దూరమునవున్న వీరబొట్లపల్లి గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రితము నిర్మింపబడినది. శ్రీరామనవమికి ఇచ్చట ఉత్సవములు జరుగును. ఇతర హిందువుల పండుగలలోను పూజలు జరుగును గ్రామ ప్రజలు ఉత్సవములలో పాల్గొందురు.

## 153. శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 49 కి.మీ. దూరమున తాలూకా కేంద్రమైన రాపూరునకు 30 కి మీ. దూరమున వున్న కొమ్మిపాడు గ్రామమున వెలసియున్నది. షుమారు వంద సంవత్సరముల క్రిందట ఈ దేవస్థానము నిర్మింపబడినది. హిందువుల పండుగలలో ఉత్సవములు పూజలు జరుగును. గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 154. శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 45 కి మీ. దూరమున తాలూకా కేంద్రమైన రాపూరునకు 20 కి మీ దూరమున వున్న యెద్దనపర్తి గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. హిందువుల పండుగలకు ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 155. శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 40 కి. మీ. దూరమున, వున్న గూడూరునందు వెలసియున్నది. ఇది తాలూకా కేంద్రము మరియు రైల్వేకూడలి స్థలము శ్రీ అలగనాధస్వామి దేవస్థానములో వున్న శిలాశాసనము ననుసరించి, గూడూరునకు మొదట "కుముదూరు" అనే పేరు వుండినది. క్రమేణా ఆ పేరు "గూడూరు"గా మారిపోయినది.

శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానము షుమారు 400 ల సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. వైశాఖ శుద్ధ దశమి నుంచి 11 రోజులు బ్రహ్మోత్సవములు జరుగును. ఇతర హిందువుల పండుగలలో పూజలు జరుగును. గోకులాష్టమి, ముక్కోటి ఏకాదశి పండుగలలో ప్రత్యేక పూజలు జరుగును. ముక్కోటి ఏకాదశి రోజున దేవాలయము ఉత్తర ద్వారము తెరచి గరుడ వాహనము మీద శ్రీ స్వామి ఉత్సవము జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు

## 156. శ్రీ కోదండరామస్వామి మరియు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము గూడూరు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 200 ల సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. స్వర్గీయ పుట్టం వెంకట కృష్ణయ్యనాయుడుచే నిర్మింపబడినది. చైత్ర శుద్ధ నవమినుంచి 12 రోజులు బ్రహ్మోత్సవములు జరుగును శ్రీ ఆంజనేయస్వామికి ఇచ్చట ప్రత్యేక పూజలు జరుగును. గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు.

## 157. శ్రీ ధర్మరాజస్వామి దేవాలయము

ఈ దేవస్థానము గూడూరునందు వెలసియున్నది. ఇది షుమారు 150 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. ప్రతి మూడు సంవత్సరములకొకసారి

అశ్వీయుజ శుద్ధ పాఢ్యమి నుంచి 21 రోజులు బ్రహ్మోత్సవములు జరుగును. ప్రతిరోజు కలశపూజ, దేవతాపూజ జరుగును. మొదటి రోజు ద్రౌపది స్వయం వరము జరుగును రెండవ రోజు అర్జునుని తపసుమాను జరుగును. 80 అడుగుల పొడవుగల ఎదురుబొంగును దేవస్థానము ముందు నిర్మించెదరు. దాన్ని తపసు మాను అందురు. దానిని ఎక్కుటకు మెట్లు ఏర్పాటు చేయుదురు. అర్జునునిపాత్ర నిర్వహించు వ్యక్తి ఉపవాసము వుండి, నాలుగు రకములైన పండ్లను తీసుకొని తపసుమాను ఎక్కును, అచ్చట కొంత సేపు పూజచేసి ఆ తర్వాత పండ్లను భక్తుల మీదికి విసిరివేయును. ఆ పండ్లను అందుకొని తినువారికి సంతానము కలుగునని నమ్మకము. ఆ తర్వాత ఉత్తర గోగ్రహణము, నిప్పులగుండము జరుగును. గ్రామ ప్రజలేకాకుండా చుట్టుప్రక్క గ్రామ ప్రజలు, తిరుపతి, చిత్తూరు ప్రాంతపు భక్తులు సదరు ఉత్సవములలో పాల్గొందురు.

## 158. శ్రీ చెన్నకేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము గూడూరు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 250 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది నిత్య పూజలు జరుగును. ముక్కోటి ఏకాదశి రోజున ప్రత్యేక పూజలు ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు.

## 159. శ్రీ అలఘునాధస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము గూడూరు గ్రామమున వెలసియున్నది. ఇది చోళరాజుల కాలములో నిర్మింపబడినది. ముక్కోటి ఏకాదశి రోజున చలువ పందిళ్ళువేసి ప్రత్యేక పూజలు సల్పి, ఉత్సవములు జరుపుదురు. నవరాత్రోత్సవములుగూడా జరుపుదురు. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 160. శ్రీ మూలస్థానేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము గూడూరు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 300 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. ఈ దేవస్థానమున నవగ్రహ మండపము ప్రత్యేకముగా నిర్మింపబడినది. భక్తులు ప్రతి దినము నవగ్రహ ప్రదక్షణలు చేయుదురు. శివరాత్రి పండుగన ప్రత్యేక పూజలు, ఉత్సవము జరుగును. గ్రామ ప్రజలు ఉత్సవములలో పాల్గొందురు.

## 161. శ్రీ నారాయణమ్మ పేరంటాలు దేవస్థానము

ఈ దేవస్థానము గూడూరులో వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది ఈ దేవస్థానమును గురించి ఒక వింత కథ వాడుకలో వినిపిస్తుంది. శ్రీమతి నారాయణమ్మ కాపు కులమునకు చెందిన పేరంటాలు గూడూరుకు 5 కి మీ దూరమునవున్న పాలిచర్ల గ్రామము ఈమె పుట్టిల్లు. గూడూరు ఆమె అత్తగారిల్లు. ఆమె భర్త రాయలసీమ, గోల్కొండ ప్రాంతాలకు వెళ్ళి పశువుల వ్యాపారం చేస్తుండేవాడు ఒకసారి వ్యాపార రీత్యా వెళ్ళి ఇంటికి తిరిగివచ్చి జబ్బుచేసి గూడూరులో చనిపోయాడు. ఆ సమయమున నారాయణమ్మ, పాలిచర్ల గ్రామమున తన పుట్టింట వుండినది. భర్త మరణము కొంత మంది గూడూరు నుంచి వచ్చి ఆమెకు చెప్పినారు నారాయణమ్మ స్నానం చేసి శరీరమంతా పసుపు పూసుకొని, పసుపురంగు గుడ్డలు ధరించి కాలినడకన గూడూరునకు బయలుదేరినది. గూడూరుకు దక్షిణముగా అరమైలు నడిచిరాగానే ఆమె పెండ్లినాడు వేసుకున్న కాలిమెట్టెలు జారి నేలమీద పడ్డవి ఆ స్థలమును ఆమె గుర్తించి అక్కడ తన భర్తతో సహగమనానికి చితి ఏర్పాటు చెయ్యమని తన వెంట వస్తున్నవారితో చెప్పినది. ఆ ఊరి పెద్దల వద్దకు వెళ్ళి తన భర్తతో సహగమనము చేసేందుకు అనుమతి కోరినది ఆ రోజులలో గూడూరు ప్రాంతము ముస్లింల అధీనములో వుండినది. ఆ ముస్లింలు కడప జిల్లాలోని చిట్టివేలు గ్రామములో వుండినారు.

అందుమీదట గూడూరు గ్రామ పెద్దలు నారాయణమ్మ సహగమనమునకు ముస్లింల అనుమతి కొరకు గ్రామ నౌకర్లను చిట్వేల్‌కు పంపినారు నౌకర్లు సైదాపురం గ్రామమునకు వెళ్ళునప్పటికి రాత్రి కావడ తో వారు ఆ గ్రామంలో విశ్రమించారు అక్కడ విశ్రమించివున్న నౌకర్లకు, చిట్వేలి నుంచి ముస్లింల దగ్గర నుంచి నారాయణమ్మ సహగమనంకోసం అనుమతి తీసుకొస్తున్న దూతలు కనిపించారు నారాయణమ్మలో వున్న మహత్యం వలన అనుకోకుండా సహగమనానికి అనుమతి వచ్చిందని అందరూ భావించారు. నారాయణమ్మ. తనమెట్టెలు జారిపడినచోట తన భర్తతో సహగమనం చేసినది ఆ స్థలములో ఆమెకు దేవాలయము నిర్మించారు, ప్రతి సంవత్సరము మకరసంక్రమణము దాటిన నాలుగవ రోజున ఇచ్చట ఉత్సవములు జరుగును. అమ్మవారికి చీరలు, రవికలు, సమర్పింతురు. పశువుల వ్యాధి సోకినప్పుడు గ్రామ ప్రజలు ఆమెను పూజించి మొక్కుబడులు చెల్లింతురు.

## 162. శ్రీ భద్రకాళి మరియు వీరభద్రస్వామి గుడి

ఈ దేవస్థానము గూడూరునందు వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. హిందువుల పండుగలలో పూజలు జరుగును.

## 163. శ్రీ గంగమ్మ గుడి

ఈ దేవస్థానము గూడూరున వెలసియున్నది. ఇది చాలా ప్రాచీన దేవాలయము. పన్నెండు సంవత్సరములకొకసారి గంగమ్మ తిరుణాళ్ళ జరుగును. గ్రామ ప్రజలు ఈ తిరునాళ్ళలో పాల్గొందురు.

## 164. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మందిరము

ఈ దేవస్థానము గూడూరునందు వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడిది. హిందువుల పండుగలలో పూజలు జరుగును. గ్రామ ప్రజలు ఈ పూజలలో పాల్గొందురు.

## 165. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము గూడూరున వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శ్రీరామనవమి రోజు ప్రత్యేక పూజలు ఉత్సవములు జరుగును. ఇతర హిందువుల పండుగలలో పూజలు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 166. శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయము

ఈ దేవస్థానము గూడూరునందు వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. హిందువుల పండుగలకు ఇచ్చట పూజలు జరుగును.

## 167. శ్రీ పేదరామస్వామి మందిరము

ఈ దేవస్థానము గూడూరునందు వెలసియున్నది. ఇది షుమారు 100 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. హిందువుల పండుగలకు పూజలు జరుగును.

## 168. శ్రీవినాయకస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము గూడూరు గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది వినాయకచవితికి పూజలు, ఉత్సవములు జరుగును. ఇందు గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 169. శ్రీ చెన్నకేశవస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము గూడూరునందు హరిజనపాళెంలో వెలసియున్నది ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. హిందువుల పండుగలలో పూజలు జరుగును. సదరు పూజలలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 170. శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము గూడూరునందు దూడలకాల్వనందు వెలసియున్నది ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. హిందువుల పండుగలకు పూజలు జరుగును. ఆ ప్రాంతపు ప్రజలు సదరు పూజలలో పాల్గొందురు.

## 171. శ్రీ కృష్ణ మందిరము

ఈ దేవస్థానము గూడూరునందు వాలయ్యానందపురంలో వెలసియున్నది ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది కృష్ణాష్టమి రోజున పూజలు, ఉత్సవములు జరుగును. హిందువుల పండుగలకు పూజలు జరుగును సదరు పూజలు, ఉత్సవములలో ఆ ప్రాంతపు ప్రజలు పాల్గొందురు.

## 172. శ్రీ కోటేశ్వరస్వామివారి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 67 కి మీ. దూరమున తాలూకా కేంద్రమైన గూడూరునకు 29 కి మీ. దూరమున వున్న కొత్త పాళెం గ్రామమునందు ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది షుమారు 150 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది పెనుబోలు పిచ్చిరెడ్డి సోదరులు దీనిని నిర్మించిరి ఫాల్గుణ మాసములో మహాశివరాత్రి పర్వదినమున ఉత్సవము జరుగును. కార్తీక సోమ వారములు, నవరాత్రులలో ఉత్సవములు జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 173. శ్రీ కోదండరామస్వామి దేవాలయము
## 174. శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయము
## 175. శ్రీ వైకుంఠరాయస్వామి దేవాలయము
## 176. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయము
## 177. శ్రీ చెన్నకేశవస్వామి గుడి
## 178. శ్రీ కోటమ్మగుడి

నెల్లూరు నగరముకు 70 కి మీ. దూరమునను, తాలూకా కేంద్రమైన గూడూరునకు 30 కి మీ. దూరమునవున్న కోట గ్రామమున పై దేవస్థానములు వెలసియున్నవి ఇవన్నియు గ్రూపు దేవాలయములకు చెందినవి. వీటికి ధర్మకర్తలు కలరు. బ్రహ్మోత్సవములు, నిర్ణీత కాలపండుగలు జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు. కోటమ్మను గ్రామ శక్తిగా పూజింతు .

## 179. శ్రీ వ్యాఘ్రేశ్వరస్వామివారి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 73 కి. మీ. దూరమునను తాలూకా కేంద్రమైన గూడూరునకు 33 కి.మీ. దూరమున వున్న లింగవరం గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 200 ల సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది పండుగలలో నిత్యపూజలు జరుగును.

## 180. శ్రీ మహాలక్ష్మమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము తూపిలి గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. ప్రతి శుక్రవారము పూజలు జరుగును.

## 181. శ్రీ కాశీవిశ్వేశ్వస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము తూపిలి గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 150 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శివరాత్రికి ప్రత్యేక పూజలు ఉత్సవము జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు

## 182. శ్రీ విరూపాక్షేశ్వరస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 75 కి. మీ. దూరమున, తాలూకా కేంద్రమైన గూడూరునకు 35 కి.మీ. దూరమున వున్న దుగరాజపట్నం గ్రామమున ఈ

దేవస్థానము వెలసియున్నది ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శివరాత్రి రోజు పూజలు జరుగును.

దుగరాజపట్నము మన దేశములోనే స్వాభావికమైన సముద్రరేవు. ఈ గ్రామము బంగాళాఖాతము తీరమున వున్నది. లైట్‌హౌస్ శిధిలములు ఇచ్చట యింకనూ కనుపిస్తున్నవి. ఈస్ట్ ఇండియా కంపెనీవారు (ఆంగ్లేయులు) మొట్ట మొదట ఈ రేవున పాదము పెట్టినారు. జర్మన్ మిషనరీలు గూడా ఇక్కడ నివసించినారు.

## 183. శ్రీ మదనగోపాలస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము దుగరాజపట్నము గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 150 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. కృష్ణాష్టమికి ఇచ్చట పూజలు జరుగును.

## 184. శ్రీ వీరభద్రేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము దుగరాజపట్నము గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 150 సంవత్సరముల క్రిందట నిర్మింపబడిది. హిందువుల పండుగలకు పూజలు జరుగును.

## 185. శ్రీ పోలేరమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము దుగరాజ పట్నమున వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది అమ్మవారిని గ్రామ శక్తిగా పూజించెదరు. మూడు సంవత్సరములకొకసారి జాతర జరిపెదరు.

## 186. శ్రీ చెంగాళమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 96 కి.మీ. దూరమున, తాలూకా కేంద్రముగావున్న సూళ్ళూరుపేట గ్రామమున కాళంగీనది ఒడ్డున వెలసియున్నది. ఈ దేవి ఆవిర్భావానికి పలురకాలైన వింత కథలు ప్రచారంలో వున్నవి. అందులో ఒకటి నమ్మతగినదిగా వున్నది.

సూళ్ళూరు పేటకు పురాతన రోజులలో శుభకరి గ్రామమనే పేరు వుడింనది. ఈ గ్రామానికి పశ్చిమ దిశలో కాళిందీ నది ప్రవహిస్తూ వుంది. కాళిందీనది పేరు కాలక్రమేణా ఇప్పుడు పిలకవబడే కాళంగి నదిగా మారినది. పశువుల కాపరులు ఈ నదిలో ప్రతిరోజూ సాయంకాలం తమ పశువులతోపాటు స్నానంచేస్తూ వుండే వారట. ఒక రోజు ఒక యువ పశువుల కాపరికి ఆ నదిలో కాలికి ఏదో వస్తువు తగిలిందట. ఆ విషయం మిగతా యువకులకు చెప్పటంతో అందరూ నదిలోకి దిగి ఆ వస్తువును పైకి తీసుకొచ్చారట, అది ఒక బండమీద చెక్కిన స్త్రీమూర్తి శిలావిగ్రహంలా తెలిసింది. అందరూ భద్రంగా ఆ శిలాప్రతిమను నది ఒడ్డున వున్న రావిచెట్టు క్రిందకు చేర్చారట. ఆ విషయము గ్రామ పెద్దలకు చెప్పారట. మరురోజు ఉదయము గ్రామ పెద్దలు ఆ విగ్రహాన్ని తిలకించారు. ఆ శిలా విగ్రహము అష్ట భుజాలతో వివిధరకములైన ఆయుధములను ధరించి వామ పాదము క్రింద ఒక రాక్షసుణ్ణి తొక్కిపట్టి చేతిలోని త్రిశూలముతో పొడిచి సంహరిస్తున్న భంగిమలో చండీమూర్తినిలా కనిపించింది. ఆ విగ్రహము చాలా శక్తిమంతమైనదిగా భావించి దానికి ఒక గుడి కట్టించాలనుకున్నారు. మరురోజు ఉదయము ఆ విగ్రహాన్ని గ్రామములోనికి తరలించాలని ప్రయత్నించారు. కాని విగ్రహం అచ్చటి నుంచి కొంచంగూడా కదలలేదు గ్రామస్తులు నిరాశతో ఇళ్ళకు వెళ్ళారు. ఆ రోజు రాత్రి గ్రామ పెద్దగా వున్న ఒకరెడ్డిగారికి ఒక స్త్రీమూర్తి కలలో కనిపించి విగ్రహాన్ని నదీ తీరం నుంచి కదలించవద్దని అక్కడనే వుంచి పూజించమని చెప్పి అదృశ్యమైనదట. సదరు రెడ్డి ఈ విష యము గ్రామస్థులకు చెప్పి విగ్రహానికి అచ్చటే ఒక చిన్న గుడి ఏర్పరచి పూజలు చెయ్యసాగినారట. శ్రీ అమ్మవారి విగ్రహం దక్షిణ ముఖముగా వెలసియున్నది. అందువలన ఆ దేవిని "తెన్ కాళి" అని వ్యవహరించి పూజించారు. "తెన్ కాళి" అనగా తమిళంలో "దక్షిణ కాళి" అని అర్థము 'తెన్‌కాళియమ్మ' కాలక్రమేణా వాడుకభాషలో "చెంగాళమ్మ" పేరుగాంచి సూళ్ళూరుపేటలో భక్తుల ఆరాధ్య దేవతగా వెలుగొందుతూ వుంది.

ఆ తర్వాత పదో శతాబ్దంలో తెలుగు చోళరాజులచే శ్రీ అమ్మవారికి దేవాలయము నిర్మింపబడినది. నెల్లూరు సీమను పరిపాలించిన మనుమసిద్ధి బావమరిది అల్లంతిక్క మహారాజు శ్రీ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించినట్లు ఒక శిలాశాసనము ఆలయ గోపురములో వున్నది.

ఈనాటికి శ్రీ అమ్మవారి గుడికి తలుపులులేవు. గుడి తలుపులను గురించి ఒక చిన్న వింత కథ వున్నది, ఒక శుక్రవారము శ్రీ అమ్మవారికి అభిషేకము

చేసి పూజారులు ఇళ్ళకు వెళ్ళిన తరువాత ఒక దొంగ అమ్మవారికి అలంకరించి వున్న నగలు అపహరించ ప్రయత్నించాడట. అమ్మవారి మెడలో మెరుస్తున్న హారము మీద చెయ్యివెయ్యగానే పెద్ద వెలుగు అమ్మవారి కళ్ళనుంచి ప్రసరించి దొంగ కళ్ళు పోగొట్టిందట. తర్వాత పశ్చాత్తాపంతో శ్రీ అమ్మవారిని ప్రార్థించగా ఆ దొంగకు మరలా కళ్ళు వచ్చాయట. అందువలన దేవి రక్షణ కొరకు గుడికి తలుపులు పెట్టదలచారట గ్రామస్థులు. తలుపులు తయారుచేయించి, మరు రోజు బిగించుటకుగా, ప్రక్కనేవున్న పెద్దమద్ది చెట్టు మొదట్లో తలుపులు చెక్కలు ఆనించి కొయ్యపనివారు ఇళ్ళకు వెళ్ళారట మరురోజు ఉదయము తలుపులు బిగించుటకు వచ్చిన కొయ్యపనివారు సదరు తలుపు చెక్కలు మద్దిచెట్టుతో కలిసి పెగురించినట్టు కనిపించాయట అందరూ ఆశ్చర్యపోయారట. ఆ రాత్రి శ్రీఅమ్మవారు ఆ గ్రామములోని రెడ్డిగారికి కలలోకనిపించి, "లోకానికంతా రక్షకురాలనైన నన్ను తలుపులుపెట్టి రక్షించాలనుకోవటం బాదస్తం. దారినవెళ్ళే భక్తులు ఎల్లవేళలో నన్ను దర్శించుకోవాలి అందువలన నా గుడికి తలుపులు బిగించవద్దని" చెప్పినదట ఆ దేవి ఆదేశానుసారం తలుపులు పెట్టలేదు.

ఇచ్చట నిత్య పూజలు జరుగును ప్రతి శుక్రవారము ప్రత్యేక పూజలు జరుగును. శుక్రవారము రోజు పలు ప్రాంతములనుంచి, ముఖ్యముగా మద్రాసు నుంచి భక్తులు విరివిగా వచ్చి పూజలలో పాల్గొందురు. వైశాఖమాసములో బ్రహ్మోత్సవములు జరుగును. సుళ్ళ ఉత్సవము, దీనినే సుడిమాను ఉత్సవమని గూడా అంటారు. ఈ ఉత్సవము చూడతగినది. ఈ ఉత్సవములో చుట్టుప్రక్క గ్రామాల ప్రజలు విరివిగా పాల్గొందురు కాళంగినది సుడిగుండాలలో లభించిన దేవి కావున, ఈ దేవికి సుళ్ళ ఉత్సవం జరుపుతున్నారని ప్రతీతి. శ్రీ అమ్మవారి ఆలయ ఆవరణంలో నలభై అడుగుల నిడివిగల లావుపాటి స్థంభాన్ని ఒక కొసను భూమిమీద నాటిన చక్రానికి బిగిస్తారు. రెండవ కొసకు బ్రతికిన నల్లని మేక పిల్లను, పసుపు బట్టతో కట్టిన ఒడిబాల, రోలు, నిలువెత్తు మనిషి బొమ్మ, పూలమాల కట్టెదరు. ఈ మాను నలువైపులా తిరిగేటట్టు అమరుస్తారు. అందుకే దీన్ని "సుడిమాను" అని పిలిచెదరు. ఈ సుడిమానును ఏటవాలుగా వుంచి నలువైపులా త్రిప్పెదరు. ఈ ఉత్సవము ప్రత్యేక జనాకర్షణ సంతరించుకున్నది. "సుళ్ళ" ఉత్సవము జరుగుటవలన ఈ గ్రామానికి "సుళ్ళూరు" అనిపేరు ఏర్పడినది. ఆ తర్వాత వ్యాపారం సాగించే ప్రాంతాన్ని 'పేట' అని పిలవసాగారు ఈ రెండింటిని కలిపి 'సూళ్ళూరుపేట'గా పేరు పెట్టారు.

రెండున్నర దశాబ్దాల క్రితము కంచికామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ చంద్రశేఖర సరస్వతిస్వామి, శ్రీ జయేంద్ర సరస్వతీస్వాముల వారలు శ్రీ చెంగాళమ్మదేవిని సందర్శించి, ఈ దేవి అర్ధనారీశ్వరి అవతారమని నిశ్చయించారు 1965 వ సంవత్సరమున ఆలయ ఆవరణములో కళ్యాణ మండప నిర్మాణమునకు శంఖుస్థాపన గావించారు. ఆ తర్వాత కళ్యాణ మంటప నిర్మాణం నిర్విఘ్నముగా పూర్తయినది.

అరవ భూమివారి వంశంలో చంద్రారెడ్డి అనే వ్యక్తితో ప్రారంభమైన వంశపారంపర్య ధర్మకర్తృత్వము అయిదు తరాల అనంతరము చివరలో అరవ భూమి రామచంద్రారెడ్డిగారితో అంతమై దేవాదాయ ధర్మాదాయశాఖవారి అధ్వర్యములోనికి వచ్చినది. శ్రీ చెంగాళమ్మ ఆలయానికి స్థిరచరాస్తులులేవు. అశేష భక్తజనం సమర్పించే మ్రొక్కుబడులు కానుకలతో ఆలయ నిర్వహణ జరుగుచున్నవి.

దేవి ఆలయ ఆవరణంలో ఈ శతాబ్దము ప్రారంభము వరకు ఒక గుహ వుండేది. ఆ గుహలోకి మూడు ద్వారములుండేవి. ఇది జాంబవంతుని గుహ అని ప్రతీతి. జాంబవంతునకు, శ్రీ కృష్ణునకు యుద్ధము జరిగిన ప్రదేశమిదేనని చెప్పెదురు ఈ గుహ ద్వారములను రాళ్ళతో మూసివేసినారు.

ఈ స్థలముననే సత్యా గరుడులకు గర్వభంగము జరిగినదని గూడా చెప్పెదరు. అందుకు నిదర్శనముగా శ్రీకృష్ణస్వామి మూలవిరాట్టునకు ఎదురు ముఖముగా దిగులు వదనముతో తనకు జరిగిన గర్వభంగాన్ని స్వామికి ముకుళిత హస్తాలతో విన్నవించుకున్నట్టు తొమ్మిది అడుగుల ఎత్తున వున్న గరుత్మంతుని విగ్రహము ఆలయ ప్రాంగణములో వున్నది. రుక్మిణీదేవి, శ్రీకృష్ణ స్వామి గర్భాలయానికి దక్షిణ పార్శ్యంలో నైరుతి దిశలో వెలసియున్నది. జాంబవంత, ఆంజనేయులకు, శ్రీరాముడు దర్శనమిచ్చినందుకు ఋజువుగా శ్రీకృష్ణస్వామి గర్భాలయానికి వారు పార్శ్యంలో సీతాలక్ష్మణ సమేతుడైన కోదండరామస్వామి వెలసియున్నాడు. ఆలయ ప్రాంగణంలో జాంబవంత, సుగ్రీవ, జటాయు విగ్రహములు వెలసియున్నవి.

కలియుగంలో పార్వతీదేవి అంశంగా సూళ్ళూరుపేటలో వెలసిన శ్రీ చెంగాళమ్మ అనేకమైన మహిమలతో, ప్రత్యక్ష దేవతగా భక్తజనుల కోరికలను ఈడేరుస్తూ వెలుగొందుతున్నది.

## 187. శ్రీ వేణుగోపాల కృష్ణ మందిరము

ఈ దేవస్థానము సూళ్ళూరుపేటలో వెలసియున్నది. ఇది షుమారు 100 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. నిత్య పూజలు జరుగును. హిందువుల పండుగలలో ప్రత్యేక పూజలు జరుగును.

## 188. శ్రీ బాలాంజనేయస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము సూళ్ళూరుపేట గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 100 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. నిత్య పూజలు జరుగును. ప్రతి రోజు భక్తులు గుడిచుట్టూ ప్రదక్షిణలు చేయుదురు. ప్రతి శనివారము ప్రత్యేక పూజలు జరుగును. గ్రామ ప్రజలు సదరు పూజలలో పాల్గొందురు.

## 189. శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము సూళ్ళూరుపేట గ్రామమున వెలసియున్నది ఇది షుమారు 100 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. నిత్యపూజలు జరుగును, ముఖ్యమైన హిందువుల పండుగలకు ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 190. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము సూళ్ళూరుపేట గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 100 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శ్రీరామనమికి ఉత్సవములు విశేషముగా జరుగును. గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు.

## 191. శ్రీ పాండురంగస్వామి దేవాలయము

ఈ దేవస్థానము సూళ్ళూరుపేట గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. నిత్య పూజలు జరుగును. హిందువుల పండుగలలో ప్రత్యేక పూజలు జరుగును.

# 192. శ్రీ కామాక్షీదేవి ఆలయము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 114 కి.మీ. దూరమునను సూళ్ళూరుపేటకు 18 కి.మీ దూరమున వున్న శ్రీ హరికోట గ్రామమున వెలసి యున్నది. ఈ దేవస్థానము ఇటీవల కాలమున నిర్మింపబడినది.

శ్రీహరికోట బంగాళాఖాతానికి పులికాట్ సరస్సుకు మధ్య సముద్రతీర ప్రాంతములో వున్నది ఇది ఈనాడు అంతర్జాతీయంగా పేరుగాంచిన అంతరిక్ష పరిశోధనా ప్రయోగ కేంద్రంగా అమరి ఒక ప్రత్యేక నగరంలా ఏర్పడినది. ఇది అంతరిక్ష పరిశోధనా కేంద్రంగా రూపొందే వరకు బయట ప్రపంచంతో ఎలాంటి సంబంధములేక పెద్ద కీకారణ్యంగా వుండినది.

శ్రీహరికోటకు అరకోటి లింగాలదీవి అని పేరు గలదు. త్రేతాయుగంలో పితృవాక్య పాలనా నియమంలో సీతాలక్ష్మణులతో శ్రీరాముడు అరణ్యావాసం జరుపుతూ దండకారణ్య ప్రాంతములో సముద్రతీరం ప్రవేశించగానే లక్ష్మణునిలో మార్పు కనిపించింది. సీతారాములతో తాను అరణ్య వాసము చేయనవసరము లేదన్న భావన ఏర్పడి ధనుర్బాణాలను క్రింద పడేసి, సీతారాములను అనుసరించటం మానివేసినాడు. లక్ష్మణునిలో కలిగిన ఆకస్మిక మార్పును శ్రీరాముడు దివ్యదృష్టితో పరిశీలించగా, తాము సంచరిస్తున్న ప్రదేశము రాక్షస ప్రదేశమని అందువలన లక్ష్మణునిలో రాక్షసతత్వం ప్రవేశించినదని గుర్తించాడు వెంటనే శ్రీరాముడు పరమశివుని ప్రార్థించాడు లక్ష్మణుని ఆవరించిన రాక్షసత్వము తొలగిపోయింది, పరమ శివుడు చేసిన సహాయమునకు సంతుష్టుడై శ్రీరాముడు ఆ సముద్ర ప్రాంతములో అరకోటి శివలింగములను ప్రతిష్ఠించి పూజించినాడు. అందువల్ల ఈ ప్రాంతానికి "అరకోటి" అన్న పేరు వచ్చినది అది క్రమేణా "శ్రీఅరికోటి"గా మార్పుచెందె, ఆ తర్వాత "శ్రీహరికోట"గా పిలవబడుతూ వున్నది. ఈ ప్రాంతములో "లింగాలమిట్ట" ప్రదేశములో బారులు తీరిన శివలింగాలు కనిపిస్తాయి సముద్రతీరమున "అరకోటీశ్వరుడు", "జలకంఠేశ్వరుడు" అనే పేర్లతో ప్రసిద్ధికెక్కిన ఒక పెద్ద ప్రాచీన శివలింగమును ఇటీవల శ్రీహరి కోటలో నిర్మింపబడిన శ్రీ కామాక్షిదేవి ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించినారు. సదరు దేవస్థానములో నిత్య పూజలు జరుగును.

## 193. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 96 కి.మీ. దూరమున సూళ్ళూరుపేటకు 119 కి.మీ. దూరమున నాయుడుపేట రైల్వేస్టేషనుకు 29 కి.మీ. దూరమున వున్న మల్లాం గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఈ ప్రదేశమున తారక అనే రాక్షసుణ్ణి సంహరించినాడన్న ప్రతీతి వున్నది.

ఈ దేవస్థానము షుమారు వెయ్యి సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది ఐదున్నర అడుగుల ఎత్తున స్వయంప్రతిపత్తి కలిగిన శ్రీ స్వామి శిలాప్రతిమ ఆరు ముఖములతో ఈ దేవస్థానమున విలసిల్లుతున్నది. ఈ విగ్రహమునకు రెండు చేతులు లేవు ఈ విధముగా రెండు చేతులు లేకుండాపోవుటకు ఒక విచిత్ర కథ కలదు ఒకసారి చోళరాజు వేటకై ఈ ప్రదేశమునకు వచ్చినాడట. అచ్చట చాలా అందమైన వెదురులను చూచినాడట వాటిని సంపాదించుటకుగా వాటిని కత్తితో నరికినాడట. ఆ వెదుళ్ళలో పూజలు సలుపుతున్న శ్రీ స్వామి రెండు చేతులు తెగిపోయి రక్తము ప్రవహించినదట. రాజునకు రెండు కళ్ళు పోయినవి. ఆ రాత్రి శ్రీ స్వామి రాజునకు కలలో కనిపించి తనకు అచ్చట దేవాలయము నిర్మించి నిత్య పూజలు జరిపించమని చెప్పినాడట శ్రీ స్వామి ఆజ్ఞ ప్రకారము రాజు దేవాలయము నిర్మించినాడట ఇచ్చట నూరుకాళ్ళ మంటపము చూడతగినది. ఈ మంటపముపై చెక్కిన కళాఖండాలు సుందరంగా కనిపిస్తాయి శిల్పచాతుర్యము మెచ్చతగినది. ఈ మంటపము తండ్రి, కొడుకులు చెక్కినారట ఈ మంటపములోని శిల్పచాతుర్యమును కంచిలో వున్న తన ప్రియురాలికి చూపుటకు, ఒక రాత్రి కుమారుడు, ఆ మంటపమునకు వున్న రాతి గుర్రములకు తన కళా శక్తితో జీవముపోసి, ఆ నూరు స్థంబాల మంటపాన్ని కంచికి కదిలించాడట. ఈలోగా రాతిగుర్రములు కదిలిన శబ్దమునకు తండ్రి మేల్కొని వెంటనే వచ్చి గుర్రముల కాళ్ళను తెగగొట్టినాడట. దానితో మంటపము అక్కడే ఆగి పోయినదట. ఈరోజునకు కాళ్ళుతెగిన రాతి గుర్రములు ఇచ్చట కనిపించును.

భాద్రపద శుద్ధ ఏకాదశి నుంచి పదకొండురోజులు బ్రహ్మోత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో చుట్టుప్రక్క గ్రామ ప్రజలు గూడా పాల్గొందురు.

## 194. శ్రీ మార్కండేయస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము మల్లాం గ్రామమున వెలసియున్నది. ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది వైశాఖ శుద్ధ త్రయోదశి నుంచి ఐదు

రోజులు బ్రహ్మోత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు

## 195. శ్రీ దేశమ్మ గుడి

ఈ దేవస్థానము మల్లాం గ్రామములో వెలసియున్నది ఇది షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శ్రీ అమ్మవారిని గ్రామ శక్తిగా పూజింతురు.

## 196. శ్రీ అగస్త్యేశ్వర దేవస్థానము
## 197. శ్రీ కరికృష్ణ పెరుమాళ్ళస్వామి దేవస్థానము

ఈ రెండు దేవస్థానములు నెల్లూరు నగరమునకు 109 కి. మీ. దూరమున తడ రైల్వేస్టేషనుకు 9 కి.మీ. దూరమునవున్న యిరకం గ్రామమున వెలసియున్నవి. తడ నుంచి ఈ గ్రామము చేరుటకు బంగాళాఖాతములో పడవ ప్రయాణము చెయ్యవలయును ఇచ్చట బ్రహ్మోత్సవములు, నిర్ణీతకాల పండుగలలో పూజలు జరుగును.

## 198. శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 66 కి మీ దూరమున వున్న నాయుడుపేట గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది చాలా పురాతనమైన దేవస్థానము కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతి స్వాములవారిచే కాశీ నుంచి తీసుకొచ్చిన శివలింగమును ఇటీవల ఇచ్చట ప్రతిష్ఠ చేసినారు. నిత్య పూజలు జరుగును, నాయుడుపేట సువర్ణముఖినది ఒడ్డున వున్నది.

## 199. శ్రీ ఆంజనేయ దేవస్థానము

ఈ దేవస్థానము నాయుడుపేట గ్రామములో వెలసియున్నది. ఇది షుమారు 100 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శ్రీరామనవమికి ఇచ్చట ఉత్సవము జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 200. శ్రీ కోదండరామస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నాయుడుపేట గ్రామములో వెలసియున్నది. ఇది షుమారు 150 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శ్రీరామనవమికి పూజలు జరుగును.

## 201. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము నాయుడుపేటలో వెలసియున్నది. ఇది షుమారు 150 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శ్రీరామనవమికి పూజలు జరుగును.

## 202. శ్రీ వినాయకస్వామి దేవాలయము

## 203. శ్రీ అఖిలాండేశ్వరి, జంబుకేశ్వరస్వామి దేవాలయము

పై రెండు దేవస్థానములూ నాయుడుపేటలో వెలసియున్నవి. ఇవి షుమారు 150 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినవి. హిందువుల పండుగలకు ఇచ్చట పూజలు జరుగును.

## 204. శ్రీ అంకమ్మ దేవాలయము

ఈ దేవస్థానము నాయుడుపేటలో వెలసియున్నది. షుమారు 200 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. శ్రీ అమ్మవారిని గ్రామశక్తిగా పూజించెదరు.

## 205. శ్రీ పాండురంగస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 120 కి మీ దూరమున, సూళ్ళూరుపేట రైల్వే స్టేషనుకు 25 కి మీ దూరమున వున్న పాండురంగం గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది ఈ గ్రామము బంగాళాఖాతము సముద్రమునగల ఒక చిన్న దీవిలో వున్నది పై దేవాలయము అతిప్రాచీనమైనది బ్రహ్మోత్సవములు జరుగును. హిందువుల పండుగలలో పూజలు జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు

## 206. శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరు నగరమునకు 116 కి మీ దూరమున, సూళ్ళూరుపేటకు 25 కి మీ. దూరమున పులికాట్ సరస్సులో పెర్నీడు దీవిలో వున్న కాడప్పత గ్రామమున వెలసివున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది వైకుంఠ ఏకాదశిన స్వామివారి ఉత్సవము జరుగును సదరు ఉత్సవములో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 207. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము కాడపత్ర గ్రామమున వెలసియున్నది ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపడినది శ్రీ స్వామివారు సీతాలక్ష్మణ సమేతముగా ఇచ్చట వెలసివున్నారు. శ్రీరామనవమికి పూజలు, ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములో పాల్గొందురు

## 208. శ్రీ కాశీవిశ్వనాథస్వామి దేవస్థానము

నెల్లూరు నగరమునకు 90 కి. మీ. దూరమున తాలూకా కేంద్రముగా వున్న వెంకటగిరిలో ఈ దేవస్థానము వెలసియున్నది ఇది పురాతన దేవస్థానము జేష్ఠ శుద్ధ దశమినుంచి 11 రోజులు ఇచ్చట బ్రహ్మోత్సవములు జరుగును. నందిసేవ, రథోత్సవములు గొప్పగా జరుగును. వెంకటగిరి ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 209. శ్రీ వరదరాజస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము వెంకటగిరిలో వెలసియున్నది ఇది గూడా పురాతన దేవస్థానము వైశాఖ శుద్ధ దశమి నుంచి 8 రోజులు ఇచ్చట ఉత్సవములు జరుగును· ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 210. శ్రీ పోలేరమ్మ దేవాలయము

ఈ దేవస్థానము వెంకటగిరిలో వెలసియున్నది ఇది పురాతన దేవస్థానం అక్టోబరు మాసమున ఇచ్చట జాతర జరుగును. శ్రీ అమ్మవారి జాతర అక్టోబరులో జరుగునని వినాయకచవితి రోజున ప్రకటించెదరు. ప్రకటించిన 15 రోజులకు జాతర జరుగును. ఈ జాతర వెంకటగిరి ప్రజలకు బాలాముఖ్యమైనది. వెంకటగిరి నివాసులు ఏ ప్రాంతములో నివసిస్తున్నా సదరు జాతరకు హాజరగుదురు చుట్టు ప్రక్క గ్రామాల నుంచి గూడా ఎక్కువ సంఖ్యలో జాతరకు హాజరగుదురు.

## 211. శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము వెంకటగిరిలో వెలసియున్నది ఇది గూడా పురాతన దేవస్థానము శ్రీరామనవమికి ఇచ్చట పూజలు జరుగును

## 212. శ్రీ కామాక్షితాయి దేవస్థానము

ఈ దేవస్థానము వెంకటగిరిలో వెలసియున్నది. ఇది గూడా పురాతన దేవస్థానము ప్రతి శుక్రవారము ఇచ్చట పూజలు జరుగును.

## 213. శ్రీరామచంద్రమూర్తి దేవస్థానము

ఈ దేవస్థానము వెంకటగిరిలో వెలసియున్నది. ఇది గూడా పురాతన దేవస్థానము శ్రీరామనవమికి ఇచ్చట పూజలు జరుగును.

## 214. శ్రీ చెన్నకేశ్వరస్వామి దేవస్థానము

వెంకటగిరికి 24 కి మీ. దూరమున వున్న వెలికల్లు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట ఈ దేవస్థానము వెలసినది హిందువుల పండుగలకు ఇచ్చట పూజలు జరుగును.

## 215. శ్రీ పోలేరమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము వెలికల్లు గ్రామమున వెలసియున్నది. ఉగాదికి ముందు ఇచ్చట పోలేరమ్మ జాతర జరుగును గ్రామ ప్రజలు ఈ జాతరలో పాల్గొందురు.

## 216 శ్రీ ఈశ్వర మందిరము

ఈ దేవస్థానము వెంకటగిరికి 30 కి మీ. దూరమున వున్న వెలంపల్లి (విశ్వేశ్వరపురం) గ్రామమున వెలసియున్నది ఇది గూడా పురాతనదేవస్థానము చైత్ర మాసములో శ్రీ స్వామికి ఆరాధన జరుగును. గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 217. శ్రీ పోలేరమ్మ దేవస్థానము

ఈ దేవస్థానము వెంకటగిరికి 16 కి మీ. దూరమున అల్తూరుపాడు గ్రామమున వెలసియున్నది గ్రామ ప్రజలకు వీలుగావున్న రోజున ప్రతి సంవత్సరము పోలేరమ్మ జాతర జరుగును.

## 218. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము వెంకటగిరికి 16 కి.మీ. దూరమున వున్న పలుగోడు గ్రామమున వెలసియున్నది. శ్రీరామనవమికి ఇచ్చట పూజలు జరుగును.

## 219. శ్రీరామ మందిరము

నెల్లూరు నగరమునకు 56 కి మీ. దూరమునవున్న తాలూకా కేంద్రమైన ఆత్మకూరు నందు వెలసియున్నది. ఆత్మకూరులోని వైశ్యులు ఈ దేవస్థానమును నిర్మించిరి. చైత్ర శుద్ధ నవమి రోజున శ్రీరామనవమి ఉత్సవము జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములో పాల్గొందురు.

## 220. శ్రీరామ మందిరము

## 221. శ్రీ వీరభద్రస్వామి దేవస్థానము

పై రెండు దేవస్థానములు ఆత్మకూరుకు 16 కి మీ. దూరమునవున్న ధర్మారావు చెరువుపల్లి గ్రామమున వెలసియున్నవి. హిందువుల పండుగలలో ఇచ్చట పూజలు జరుగును.

## 222 శ్రీ పోలేరమ్మ దేవస్థానము

ఆత్మకూరునకు 16 కి.మీ. దూరమున వున్న చింతలపాలెం గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. సంక్రాంతికి పోలేరమ్మ ఉత్సవము రెండు రోజులు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములో పాల్గొందురు.

## 223. శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానము

ఆ ్మకూరునకు 48 కి మీ. దూరమున వున్న సోమశిల గ్రామమున వెలసియున్నది ఈ దేవస్థానము షుమారు 500 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది ఈ దేవాలయము గ్రామమునకు ఒక మైలు దూరమున పెన్నానది ఒడ్డున నిర్మింపబడినది ఈ దేవస్థానము గురించి ఒక కథ వున్నది.

సోమనాధుడు అను వానికి వున్న వందలాది గోవులలో గోవులు ప్రతిరోజు ఒక బొరియలో పాలు పిండటము గోవులకాపరి గమనించాడట. ఆ గోవులకాపరి ఆవులను అచ్చటి నుంచి తరిమినాడట ఆవులు అచ్చటి నుంచి పరుగెత్తటములో ఒక గోవు కాలిగిట్ట ఆ బొరియలో దిగబడినది. అచ్చటి నుంచి ఆవును తొలగించి ఆ బొరియలో చూడగా శివలింగము కనిపించినదట. ఆ శివలింగము పై గోవు కాలిగిట్ట ఏర్పడి వుండినదట ఈ విచిత్రమును చూచిన సోమనాధుడు శివలింగము వున్నచోట దేవాలయము నిర్మించాడు అదే శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానము.

ఇచ్చట వైశాఖ మాసములో 5 రోజులు బ్రహ్మోత్సవములు జరుగును. చుట్టుప్రక్క గ్రామముల నుంచి కూడా భక్తులు సదరు ఉత్సవములలో పాల్గొందురు. వెలిగొండ కొండలలో తపస్సు చేసుకొను ఋషులు రాత్రి సమయమునఈ దేవాలయములో పూజలు చేయుదురని ప్రతీతి. సోమశిలలో పెన్నానది పై ప్రాజెక్టు నిర్మించినారు.

## 224. శ్రీరామ మందిరము

ఆత్మకూరునకు 8 కి మీ. దూరమున వున్న పెదబ్బీపురం గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. చైత్ర శుద్ధ నవమి నుంచి 5 రోజులు ఇచ్చట శ్రీరామనవమి ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 225. శ్రీరామమందిరము

ఈ దేవస్థానము ఆత్మకూరునకు 16 కి మీ. దూరమునవున్న రామస్వామి పల్లి గ్రామమున వెలసియున్నది ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. చైత్ర శుద్ధ పాడ్యమిన ఒక రోజు ఉత్సవము జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములో పాల్గొందురు భక్తులు ఉపవాసములు వుండి, జాగరణ పాటించి శ్రీ స్వామికి మొక్కుబడులు చెల్లించెదరు

## 226. శ్రీరామ మందిరము

ఆత్మకూరునకు 25 కి మీ. దూరమున వున్న పొంగూరు మజరా పొంగూరుకండ్రిగ గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. చైత్ర శుద్ధ నవమిన ఒకరోజు శ్రీరామనవమి ఉత్సవము జరుగును. ఈ ఉత్సవములో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 227. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము ఆత్మకూరునకు 25 కి.మీ. దూరమున వున్న గౌరవరం గ్రామమున వెలసియున్నది ఇది షుమారు వంద సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. చైత్ర శుద్ధ నవమి నుంచి 5 రోజులు ఇచ్చట శ్రీరామనవమి ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 228. శ్రీరామ మందిరము

ఆత్మకూరునకు 40 కి. మీ. దూరమున వున్న పడమటికంభంపాడు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది ఈ దేవస్థానము గురించి ఒక వింత కథ కలదు. రెండు వందల సంవత్సరముల క్రితము శ్రీ నరసింహస్వామి భక్తులు పెన్నానదిలో స్నానము చేయుచుండగా వారి కాళ్ళకు మూడు రాళ్ళు తగిలినవట. వాటిని వెలుపలికి తీసి చూడగా అందులో ఒకటి నల్లగాను మిగతా

రెండు ఎర్రగానూ ఉండినవట. నల్ల రాయిని శ్రీరామునిగాను, ఎరుపురాళ్ళను సీతాలక్ష్మణులుగా భావించి, ఆ సీతారామలక్ష్మణులకు ఆ గ్రామమున దేవాలయము నిర్మించినారట.

చైత్ర శుద్ధ నవమి నుంచి 5 రోజులు శ్రీరామనవమి ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు. నిత్య పూజలు జరుగును.

## 229. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము పడమటికంభంపాడు మజరా కమ్మవారిపాళెమున వెలసియున్నది. అశ్వయుజ శుద్ధ దశమి నుంచి 10 రోజులు శ్రీరామనవమి ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 230. శ్రీ అచ్యుతస్వామి దేవస్థానము

ఆత్మకూరునకు 48 కి.మీ. దూరమునవున్న కుల్లూరు గ్రామమున ఈ దేవస్థానము వెలసివున్నది జనమేజయుడు విగ్రహము ప్రతిష్టించినట్లు ప్రతీతి. ఈ దేవస్థానమునకు మడులు మాన్యములు లేవు.

## 231. శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము కల్లూరు గ్రామమున వెలసివున్నది మూడు అడుగుల ఆంజనేయస్వామి విగ్రహము కలదు చైత్రశుద్ధ నవమిన ఒకరోజు శ్రీరామనవమి ఉత్సవము జరుగును.

## 232. శ్రీరామ మందిరము

ఆత్మకూరునకు 33 కి.మీ. దూరమునవున్న ఉప్పలపాడు గ్రామమున ఈ దేవస్థానము వెలసివున్నది. చైత్ర మాసమున ఇచ్చట ఒకరోజు శ్రీరామనవమి ఉత్సవము జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 233. శ్రీ కోటీశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము ఆత్మకూరునకు 24 కి మీ. దూరమునవున్న కోటితీర్థము అలియాస్ తూర్పుకంభంపాడు గ్రామమున వెలసియున్నది. ఇది చాలా

పురాతన దేవస్థానము ఈ దేవస్థానమున శివలింగము వున్నది. కోట రాజులు అనే క్షత్రియుడు శివలింగమును ప్రతిష్టించినట్టు ప్రతీతి. మరొక మాట కూడా వున్నది. శ్రీ కోటేశ్వరస్వామి పేరున పరశురాముడు శివలింగమును ఇచ్చట ప్రతిష్టించినాడట. అందువలన ఈ గ్రామమునకు కోటితీర్థము అని పేరు వచ్చినదట ఈ గ్రామమున కోటి చిన్న చిన్న శివలింగములు వుండినవట. అందువలన కోటి తీర్థమని పేరు వచ్చినదట. మరోనానుడి యిలా వున్నది. పెన్నానది కోటితీర్థము గ్రామము చేరునప్పటికి కోటి-తీర్థములు (జలములు) పెన్నానదిని చేరునట. అందువలన ఆ గ్రామమునకు కోటితీర్థము అని పేరు వచ్చినదట

మాఘ బహుళ ద్వాదశి నుంచి 5 రోజులు ఇచ్చట స్వామి ఉత్సవములు జరుగును. గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు.

## 234. శ్రీ కోదండరామస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము బట్టేపాడు గ్రామమున వెలసియున్నది ఇది పురాతన దేవస్థానము చైత్ర శుద్ధ నవమి నుంచి 7 రోజులు ఇచ్చట శ్రీరామనవమి ఉత్సవములు జరుగును. ఈ ఉత్సవములో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 235. శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానము

ఆత్మకూరునకు 8 కి.మీ. దూరమునవున్న పెరుమాళ్ళపాడు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఈ దేవస్థానమున శివలింగము ప్రతిష్టింపబడి వున్నను, శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానముగా పిలువబడుచున్నది.

ఈ దేవస్థానమును గురించి ఒక పురాణ కథ ప్రతీతిలో వున్నది. క్షత్రియ రాజులను 21 సార్లు సంహరించిన పాప ప్రక్షాళనము కొరకు పరశురాముడు ఈ శివాలయమును (శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానము) నిర్మించినాడట ఇదే విధముగా ఏడు శివాలయములను బంగాళాఖాతము సముద్ర తీరమున ఒక్కొక్క దేవాలయమునకు పదిమైళ్ళ దూరమున్నట్టు నిర్మించినాడట. అదే నెల్లూరులోని శివాలయము, జొన్నవాడ, సంగం, పెరుమాళ్ళపాడు, కోటితీర్థము, సోమశిల మరియు హొత్యారాల శివాలయములు హొత్యారాల శివాలయము నిర్మించిన తరువాత పరశురాముని పాపము అచ్చట పరిసమాప్తమైనదట

కాలక్రమేణా పెరుమాళ్ళపాడులోని దేవాలయము శిధిలావస్థను చేరుకున్న దట. నాలుగు తరముల క్రిందట ఆ గ్రామస్తుడు, కమ్మకులస్తుడైన వేమన

నరసపనాయుడు చనిపోయినాడట ఆయన శవమును శ్మశానమునకు తీసుకొని పోవుచూ, దింపుడు కళ్ళాము వద్ద దించినారట. వెంటనే నారపనాయుడులో ప్రాణం కనిపించినదట. బ్రతికి బయటపడిన నారపనాయుడు, ఇలా చెప్పినాడట. "తాను చనిపోయినప్పుడు కింకరులు యమధర్మరాజు వద్దకు తీసుకుపోయినారని, ఆయన కింకరులకు, పెన్నానది ఒడ్డున వున్న శివాలయము పునరుద్ధరణ చేయ వలసి వున్నదని అందుకొరకుగా ఆయనను వదలిపెట్టమని చెప్పినాడట. అందు మీదట తాను మరలా బ్రతికినానని నరసపనాయుడు చెప్పినాడు". నరసప నాయుడు బ్రతికి వచ్చిన తరువాత శివాలయమును పునర్నిర్మించినాడట. కోనేరు త్రవ్వించినాడట.

మాఘ బహుళ చతుర్దశిన శివరాత్రి ఉత్సవము ఒక రోజు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 236. శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరునకు 78 కి మీ. దూరమున, కావలికి 8 కి.మీ. దూరమున వున్న బిట్రగుంట గ్రామమున కొండమీద వెలసివున్నది. ఇది చాలా పురాతన దేవస్థానము ఇచ్చట బ్రహ్మోత్సవములు ఫాల్గుణ శుద్ధ దశమి నుంచి 7 రోజులు జరుగును. బిట్రగుంట ప్రజలు, చుట్టుప్రక్క గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 237. శ్రీరామ మందిరము

ఈ దేవస్థానము బిట్రగుంట గ్రామమున వెలసియున్నది. ఇది పురాతన దేవస్థానము. శ్రీరామనవమికి ఉత్సవము జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవ ములలో పాల్గొందురు.

## 238. శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయము
## 239. శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయము

పై రెండు దేవస్థానములు నెల్లూరునకు 37 కి.మీ. దూరమున, కావలికి 9 కి మీ. దూరమునవున్న బోగోలు గ్రామమున వెలసియున్నవి. ఇది షుమారు 250 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. బ్రహ్మోత్సవములు హిందువుల పండుగలలో పూజలు జరుగును. గ్రామ ప్రజలు ఈ ఉత్సవములలో పాల్గొందురు.

## 240. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరుకు 61 కి మీ. దూరమున కావలికి 10 కి మీ. దూరమునవున్న రుద్రకోట గ్రామమున వెలసియున్నది. హిందువుల పండుగలకు పూజలు జరుగును. ఇది షుమారు 250 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది.

## 241. శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానము

నెల్లూరునకు 99 కి.మీ. దూరమున, కావలికి 48 కి మీ దూరమున వున్న చిన్న అన్నలూరు గ్రామమున ఈ దేవస్థానము వెలసియున్నది. ఇది షుమారు 250 సంవత్సరముల క్రిందట నిర్మింపబడినది. బ్రహ్మోత్సవములు, హిందువుల పండుగలలో పూజలు జరుగును. సదరు ఉత్సవములలో గ్రామ ప్రజలు పాల్గొందురు.

## 242. శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానము

ఈ దేవస్థానము నెల్లూరునకు 46 కి మీ. దూరమున, కావలికి 18 కి మీ. దూరమున వున్న సోమేశ్వరపాలెంలో వెలసివున్నది. ఇది షుమారు 250 సంవత్సరముల క్రిందట నిర్మించబడినది. హిందువుల పండుగలలో పూజలు జరుగును.

## 243. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయము

ఈ దేవస్థానము కావలికి 18 కి మీ. దూరమున వున్న బ్రాహ్మణక్రాక గ్రామమున వెలసియున్నది. ఇది చాలా పురాతన దేవస్థానము. ఈ దేవస్థానము కాకతీయులచే నిర్మింపబడినదని ప్రతీతి శ్రీరాముడు ఇచ్చట శివలింగాన్ని ప్రతిష్ఠించినట్టు చెప్పుకుంటారు. మాఘ బహుళ ఏకాదశి నుంచి 5 రోజులు ఇచ్చట శివరాత్రికి ఉత్సవములు జరుగును. భక్తులు ఉపవాసములు, జాగరణలు పాటించి మొక్కుబడులు చెల్లింతురు. గ్రామ ప్రజలు సదరు ఉత్సవములలో పాల్గొందురు.

బ్రాహ్మణక్రాక గ్రామమును గురించి ఒక చారిత్రాత్మక కథ వుంది. కాకతీయుల కాలములో ఈ గ్రామానికి క్రాకపురి అని పేరు వుండెడిది. కాకమ్మ దేవస్థానము, కాకమ్మ చెరువు, కాకమ్మ గుంటలు ఇచ్చట కలవు. ఈ "కాకమ్మ" కాకతీయుల దేవత, అందువలన ఈ పేర్లు పెట్టినట్టున్నారు గొప్ప సాహిత్యవేత్త,

